సంచలన వార్తా పత్రిక
లీడర్
SANCHALANA VAARTHA PATRIKA LEADER

Read / Share / Follow
www.leaderepaper.com
www.facebook.com/leaderramanamurthy/
www.twitter.com/leaderramanamurthy/

బుధవారం • 14 మార్చి 2018 । సంపుటి : 20 సంచిక : 226 । ఎడిటర్ : వి.వి.రమణమూర్తి । 8 పేజీలు । వెల : రూ. 2.00
Published from Visakhapatnam, Rajahmundry and Hyderabad

గీతం.. దారుణం



- మిస్టరీగా మారిన విద్యార్థి రిషి మృతి కేసు
- డ్రామా ఆడుతున్న డీమ్డ్ వర్సిటీ
- పూటకో మాటతో కేసు పక్కదోవ
- యాజమాన్యం అర్థ, అంగబలంతో నొక్కిపెట్టే యత్నం
- హ్యూమన్ రైట్స్‌ను ఆశ్రయించిన బాధితుడి తండ్రి


విచారన నిమిత్తం విశాఖకు విచ్చేసిన రిషి తండ్రి భాస్కర్, ఏపీ హైకోర్టు అడ్వకేట్ కరుణాకర్ తదితరులు

విశాఖ క్రైం, న్యూస్‌లీడర్: వడ్డించేవాడు మనవాడైతే... అన్న చందాన అధికార పార్టీ అండదండలతో నగరంలో ప్రైవేటు విశ్వవిద్యాలయాన్ని ఏర్పాటుచేసుకొని సరస్వతీ నిలయాన్ని తమ అడ్డాగా మార్చుకుంటున్న యాజమాన్య వైఖరిపై సర్వత్రా విమర్శలు వినిపిస్తున్నాయి... చేతిలో పదవి, రాజకీయ పలుకుబడి, ఆర్థికపరిపుష్టిని కలిసి"విద్య" ముసుగులో విద్యార్థుల ప్రాణాలతో చలగాటమాడుతున్న గీతం విశ్వవిద్యాలయం వ్యవహారం అందరికీ తెలిసిందే. అధికార పార్టీకి చెందిన యాజమాన్యం విశ్వవిద్యాలయం ప్రారంభం నుంచి వ్యాపారధోరణే తప్పా, సామాజిక కోణం, విద్యాభివృద్ధికి పెద్దపీట వేసే సందర్భాలు కానరావడం లేదు. అధికార పార్టీ చలువతో వర్సిటీ ఏర్పాటు కోసం వందలాది

మిగతా 2లో ▶

బోయిలను ఎస్టీలో చేర్చొద్దు


బోయి వాల్మీకి మత్స్యకారులను ఎస్‌టి లలో చేర్చొద్దని అంబేద్కర్ విగ్రహం నుండి ర్యాలీ నిర్వహించి జీవీఎంసీ గాంధీ విగ్రహం వద్ద వినూత్న నిరసన తెలుపుతున్న ఆదివాసి యువకులు

3లో

వాయిదాల పర్వం

విభజన హామీలపై ఏపీ ఎంపీలు ఆందోళన

లోక్‌సభ రేపటికి వాయిదా



దిల్లీ : పార్లమెంటులో ఆందోళనలు కొనసాగుతూనే ఉన్నాయి. ఆంధ్రప్రదేశ్‌కు న్యాయం చేయాలని డిమాండ్ చేస్తూ తెలుగుదేశం పార్టీ ఎంపీలు లోక్ సభలో ఆందోళన కొనసాగించారు. ప్లకార్డులు చేత బూని స్పీకర్ పోడియాన్ని చుట్టుముట్టి నినాదాలు చేశారు. ఆంధ్రప్రదేశ్‌కు ప్రత్యేక హోదా ప్రకటించడంతో పాటు... విభజన హామీలు వెంటనే నెరవేర్చాలని డిమాండ్ చేశారు. తెదేపా ఎంపీల ఆందోళనతో లోక్‌సభ ముందుగా 12 గంటల వరకు వాయిదా పడింది. అనంతరం సభ ప్రారంభమైనప్పటికీ ఎంపీల ఆందోళనతో సభలో గందరగోళం నెలకొంది. దీంతో స్పీకర్ సుమిత్రా

మిగతా 2లో ▶

ఏపీఐఐసీ భూముల్లో అక్రమ నిర్మాణాలు


ఎపిఐఐసి భూమిలో నిర్మించిన షెడ్లు

- చేజారనున్న రూ.కోట్ల విలువైన భూములు
- చోద్యం చూస్తున్న ఏపీఐఐసీ
- ఉక్కు భూములకు ఎసరు

విశాఖపట్నం, న్యూస్‌లీడర్ :

విదేశీ, స్వదేశీ పెట్టుబడులకు వేదిక కావల్సిన ఎపిఐఐసి భూములు ఆక్రమణలకు గురవుతున్నాయి. పారిశ్రామిక అవసరాల కోసం సేకరించిన భూములు కబ్జా దారుల కోరల్లో చిక్కుకుని పక్క దారి పడ్తున్నాయి. నష్టపరి హారం చెల్లించి సేకరించినవి, ఉక్కు అను బంధ పరిశ్రమల కోసం ఎపిఐఐసికి అతకుబడి చేసిన భూములు కబ్జా దారుల కబంధహస్తాల్లో చిక్కుకు పోతున్నాయి. సంస్థ భూములను పరిరక్షించాల్సిన ఎపిఐఐసి అధికారులు పరుల పాలయ్యేందుకు ఉన్న దారులు తెరిచి స్వాగతాలు చెబుతున్నారు. భూ దాహంతో రాజకీయ నాయకులు నష్టపోయినవారికి న్యాయం చేస్తున్నామంటూ కబ్జాలకు అధికార ముద్రవేసి ఏకంగా హోర్డింగ్‌లే పెట్టేస్తున్నారు. ప్రపంచ స్థాయి పెట్టుబడులు ఆహ్వానిస్తున్నామని, ఇబ్బుడి ముబ్బుడిగా పెట్టుబడులు లొచ్చేస్తున్నాయంటూ నమ్మబలుకుగుతున్న నాయకులు పారిశ్రామిక ఆస్తులు గృహనిర్మాణాలకు పందేరం పెట్టేస్తున్నారు. కబ్జా దారులకే హక్కు అన్న చందంగా గాజువాక మండలం దువ్వాడలో ఎపిఐఐసి భూముల్లో సాగుతున్న కబ్జాకాండపై లీడర్ ప్రత్యేక కథనం.

గాజువాక మండలం దువ్వాడ రెవెన్యూ పరిధిలో ఎపిఐఐసి పరిశ్రమల కోసం సర్వేనెంబరు 136లో 3.81ఎకరాల భూమిని సేకరించింది. అలాగే సర్వేనెంబర్లు 136లో 14నుంచి 27సబ్ డివిజన్లలో విశాఖ ఉక్కు 5.69ఎకరాల

మిగతా 3లో ▶

కోమటిరెడ్డి, సంపత్‌ల సభ్యత్వాలు రద్దు




11 మంది కాంగ్రెస్ ఎమ్మెల్యేలపై వేటు

హైదరాబాద్ : మండలి ఛైర్మన్ స్వామిగౌడ్‌పై నిన్న అసెంబ్లీలో జరిగిన దాడిపై తెలంగాణ ప్రభుత్వం కఠిన చర్యలకు ఉపక్రమించింది. ఈ ఘటనకు బాధ్యులుగా చేస్తూ 11 మంది కాంగ్రెస్ ఎమ్మెల్యేలను శాసనసభాపతి మధుసూదనాచారి సస్పెండ్ చేశారు. జానారెడ్డితోపాటు ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, భట్టివిక్రమార్క, జీవన్‌రెడ్డి, గీతారెడ్డి, చిన్నారెడ్డి, డీకే అరుణ, పద్మావతి, టి.రామ్మోహన్‌రెడ్డి, డి.మాదవరెడ్డి, వంశీచంద్‌లపై సస్పెన్షన్‌వేటు వేశారు. కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, సంపత్‌కుమార్‌ల సభ్యత్వాలు రద్దు చేశారు. ఈ బడ్జెట్ సమావేశాలు ముగిసేవరకూ బహిష్కరణ ఉంటుందని స్పీకర్ ప్రకటించారు. అనంతరం సస్పెండైన సభ్యులు సభను వీడాలని స్పీకర్ కోరారు. మండలి ఛైర్మన్‌పై జరిగిన దాడి చూసి తాను షాక్‌కు గురయ్యానని పేర్కొన్నారు. నాలుగు సంవత్సరాల తెలంగాణ శాసనసభ చరిత్రలో ఈ ఘటన ఓ మచ్చగా నిలిచిపోతుందని అన్నారు. అంతకుముందు సభలో మంత్రి హరీశ్‌రావు మాట్లాడుతూ నిన్నటి అరాచక చర్యను తీవ్రంగా ఖండించారు. సమావేశాలు ముగిసేవరకూ కాంగ్రెస్ సభ్యులను సస్పెండ్ చేయాలని కోరుతున్నట్లు పేర్కొన్నారు.

మండలి నుంచి కాంగ్రెస్ సభ్యులు సస్పెన్షన్

శాసనమండలి నుంచి ఆరుగురు కాంగ్రెస్ సభ్యులను సస్పెండ్ చేస్తున్నట్లు మండలి డిప్యూటీ ఛైర్మన్ నేతి విద్యాసాగర్ రావు ప్రకటించారు. షబ్బీర్ అలీ, పొంగులేటి

మిగతా 3లో ▶

ఏబీకే ప్రసాద్‌కు భార్య వియోగం



హైదరాబాద్ : ప్రముఖ పాత్రికేయుడు ఏబీకే ప్రసాద్ సతీమణి సుధారాణి మృతి చెందారు. హైదరాబాద్‌లోని కిమ్స్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న ఆమె మంగళవారం ఉదయం మరణించినట్లు కుటుంబసభ్యులు తెలిపారు. గత కొంతకాలంగా సుధారాణి అనారోగ్యంతో బాధపడుతున్నారు. సుధారాణి భౌతికా యాన్ని మంగళవారం ఉదయం మాదాపూర్‌లోని సీఆర్ ఫౌండేషన్‌కు తరలించారు. మధ్యాహ్నం ఒంటిగంటకు జూబ్లీహిల్స్‌లోని మహా ప్రస్థానంలో ఆమె అంత్యక్రియలు నిర్వహించారు. ఏబీకే ప్రసాద్‌కు పలువురు సంతాపం తెలిపారు. కాగా ఏబీకే దంపతులకు నలుగురు కుమార్తెలు.



సంచలన వార్తాపత్రిక
లీడర్
క్లాసిఫైడ్స్

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తా పత్రికకు ఏ విధమైన సంబంధంలేదు. - మేనేజ్‌మెంట్

విశాఖపట్నం | బుధవారం 14-3-2018

Minimum 1 week | రోజుకి రూ.40/- మాత్రమే Size : 1x3

CONTACT : 92466 21490 / 92982 05388 | 5% GST EXTRA

SELL & BUY
Old & Used Home / Office Furniture, Sofas, Dining / Office Tables, Cots, Alamirah, Racks, TV, Fridge, Fans, Curious... and more on your behalf..
KKM's TRANSMIT SERVICES
Opp. Sampat Vinayaka Temple, Asilmetta Up Vizag-3.
Ph: 0891-2755866, 2701716
(BY AN EDUCATED SELF EMPLOYED)
11377 8/3-7/4

లోకేష్ గోల్డ్ లోన్స్
మీ బంగారం బ్యాంక్ / ప్రైవేట్ సంస్థల్లో ఉన్నదానిని విడిపించి మార్కెట్ రేటుకు కొనబడును.
7799 22 3300
11137 11/2 - 11/8



LOANS..LOANS
వ్యాపారం/చదువు/పెళ్ళి అవసరాలకు 5 Crores వరకు House/Flat/ Vuda Sites పై Mortgage Loans. House/Flat/Site కొనుగోలు కొరకు Loans. Income tax లేనివారు Cibil Problem వున్నవారు కూడా సం॥
91330 19488
11384 13/3 - 14/4



WANTED
Freshers or 1 Year Experience Male/Female Nurses to Work in Hospitals
9394745566, 9396745566
11352 20/2-22/3

ఉద్యోగావకాశాలు
బ్యాంకుకు సంబంధించిన ఆఫీసులో పార్ట్ /ఫుల్ టైం పనిచేయుటకు స్త్రీ/పురుషులు కావలెను. జీతం 10 వేలు నుండి బస్ పాస్+మొబైల్ బిల్
8142485443, 8919992357
11354 21/2-23/3

కావలెను
తెలుగులో ధారాళంగా మాట్లాడే 10వ తరగతి చదివిన అమ్మాయిలు 22 సం॥లోపు ఉన్నవారు ఆఫీసు అసిస్టెంట్‌గా (IBL హోమ్ లోన్స్) పనిచేయుటకు కావలెను.
77939 03320
11374 7/3 - 14/3

వెన్నెల ఫంక్షన్ హాల్ ఫ్రీ
సెంట్రల్ ఏసీ
హోటల్ అరిటాకు ఏసీ వారిచే
ఎన్.ఏ.డి. జంక్షన్, వైజాగ్.
అతితక్కువ రేట్లకే క్యాటరింగ్ & హాస్టల్స్ ఆఫీస్‌లకు ఫుడ్ సప్లయ్. హోటల్‌లో రూ. 79/-లకే 30 రకాల ఐటమ్స్‌తో విందు భోజనం
72889 99970
11338 11/2 - 11/8

BUSINESS OFFER
ఇంటి వద్ద ఉంటూ ఎలాంటి మెషనరీ లేకుండా ఆడ, మగవాళ్ళు పవర్‌గార్డ్స్ తయారు చేయండి. మెటీరియల్ మేమే ఇస్తాం. తయారైనవి కొంటాం. నెలకు అధిక ఆదాయం.
99896 83543
11055 16/2 - 19/3

OLD AC BUYING
More Value any old A/C 4000 to 5000 below 5 years A/C 6000 TO 12000 any Un Condition A/C 2500/- to 3000/- Towers A/C Package A/C Units buying only.
95509 53369
11380 9/3 - 10/4

LOANS..LOANS
గృహ, కమర్షియల్ బిల్డింగ్ కొనుట లేదా నిర్మించుట లేదా తనఖాపై, స్థలం, పొలం తనఖాపై, టేకోవర్+టాపాప్, ఇండస్ట్రీస్, ప్రాజెక్ట్స్, స్కూల్స్, హాస్పటల్స్, OD, టర్మ్‌లోన్ ఏదైనా upto 5cr Cibil Problem ఉన్నా ITR లేకున్నా సంప్రదించండి.
79890 77965
11091 10/3 - 11/4

WANTED
- PERSONAL ASSISTANT
- CASHIER
- PHOTO GRAPHER
- DESIGNER
- OFFICE ASSISTANT

93942 93547
11090 9/3-16/3

WANTED
బోయ్స్ హాస్టల్ లో ఉండి పనిచేయుటకు భార్యా,భర్తలు కావలెను. తెలుగు చదవడం మరియు వ్రాయటం రావలెను. ఉచిత వసతి+భోజన సదుపాయం కలదు. ఆకర్షణీయమైన జీతం.
99498 30230
95733 16975
11443 10/3 - 17/3

కావలెను
ప్రముఖ లిమిటెడ్ కంపెనీలో చేయుటకు సెక్యూరిటీ గార్డ్సు కావలెను. అక్కయ్యపాలెం, ఎంవిపి కాలనీ, ద్వారకానగర్, సీతమ్మధార, హెచ్‌బి కాలనీ, సిరిపురం జం॥, పోర్టు. 8 గంటలు డ్యూటీ. ఆదివారం శెలవు
85220 95122
11506 8/3 - 15/3

A P S R T C
మద్దిలపాలెం డిపో విశాఖపట్నం వాల్వో బస్సులో పనిచేయుటకు బాయ్స్ కావలెను
8247669440, 8332885947
11383 11/3-18/3

BUSINESS OFFER
MLM లీడర్స్‌కు ఆహ్వానం కేవలం రూ.1500/-లతో గోవా యాత్ర మరియు ప్రతి రోజూ రూ.400/- నుండి రూ.3000/- ఆపైన రూ.9000/- వరకు సంపాదించుకునే అవకాశం. షరతులు వర్తిస్తాయి
www.infitourism.com
85005 09034, 77992 19789
11089 9/3 - 24/3

FINANCE
Finance without Security Loans upto 2crors for industries Service units, Business, Subsidy, c.g.t.m.s.e Scheme samacharam available.
94904 71441
11088 7/3 - 14/3

TO-LET
కలెక్టర్ ఆఫీస్ ఎదురుగా Medall ప్రక్కన 8500 Sft 4 ఫ్లోర్లు మొత్తంగాను, విడివిడిగా గాని అద్దెకు ఇవ్వబడును. Hospitals, Banks, Offices, Lodges & Any Others
98485 62223
92995 55565
11439 8/3 - 15/3

FOR SALE
Jupiter Brand (ISO-900-2008) Valves. For Water Works, Oil Steam Pulp & Chemical (500mm - 2000mm).
98313 65992
Lakshmana Rao
11087 7/3 - 14/3

WANTED
OFFICE BOY
Qua: 10th Pass/Fail, Age: 18 to 21 Years. Salary : Rs.5100/-
Hi-NICS COMPUTERS
Dondaparthy Jn. VSP
0891-6661998
11085 7/3 - 14/3

WANTED
OFFICE ASSISTANT
with Computer Knowledge. Qua: Inter, Age: 18 to 25. Salary : Rs.6600/-
Hi-NICS COMPUTERS
Dondaparthy Jn. VSP
0891-6661998
11084 7/3 - 14/3

కా వ లె ను
త్వరలో ప్రారంభం కానున్న కంపెనీకు ప్రమోషన్ కొరకు ఏజెంట్లు విజయనగరం, విశాఖపట్నం, శ్రీకాకుళంలో కావలెను.
91107 94412
11445 11/3-18/3

కావలెను
త్వరలో ప్రారంభంకానున్న జ్యూయలర్ షాపు లో పనిచేయుటకు సేల్స్ గర్ల్స్ కావలెను.
98660 58809
99514 13821
11378 8/3 - 16/3

FLAT FOR SALE
2nd Floor 910 Sft Reasonable Price D.No. 53-20-17/3 Maddilapalem Area Visakhapatnam.
99129 06088
11441 9/3-16/3

SITE FOR SALE
అనకాపల్లి టౌన్ పోలీస్ స్టేషన్ ఎదురుగా, కొండపల్లి వారి వీధిలో గల 807 చ.గ. ల ఖాళీ స్థలం అమ్మకమునకు కలదు.
9393122707, 9247437007
11444 11/3-18/3

BUSINESS OFFER
Commodity మార్కెట్‌లో పెట్టుబడి పెట్టి మీ పెట్టుబడి పై 15% to20 % . ప్రతి నెల సంపాదించుకునే అవకాశం. మినిమం పెట్టుబడి 5000/-
1. FreeTrading A/c with Mobile App
2. FreeTrading & Training
3. 100% Gaurented Returns.
70363 99399
63011 82606
11373 06/03-07/04

BUSINESS OFFER
New Launching Company కొరకు MLM లీడర్లు/మార్కెటింగ్ వారికి ఆహ్వానం. కేవలం రూ.750/- లతో ప్రతిరోజు రూ.2000/- వరకు సంపాదించుకునే అవకాశం.
99120 55087
95050 83297
11083 7/3 - 14/3

పార్లర్ స్టాఫ్ కావలెను
పార్లర్‌లో పనిచేయుటకు స్టాఫ్ కావలెను.
• క్యాషియర్ • స్టాల్ బోయ్స్ • వంట మాస్టర్ • క్లీనర్స్
94405 55623
11086 7/3 - 14/3

కావలెను
అక్కయ్యపాలెంలో గల ఆఫీసు నందు పనిచేయుటకు హెల్పర్స్ - 2 ఆటో డ్రైవర్లు కావలెను.
9246612502, 0891-2532279
11377 8/3 - 15/3

10th/INTER/DEGREE ONE SITTING ADMISSIONS
ALL DEGREE/DIPLOMA ADMISSIONS IN DISTANCE AND REGULAR MODE AVAILABLE FROM GOVT UNIVERSITIES
TEAMS 9885847768 8121527999
11432 02/3 -17/3

FACULTY-TEACHERS
Ladies/Gents (Freshers also) to Teach Maths,Phy, Chem, Bio, Accounts, for 10th, Inter, Polycet Entrance. Sal : 6-10k. Work at VSP, MDP,NAD, GPT, GAJUWAKA, Etc..
WhatsApp or Call
73968 28244
11379 8/3 - 15/3

బ్యాంక్ గోల్డ్ లోన్స్
- అకౌంట్ అవసరం లేదు
- అత్యధిక గ్రాము రేటు, అతి తక్కువ వడ్డీ.
- మీ బంగారు ఆభరణాలను ఇతర సంస్థల నుండి ఉచితంగా బదిలి చేయబడును

97041 91234
11076 2/3-17/3


BUY & SELL
Old House Hold/ Office/Shop/Hotel/ Furniture {T.V., FANS, Zym Exercise Cycles, SOFAs, Cots Alamaras, Tabels & Chairs Frig.}
MASETTY & CO.
AUCTIONERS
Nehru Bazar, Dwarakanagar, Visakhapatnam -16.
Ph: 2798616, 2563759
11383 12/3 - 11/4

మూలికా వైద్యం
అంగస్థంబన లేకపోవడం, సెక్సులో ఎక్కువసేపు చేయలేకపోవడం, అంగం లావుగా, దృఢంగా, బలంగా ఉండుటకు వనమూలికా ఔషధం. వయస్సు పైబడిన వారు కూడా వాడవచ్చును.
డా॥ సి.హెచ్. రామకృష్ణ
విజయవాడ
84650 56299
11093 12/3-19/3

WANTED
Part Time రోజు 4 గం. డోర్ టు డోర్ మార్కెటింగ్ చేయుటకు స్త్రీ / పురుషులు కావలెను. నెలకు జీతం : 6000/- + కమిషన్
90528 58067
11382 11/3-18/3

కావలెను
పెట్రోల్ బంక్‌లో పని చేయుటకు స్టాఫ్ వెంటనే కావలెను.
HP పెట్రోల్ బంక్
శ్రీ కరకచెట్టు పోలమాంబ గుడి ఎదురుగా, పెదవాల్తేరు, వైజాగ్.
98662 76747
88847 44482
11092 11/3-18/3

కావలెను
ప్రముఖ హోటల్ నందు పనిచేయుటకు అనుభవం గల స్టాల్ బాయ్స్, దోస మాస్టర్లు కావలెను.
దొండపర్తి జంక్షన్, వైజాగ్.
95532 26222
11507 11/3-18/3



సమ్మర్ స్పెషల్ యాత్రలు
20-8-18 : శ్రీలంక
6 రోజులు టిక్కెట్టు : రూ.38,500
28-3-18 : ముక్తినాథ్
10 రోజులు . టిక్కెట్టు : రూ.23,500
01-6-18 : 1st Batch
18-6-18 : 2nd Batch
బదరీనాథ్, కేదార్‌నాథ్, గంగోత్రి, యమునోత్రి, అమృతసర్, ఢిల్లీ.
టిక్కెట్టు : రూ.18,500
మా తదుపరి యాత్రలు
అమర్‌నాథ్, 12 జ్యోతిర్లింగాల యాత్ర
సింగపూర్, మలేషియా యాత్ర
ఏ యాత్రకైనా మమ్ములను సంప్రదించండి
కొణతాల నూకేశ్వరరావు
అయ్యప్ప టూర్స్ & ట్రావెల్స్
93931 29281
ఆఫీస్ స్టాఫ్ కావలెను
11081 7/3 - 14/3

కావలెను
విశాఖపట్నం రైల్వే న్యూ కాలనీలో ప్రారంభం కానున్న ఫ్యామిలీ రెస్టారెంట్ నందు పనిచేయుటకు అనుభవం గల సౌత్ ఇండియన్ మాస్టర్లు, వెయిటర్స్ కట్టర్స్ కావలెను
92466 69992
11381 11/3-18/3

RAMANUJAN & RAMAN
Opp.R.T.C. Complex, Visakhapatnam
98850 80592
2018 IIT-NEET-BITSAT-EAMCET CRASH COURSE COACHING
11094 12/3 - 19/3

బెస్ట్ ప్రైస్ ప్రింటర్స్
- 1000 విజిటింగ్ కార్డ్స్ (వాటర్ ప్రూఫ్) - 600/-
- 2000 పాంప్లెట్స్ - 650/-
- 10 బిల్ బుక్స్(1+1)-800/-
- 10 లెటర్ ప్యాడ్స్ - 850/-
- మగ్ విత్ ప్రింటింగ్ - 150/-
- టీ - షర్ట్ విత్ ప్రింటింగ్ - 175/-
- ఫ్లెక్స్ బేనర్ - అడుగు -10/-
- 32 పాస్ పోర్ట్ సైజ్ ఫొటోస్ - 50/-
- ఫొటో షాప్ & పేజ్‌మేకర్ డిజైనింగ్స్-50/- నుండి

దాలిరాజా సూపర్ మార్కెట్ దగ్గరలో, అక్కయ్యపాలెం మెయిన్ రోడ్
7661919418, 8247527348
11375 7/3 - 14/3

హోమియో
చర్మ,కీళ్లు, గ్యాస్ట్రిక్, షుగర్, బిపి, ఉలిపిర్లు, థైరాయిడ్, కిడ్నీ, గర్భాశయ, మానసిక, శారీరక వ్యాధులు, ఎలర్జీ, ఆస్థమా మొదలగు దీర్ఘవ్యాధులకు
అభినందన
హోమియో క్లినిక్
డా॥ మోటూరి శ్రీరామకృష్ణ MD
వారణాసి మెజిస్టిక్, 2వ లైను, ద్వారకానగర్, పిజ్జాహట్ ఎదురుగా, విశాఖపట్నం - 16
9290128515
8019141135
అన్ని వ్యాధులకు తక్షణమే సంప్రదించండి

మద్యపానం మానేయడం ఎలా?
బరువు పెరగడానికి / తగ్గడానికి
షుగర్, ఆస్తమా, గ్యాస్, జాయింట్ పెయిన్స్‌కు మందులు
- విశాఖపట్నం : హోటల్ దాక్షాయని, చావులమదుం జంక్షన్, రైల్వే స్టేషన్ రోడ్, ప్రతీనెల 5,19 తేదీల్లో
- రాజమండ్రి : మెట్రో లాడ్జి, ఆర్టీసీ బస్టాండ్ ఎదురుగా ప్రతీనెల 3,17 తేదీల్లో
- కాకినాడ : శ్రీ రామప్ప లాడ్జి, ఆర్టీసీ బస్టాండ్ ఎదురుగా ప్రతీనెల 4,18 తేదీల్లో

ఆదివారం / పండగ శెలవులో కూడా మందులు అమ్మబడును
11438 7/3 - 14/3

లీడర్
చదవండి ! చదివించండి!!

వాయిదాల పర్వం

(మొదటి పేజీ తరువాయి)

మహాజన్ సభను రేపటికి వాయిదా వేశారు. అటు రాజ్యసభలోనూ ఆందోళనలు కొనసాగాయి. దీంతో రాజ్యసభ ఛైర్మన్ వెంకయ్యనాయుడు సభను మధ్యాహ్నం రెండు గంటల వరకు వాయిదా వేశారు. అంతకుముందు తెలుగుదేశం ఎంపీలు పార్లమెంటు ప్రాగంణంలోని గాంధీ విగ్రహం ఎదుట ఆందోళన చేపట్టారు. ప్లకార్డులు చేతపట్టుకుని ఆంధ్రప్రదేశ్‌కు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు.

లోక్‌సభలో వైసిపి వాయిదా తీర్మానం..

ఆంధ్రప్రదేశ్‌కు ప్రత్యేక హోదాపై వైసిపి లోక్‌సభలో వాయిదా తీర్మానం ఇచ్చింది. సభా కార్యకలాపాలను వాయిదా వేసి ప్రత్యేక హోదాపై సమగ్రంగా సభలో చర్చించాలని కోరుతూ వైసిపి ఎంపి వైవి సుబ్బారెడ్డి వాయిదా తీర్మానం ఇచ్చారు. మరోవైపు ఆంధ్రప్రదేశ్‌కు ప్రత్యేక హోదా, విభజన హామీలపై పార్లమెంటులో వాయిదాల పర్వం కొనసాగుతోంది. పార్లమెంటు బడ్జెట్ మలివిడత సమావేశాల్లో ఇప్పటి వరకు ఒక్కరోజు కూడా సభ సజావుగా సాగలేదు. విభజన హామీలపై టిడిపి, తెలంగాణలో రిజర్వేషన్ల కోటా అంశంపై టిఆర్ఎస్ పార్లమెంటును స్తంభింపజేశారు.

NEW BATCH
RRB, GROUP-D, LOCO PILOT ARMY, NAVY, AIRFORCE
Excellent Coaching
Experienced Faculty
HARI COLLEGE
PML Complex 3rd Floor
NAD Jn. VIZAG-27
98483 17625
90000 90431
0891- 2571674
Hostel available
11346 17/2-18/3

ఆర్యవైశ్య యువజన సంఘం
వధూ వరుల పరిచయ మహా వేదిక
తేది : 1-4-2018 ఆదివారం
వేదిక : కళాభారతి ఎ.సి ఆడిటోరియం
మద్దిలపాలెం, విశాఖపట్నం
వివరాలకు సంప్రదించండి :
92468 00766
93931 02766
92475 87818
94401 02899
11082 7/3-22/3

కడియం వారి గోదావరి ఫ్లవర్ డెకరేటర్స్
ఇప్పుడు విశాఖలో ప్రారంభం. వివాహది శుభకార్యాములకు ఫ్లవర్ డెకరేషన్స్ తక్కువ రేట్లకే చేయబడును.
సాయిబాబా గుడి దగ్గర ప్రశాంతి నగర్ గోపాలపట్నం, వైజాగ్.
96523 63237
90102 21228
11082 09/03-16/03



ఇలా ప్రతీదీ ఇవ్వం... కుదరదు.. చేయం.. అంటే జనాల్లోకి ఏ మొహం పెట్టుకుని వెళ్తాం సార్.. !

గీతం.. దారుణం

(మొదటిపేజీ తరువాయి)

ఎకరాలు భూములు తమ వశం చేసుకోవమే కాకుండా అక్కడ విశాలమైన విశ్వవిద్యాలయం ఏర్పాటుచేయడం, తన పలుకుబడిని ఉపయోగించుకొని స్వయం ప్రతిపత్తి (డీఎమ్డ్) వర్సిటీగా మార్చుకోవడంలో కృతాకృతంలైన యాజమాన్యం, ఇక్కడ విద్యార్థులు, వారి తల్లిదండ్రులను ఆకట్టుకునేలా చేసిన వింత వింత ప్రయోగాలం అందరికీ తెలిసిందే. ముఖ్యంగా ఇక్కడ చదువుతున్న వారిలో అత్యధికశాతం మంది సంపన్న కుటుంబాలకు చెందినవారే కావడంతో ఇక వారి స్వేచ్ఛకు ఈ వర్సిటీ అడ్డాగా మారిందనే చెప్పాలి.

ఉత్తమ విద్య, విదేశీ ఉద్యోగాలు పేరిట లక్షలాది రూపాయలు ఫీజులు రూపంలో వసూళ్లు చేస్తున్న యాజమాన్యం అక్కడ చదువు కంటే ఇతరత్ర వ్యవహారాల్లో విద్యార్థులకు పూర్తి స్వేచ్ఛ ఇస్తూ, పలు అసాంఘిక కార్యకలాపాలకు పరోక్ష ప్రోత్సాహాన్ని ఇస్తుందన్నది కూడా పలు సంఘటనలు రుజువు చేస్తున్నాయి. దేశంలో వివిధ ప్రాంతాల నుంచి తమ తల్లిదండ్రులను, తమ ప్రాంతాన్ని వదలి చదువు కోసం గీతం విశ్వవిద్యాలయానికి వస్తే, వారిని ఆకట్టుకునే విధంగా ఇక్కడి యాజమాన్యం వారి అభిరుచులకు తగ్గట్టుగా స్వేచ్ఛాయుత వాతావరణంలో వుండేలా తోడ్పాటు అందిస్తుండడంతో వర్సిటీలో వారు ఆడిందే ఆట, పాడిందే పాట అన్నట్టుగా మారింది. సాగర తీరంలో నగరానికి చివర్లో, మారుమూల ప్రాంతంలో ఏర్పాటుచేసిన ఈ వర్సిటీపై చాలా కాలంగానే ఆరోపణలున్నాయి.పాశ్చాత్య పోకడలకు లోనై, విద్యార్థి దశలో విలాసాలకు బానిసైన పలువురు విద్యార్థినీ, విద్యార్థుల వ్యవహారం ఈ వర్సిటీలో పెచ్చుమీరందనే తెలుస్తోంది.

క్రమశిక్షణ అలవర్చి వారిని గాఢిలో పెట్టాల్సిన యాజమాన్యం విద్యా ప్రమాణాలు, క్రమశిక్షణను గాల్లోకి వదిలేసి, స్వంత లాభం కోసమే తాపత్రయం పడుతున్న నేపథ్యంలో ఈ వర్సిటీలో పలు అకృత్యాలు జరుగుతున్నాయన్న అపవాదు వుంది. అవి బయటకు పొక్కకుండా యాజమాన్యం తమదైన శైలిలో పావులు కదుపుతూ వాటిని అణగదొక్కే ప్రయత్నం చేయడం తప్పా, వర్సిటీ వ్యవహారాన్ని గాఢిలో పెట్టే ప్రయత్నం చేయకపోవడం గమనార్హం. విశ్వవిద్యాలయంలో జరిగే ఏ విషయం కూడా సభ్య సమాజానికి తెలిసే అవకాశం లేకుండా యాజమాన్యం జాగ్రత్తలు తీసుకుంటున్నట్టు తెలుస్తోంది. అక్కడ జరిగేదేదైనా అక్కడితోనే సమసిపోవాలే తప్పా బయట ప్రపంచానికి తెలిసే అవకాశం లేకుండా చేయడం గమనార్హం.

రిషి మృతిపై యాజమాన్యం దాగుడు మూతలు

గత ఏడాది డిశంబరు ఆరోతేదీన వర్సిటీలో జరిగిన ఒక విద్యార్థి మృతి విషయంలో గీతం విశ్వవిద్యాలయం యాజమాన్యం హైడ్రామా ఆడుతున్నట్టు ఆరోపణలు వినిపిస్తున్నాయి. వర్సిటీలో బీ.ఫార్మసీ మొదటి సంవత్సరం చదువుతున్న రిషి కుమార్ (19) అకారణ మృతి పై భిన్నాభిప్రాయాలు వ్యక్తమౌతున్నాయి. చదువు పట్ల శ్రద్ధ కలిగిన విద్యార్థిగా, క్రమశిక్షణ కలిగిన విద్యార్థిగా రిషిని సహచర విద్యార్థులు సైతం ప్రశంసించేవారు. ఈ నేపథ్యంలో ఆయన మరణం వెనుక అసలు రహస్యమేమిటన్న విషయం ఇప్పటికీ వాస్తవాలు బహిర్గతం కావడం లేదు.అది హత్యా.? ఆత్మహత్య.? అన్నది మిష్టరీగా మారిపోయింది. అది ఆత్మహత్యగానే యాజమాన్యం చెబుతుండడం,తన కుమారుడు ఆత్మహత్య చేసుకునే పిరికిబంద కాదని, అలా చేసుకోవల్సిన అగత్యం కూడా ఆయనకు లేదంటూ మృతుడి తండ్రి పాము భాస్కర్ స్పష్టం చేయడం గమనార్హం.ఇక పేరంట్స్ తన కుమారుడి విషయమై యాజమాన్యాన్ని ప్రశ్నిస్తే వారు రోజుకొక మాట చెబుతూ పక్కదోవపట్టిస్తుండడం విశేషం.

కేసు నీరుగార్చేందుకు యత్నం ?

అధికార పార్టీ అండతో యాజమాన్యం తమ తప్పులు కప్పిపుచ్చుకునే ప్రయత్నాలు చేస్తున్నట్టు విమర్శలు వినిపిస్తున్నాయి. అధికారపార్టీకి గీతం వర్సిటీ యాజమాన్యం ఆప్తులు కావడంతో ఇక అధికార యంత్రాంగం సైతం వీరికి రెడ్ కార్పెట్ పరుస్తున్నట్టు తెలుస్తోంది. ఇందుకు ఉదాహరణ రిషి కేసునే చెప్పుకోవచ్చు. నెలలు గడుస్తున్నా ఈ కేసు విషయంలో పోలీసులు పురోగతి సాధించకపోవడమే ఇందుకు తార్కాణం. అధికార పార్టీ నేతల ఒత్తిడికి పోలీసులు తలొగ్గారా ? అన్న అనుమానాలు వ్యక్తమౌతున్నాయి. వర్సిటీలో అస్సలు ఏం జరిగిందో కూడా కనీసం వారి తల్లిదండ్రులకు కూడా తెలియకపోవడం, అక్కడి విద్యార్థులు, సిబ్బంది సైతం నోరు విప్పకపోవడం, యాజమాన్యం పొంతలేని సమాధానాలు చెప్పడంతో బాధిత తల్లిదండ్రులు తల్లిడిల్లిపోతున్నారు. మొదటి నుంచి యాజమాన్యం వైఖరి, ప్రవర్తన పై పలు అనుమానాలు వ్యక్తమౌతున్నాయి. వాస్తవంగా మృతి చెందిన రోజు మధ్యాహ్నం రెండు గంటల సమయంలో విద్యార్థి తండ్రి భాస్కర్‌కు, వర్సిటీ యాజమాన్యం ఫోన్‌చేసి విద్యార్థి బాగా మద్యం తాగి వచ్చాడని,.గట్టిగా మందలిస్తే గదిలో నీరసంగా కూర్చుని ఉన్నాడంటూ సమాచారం అందించినట్టు చెబుతున్నారు. అయితే విద్యార్థి తండ్రి వర్సిటీకి వచ్చి మాట్లాడతానని చెప్పి ఫోన్ కట్‌చేయడంతో మరో అయిదు నిమిషాలకు మళ్లీ యాజమాన్యం నుండి ఫోన్ కాల్ వచ్చి మీ కుమారుడు పై అంతస్థు నుంచి దూకి మరణించాడంటూ చెప్పడం గమనార్హం.దీంతో హుటాహుటీన ఆయన హైదరాబాద్ నుంచి విశాఖ చేరుకోవడంతో విశాఖ విమానాశ్రయం నుండి ఆయనికి గీతం సిబ్బంది కాపలా కాసి, ఆయన ఎవరితో మాట్లాడకుండా జాగ్రత్తలు పడ్డారు. ఆ రోజు రాత్రంతా ఒక హోటల్ గదిలోనే వుంచి చాలా జాగ్రత్తలే తీసుకున్నారు.ఇలా అడుగడుగునా తమ గుట్టు బయటపడకుండా యాజమాన్యం పటిష్ట ఏర్పాట్లే చేసుకుందని తెలుస్తోంది.

మానహక్కుల సంఘానికి ఫిర్యాదు
– తండ్రిని విచారించిన కమిషన్

తమ పలుకుబడిన ఉపయోగించుకొని యాజమాన్యం కేసును తొక్కిపెట్టే ప్రయత్నం చేస్తుండడం, పోలీసులు సైతం కేసు విషయంలో నిర్లక్ష్యంగా వ్యవహరించడంతో చేసేది లేక బాధిత తండ్రి పాము భాస్కర్ జాతీయ మానవ హక్కుల కమిషన్‌కు ఫిర్యాదు చేశారు. ఈమేరకు వారు స్పందించి పోలీసులకు నోటీసులు ఇచ్చారు. అనంతరం మంగళవారం నగరంలోని ఆరిలోవ పోలీస్‌స్టేషన్‌కు రిషి తండ్రి భాస్కరరావును పిలిచి ఈ కేసు విషయంలో ఆయన్ని విచారించారు. ఈమేరకు తండ్రి ఇచ్చిన సమాచారాన్ని సేకరించి తదుపరి విచారణ జరిపి, నిజాలు నిగ్గు తేల్చే విధంగా అవసరమైన చర్యలు చేపడుతున్నారు. ఏది ఏమైనా గీతం విశ్వవిద్యాలయం ఆడుతున్న దాగుడు మూతల్లో ఏది నిజమో ? ఏది అబద్ధమో తేలాలంటూ నిష్పక్షపాతంగా ఈ కేసు విషయంలో దర్యాప్తు జరిగితే తప్పా వాస్తవాలు బయట పడే అవకాశం లేదు.

ఆయుధ దిగుమతుల్లో మనమే టాప్

న్యూ ఢిల్లీ : ఆయుధ దిగుమతుల్లో భారత్ రికార్డు సృష్టించింది. ఆయుధాలు దిగుమతి చేసుకుంటున్న దేశాల్లో ప్రపంచంలోనే అగ్రస్థానంలో నిలిచింది. 2008-2012, 2013-2017 మధ్య కాలంలో ఆయుధ దిగుమతులు ఏకంగా 24 శాతం పెరిగాయి. భారత్ తర్వాతి స్థానంలో సౌదీ అరేబియా, ఈజిప్ట్, యూఏఈ, చైనా, ఆస్ట్రేలియా, అల్జీరియా, ఇరాక్, పాకిస్థాన్, ఇండోనేషియాలు నిలిచాయి. 2013-17లో రష్యా నుంచి భారత్‌కు అత్యధికంగా (62 శాతం) ఆయుధాలు దిగుమతి కాగా, అమెరికా నుంచి 15 శాతం, ఇజ్రాయెల్ నుంచి 11 శాతం ఆయుధాలను భారత్ దిగుమతి చేసుకుంది. స్టాక్‌హోమ్‌లోని గ్లోబల్ థింక్ ట్యాంక్ ఇంటర్నేషనల్ పీస్ రీసెర్చ్ ఇనిస్టిట్యూట్ సోమవారం ఈ వివరాలను విడుదల చేసింది.

TODAY CLASSIFIEDS

WANTED
ఎలక్ట్రికల్ వర్క్‌లో పనిచేయుటకు హెల్పర్ కావలెను.
86885 97597
11385 13/3-20/3

PLOT FOR SALE
లక్ష రూపాయలకే 100 చ॥గ॥ ఇంటి స్థలం. కో(20-45) ఎస్.కోట దరి బొద్దాం గ్రామ సమీపంలో కొండగంగుపూడి గ్రామంలో. రిజిస్ట్రేషన్ చార్జీలు అదనం. మార్కెటింగ్ చేయుటకు సంప్రదించవలెను.
B.V. PRASAD
93979 19959
11446 13/3-20/3

PLI BOND LOST
I, (IRUGU JAYACHANDRA), S/o Venkateshu, I Lost My PLI Bond (Postal Life Insurance Bond) On 28/02/2018 While Traveling from Maddilapalem to Akkayyapalem. PLC Bond No. AP-196918-CS. Date of Proposal 05/07/2003 if anyone Found kindly call to My Number
90329 89439
11447 Oneday



11386 13/3-14/4

సంచలన వార్తాపత్రిక
లీడర్

విశాఖపట్నం సిటీ

విశాఖపట్నం

బుధవారం 14-3-2018

14,17తేదీల్లో ఉక్కు కేవీలో ఇంటర్వ్యూలు

విశాఖపట్నం, న్యూస్‌లీడర్ : స్టీల్‌ప్లాంట్ కేంద్రీయ విద్యాలయంలో ఈ నెల 14,17 తేదీల్లో వాకిన్ ఇంటర్వ్యూలు నిర్వహి స్తున్నట్టు కేవీ ప్రిన్సిపాల్ ఎం.వి.ఆర్.ఎస్.వి.ఎల్.ఎన్.శాస్త్రి ఒక ప్రకటనలో తెలిపారు. 2018-19 విద్యా సంవత్సరంలో వివిధ ఖాళీలను కాంట్రాక్ట్ పద్దతిలో భర్తీ చేయడానికి విద్యాలయ ప్రాగం ణంలో ఈ ఇంటర్వ్యూలు ఏర్పాటు చేసినట్టు ఆయన తెలిపారు. పూర్తి వివరాలకు kvsteelplant.orgli ను సందర్శించ వచ్చని తెలిపారు.

ఉత్తరాంధ్ర ద్రోహులు బీజేపీ నాయకులు

విశాఖ రైల్వేజోన్ పోరాటంలో ప్రజలు కదలిరావాలి

ఎంపీ హరిబాబు, ఎమ్మెల్సీ మాధవ్‌లు రాజీనామా చేయాలి

వామపక్ష నాయకులు డిమాండ్



దాబాగార్డెన్స్,న్యూస్‌లీడర్: ఉత్తరాంధ్ర దశాబ్దాల చిరుకాలకోరిక విశాఖ ప్రత్యేకరైల్వేజోన్ ఇవ్వడంలో కూడా కేంద్రం మోసం చేసిందని వామపక్షనాయకులు మండిపడ్డారు. జీవిఎంసీ గాంధీ విగ్రహం దరి మంగళవారం రైల్వేజోన్, ప్రత్యేక హోదా, విభజన హామీల సాధనపై వామపక్షాలు నిరసన చేపట్టాయి. ఈ మేరకు వామపక్ష నాయకులు మాట్లాడుతూ ఎన్నికల ముందు ఆంధ్రా ప్రజలను ఓటుబ్యాంకుగా వాడుకుని హామీలును తుంగలో తొక్కారన్నారు. విశాఖ రైల్వేజోన్ ఇస్తామని మాయమాటలు చెప్పి నిన్న ఇవ్వడం జరగదని తెల్చిచెప్పడం దుర్మార్గమన్నారు. ప్రజల ఆగ్రహాన్ని చవి చూడకతప్పదని హెచ్చరించారు. ఉత్తరాంధ్ర ప్రజల ఓట్లుతో గెలిచిన ఎంపీ హరిబాబు, ఎమ్మెల్సీ మాధవ్‌లు సిగ్గువుంటే రాజీనామా చేయాలన్నారు. బీజేపీ తో ఇంకా ఎలా పొత్తు పెట్టుకుంటు వున్నారని టీడీపీ ముఖ్యమంత్రి చంద్రబాబును ప్రశ్నంచారు.ఆంధ్రారాష్ట్రానికి దగా చేసిన బీజేపీ నుండి బయటకు వచ్చి ప్రత్యక్షపోరాటానికి దిగి సాధించుకోవాలని అన్నారు. నాలుగేళ్ళుగా రైల్వేజోన్ ఇస్తామని చెప్పి దారుణంగా మోసం చేశారని, దేశంలో ఇంతఘోరంగా మోసపూరిత పార్టీ మరోకటి లేదని స్పష్టం చేశారు. దీనిపై ప్రజలు బయటకు వచ్చి పోరాడి సాధించుకోవాల్సిన అవసరం వుందని అన్నారు. కార్యక్రమంలో వామపక్ష నాయకులు బి. గంగారావు, మరుపల్లి పైడిరాజు, వి. కృష్ణారావు ,జివిఎం. చలపతి, అప్పారావు, ప్రభాకర్, ఈశ్వరరావు, జెడి. నాయుడు, విమల, వామన మూర్తి, ఎం.మన్మధరావు తదితరులు పాల్గొన్నారు.

ప్రజలు మీకు బానిసలు కారు

దక్షిణ నియోజకవర్గం నీకు జాగిలం కాదు

అభివృద్ధి పేరుతో పేదలకు మబ్బిపెడుతున్న ఎమ్మెల్యే వాసుపల్లి

వైసీపీ యువజన విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కొండా రాజీవ్

దాబాగార్డెన్స్, న్యూస్‌లీడర్: దక్షిణి నియోజక వర్గంలో ఎమ్మెల్యే వాసుపల్లి ఆడింది ఆట పాడింది పాటగా తయారైందని వైసీపీ యువజన విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కొండా రాజీవ్ మండిపడ్డారు. వైసీపీ పార్టీ కార్యలయంలో మంగళవారం నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ అభివృద్ధి ముసుగులో పేదలకు అన్యాయం ఎమ్మెల్యే వాసుపల్లి పేదల పొట్టకొడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇటీవల 26వ వార్డు సిహార్స్ జంక్షన్‌లో ప్రభుత్వ గృహాల నిర్మాణ పనులకు శంకుస్థాపనకు వచ్చిన వాసుపల్లి స్థానిక పేదలను పోలీసులు, గుండాలతో పేదలను ఈడ్చుకుంటూ తొసివుచ్చి శంకుస్థాపన చేసిన దుర్మార్గుడువని దుయ్యబట్టారు. ప్రజల నీకు బానిసలు కారని, ఓటు వేసి అత్యున్నత ఎమ్మెల్యే స్థానంలో వుంచితే వారి అభిష్టానాన్ని తీసుకోకుండా వారిపై దాడి చేసేలా దుర్మార్గంగా ప్రవర్తిస్తారా? అని ప్రశ్నంచారు. సిహార్స్ జంక్షన్‌లో పార్కు స్థలానికి గ్రీన్‌బెల్ట్ అండర్‌లో వుందని గౌరవ న్యాయస్థానం జడ్జిమెంట్ ఇచ్చారన్నారు. స్థానికులు కూడా ఇక్కడ పార్కు వుండాలని కోర్టును ఆశ్రయించారని, పిటిషన్ కోర్టులో వుండగా కోర్టు దిక్కారణ చేస్తూ పేద ప్రజల ఆకాంక్షకు వ్యతిరేకంగా శంకుస్థాపన చేయడం సరికాదన్నారు. రామకృష్ణ రైతు బజారు విషయంలో రైతులను, చిరు వర్తకులను రోడ్డుపాలు చేసిన ఘనత వాసుపల్లిదే నని మండిపడ్డారు. ఒక రైతు నిండు ప్రాణాలకూడా పోవడానికి కారణం వాసుపల్లి గణేష్‌కుమారేనని అన్నారు. బజారు కాళీచేయించి పార్కు కడతానని, అలాగే పక్కనే వున్న ముస్లీం సోదరులకు షాపులు తొలగించి రైతు బజారు కడతానని, పార్కు స్థలంలో ప్రభుత్వ గృహాలు కడతానంటావ్ అసలు మీ వైఖరి ఎంటో స్పష్టత ఇవ్వాలన్నారు. పేద ప్రజలను మబ్బిపెట్టి అభివృద్ధిపేరుతో దోచుకుంటే వైసీపీ చూస్తు ఊరుకోదని, ప్రజల పక్షాన పోరాడుతామని హెచ్చరించారు. గతంలో రైతు బజారు తొలగింపులో పాల్గొన్న తమపై అక్రమకేసలు పెటించారని, అయిన భయపడేది లేదని పోరాటయోదుడు జగన్మోహన్‌రెడ్డి సైనికుడిగా పేదలకు అండగా వుంటామని తెలిపారు. ప్రజలు మీకు బానిసలు కారని రానున్న ఎన్నికల్లో తగిన గుణపాఠం చెబుతారని హెచ్చరించారు.



మాట్లాడుతున్న కొండా రాజీవ్

బోయ, మత్స్యకారులను

ఎస్టీలో చేర్చొద్దు



ర్యాలీ చేస్తున్న గిరిజనులు

దాబాగార్డెన్స్,న్యూస్‌లీడర్: ఆది నుండి అడవే ఆధారంగా బతుకుతున్న గిరిజనలను ఓటు బ్యాంకుగానే చూస్తూ అన్యాయం చేస్తున్న రాజకీయపార్టీలకు తగిన గుణపాఠం చెబుతామని గిరిజన సంఘం విశాఖ అర్బన్ కమిటీ సహాయ కార్యదర్శి పృద్వీరాజు హెచ్చరించారు. ఈ మేరకు గిరిజన విద్యార్థులతో మంగళవారం ఎల్ఐసీ దరి అంబేద్కర్ విగ్రహం నుండి జీవిఎంసీ గాంధీ పార్కు వరుకు ర్యాలీ నిర్వహించారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ ఎన్నికల ముందు గిరిజనలకు ఇచ్చిన హామీలు అమలు చేయకపోగా కులాలు మధ్య చిచ్చుపెట్టే విదంగా బోయవాల్మికీలను, మత్స్యకారులను ఎస్టీలో చేర్చుతామని రాజకీయపార్టీలు తహతహలాడు తున్నాయని ఎద్దేవా చేశారు. . వైసీపీ అధిక సీట్లు కల్పించింది గిరిజనలు ఓట్లు ద్వారానేనని గుర్తుచేశారు. తక్షణమే రాజకీయ నేతలు పున:పరిశీలన చేయాలన్నారు. బీజేపీ ఇచ్చిన హామీలు అమలు చేయకపోతే రానున్న ఎన్నికల్లో తగిన బుద్ధిచెబుతామని హెచ్చరించారు. కార్యక్రమంలో గిరిజన సంఘం నాయకులు సిహెచ్. కోటిబాబు, అశోక్, ప్రభుదాసు, వెంకటేష్, విద్యార్థులు పాల్గొన్నారు.

డిమాండ్లు నెరవేర్చే వరకు ఉద్యమం చేస్తాం

ఆరోరోజుకుచేరిన జూడాల సమ్మె

జూడాల సంఘం అధ్యక్షుడు కోదండరాం



కూరగాయలతో నిరసన తెలుపుతున్న జూడాలు

విశాఖసిటీ, న్యూస్‌లీడర్: తమ న్యాయమైన డిమాం డ్లను పరిష్కరించేవరకూ నిరవదిక సమ్మె కొనసాగిస్తామని జూనియర్ డాక్టర్ల విశాఖ జిల్లా అధ్యక్షుడు డాక్టర్ కోదండరాం తెలి పారు. ఈనెల 8వతేదీ నుంచి రాష్ట్ర వ్యాప్తంగా తమ డిమాండ్లను పరిష్కరిం చాలని జూనియర్ డాక్టర్లు నిరవదిక సమ్మె చేస్తున్న విషయం తెలిసిందే. మంగళవారం ఆరోరోజుకు చేరిన సమ్మెలో కేజీ హెచ్ లో ఏర్పాటుచేసిన శిబిరం వద్ద వినూత్నం గా కూరగాయలు అమ్ముతూ నిరస న తెలిపారు. తమకు రావల్సిన బకాయిలు చెల్లించేవరకూ కూరగాయలమ్ము కుని బతకాలని సూచనప్రాయంగా ప్రభుత్వానికి తెలి పారు. సోమవారం నగరంలోని సుమారు 300మంది డాక్టర్లు సరస్వతీ పార్కునుంచి జీవీఎంసీ గాంధీ విగ్రహం వరకూ బైక్ ర్యాలీ నిర్వహించిన విషయం తెలిసిందే. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత సెప్టెంబరు నుంచి వున్న బకాయిలు తక్షణమే చెల్లిస్తూ, స్టైఫండ్, హెనోరియంలను 15శాతం వరకూ పెంచాలని డిమాండ్ చేశారు. రోగులకు అసౌకర్యం కలగకుండా అత్యవసర సేవలకు హా జరవుతున్నామన్నారు. ఎలక్టివిస్ సే వలను మాత్రమే బహిష్క రించామ న్నారు. ప్రభుత్వం జీవో విడుదల చేసిన వృటికీ అకౌంట్ ఫ్రీజింగ్ లోనే వుంద న్నారు. జీవోలు కార్యరూపం దాల్చి తమకు న్యాయం జరిగే వరకూ వినూత్నంగా సమ్మె చేస్తూ ప్రభు త్వానికి తమ గోడు వినిపిస్తామన్నారు. ఎమర్జెన్సీ విభాగమైన వైద్యశాఖను నిర్లక్ష్యంచేయడం తగదన్నారు. ప్రస్తుత డాక్టర్లు భవిష్యత్తులో కూరగాయలమ్ముకుని బతి కేలా ప్ర భుత్వ చర్యలున్నాయన్నారు. ఇప్పటికైనా ప్రభు త్వం దిగివచ్చి తమకు న్యాయంచేయాలన్నారు. నిరవదిక సమ్మె లో సుమారు 300మంది జూనియర్ డాక్టర్లు పాల్గొన్నారు

పరిష్కరించే వరకు పోరాటం

రెండో రోజుకు చేరిన అమరణ నిరాహార దీక్ష



నినాదాలు చేస్తున్న ఉద్యోగులు

దాబాగార్డెన్స్,న్యూస్‌లీడర్: సాధించే వరకు పోరాటం కొనసాగిస్తామని నేషనల్ యూనియన్ ఆఫ్ గ్రామీణ డాక్ సేవక్స్ ఆల్ ఇండియా అధ్యక్షు డు సిహెచ్ లక్ష్మినారాయణ అన్నారు. జీడీస్‌పే కమిటీ రిపోర్ట్‌ను తక్షణమే అమలు చేయాలని కోరుతూ జీవిఎంసీ గాంధీ విగ్రహం దరి పరిష్కరిందాలని కోరుతూ ఆల్ ఇండియా అధ్యక్షుడు సిహెచ్ లక్ష్మినారాయణ చేపట్టిన అమరణ నిరహారదీఃఆ మంగళవారం రెండోవ రోజుకు చేరుకుంది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారత తపాళ శాఖలో పనిచేస్తున్న గ్రామీణ తపాలా ఉద్యోగులు సుమారుగా 20 నెలలు నుండి ఎదురుచూస్తున్న ఇప్పటి వరకు పట్టించుకోకపోవడం దారుణమన్నారు. సమాన పనికి సమాన వేతనం, జీడీలకు సివిల్ సర్వెంట్ హోదా లభించుటకు అనుకూలమైన ఎక్స్‌ట్రా డిపార్ట్‌మెంట్ ఎంప్లాయిస్ రూల్స్ 1964ను తిరిగి కల్పించి, దానికి అనుగుణంగా ప్రస్తుత జీడిఎస్ కాండక్ట్ ఎంగైజ్‌మెంట్ రూల్స్ 2011ను మార్చాలని, కమలేశ్ చంద్ర రిపోర్ట్‌ను అమలు చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో తిరుమలరావు, నాగేశ్వరరావు, వాసంతరావు, ఎం. కృష్ణప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

వినాశకర మేజర్‌పోర్టుల ఆధారటీ బిల్లును ఉపసంహరించాలి

సిఐటీయూ



పోస్టర్ విడుదల చేస్తున్న నాయకులు

దాబాగార్డెన్స్,న్యూస్‌లీడర్: వినాశకర మేజర్‌పోర్టుల ఆధారటీ బిల్లును ఉపసంహరించాలని యునైటెడ్ డాక్ ఎంప్లాయిస్ యూనియన్ (సిఐటీయు), విడిఎల్‌బి డాక్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షుడు, ప్రధాన కార్యదర్శిలు బి. లక్ష్మణరావు, వి.ఎస్. పద్మనాభరాజులు డిమాండ్ చేశారు. సిపిఎం కార్యలయంలో మంగళవారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో వారు మాట్లాడుతూ వేతన ఒప్పందం తక్షణమే అమలు చేయాలని, పోర్టు అసుపత్రి పీపీపీకి ఉపసంహరించుకోవాలని అన్నారు. ఖాళీ పోస్టుల భర్తీ చేయాలని, సమాన పనికి వేతనం ఇవ్వాలన్నారు. తదితర డిమాండ్ల సాధనకు ఈ నెల 20 వ తేదీ వరకు విస్తృతంగా క్యాంపెయిన్ నిర్వహిస్తున్నామన్నారు. అలాగే మార్చి 21వ తేదీన సిఆర్స్ జంక్షన్ పోర్టు మెయిన్ ద్వారం దరి పెద్దఎత్తున ధర్నా నిర్వహిస్తున్నామని తెలిపారు. ప్రభుత్వం దిగిరాక పోతే దేశవ్యాప్త ఉద్యమానికి శ్రీకారం చుడాతామని హెచ్చరించారు. సమావేశంలో నాయకులు జె. సత్యనారయణ, కెవిఎస్. కుమార్ పాల్గొన్నారు.

కొండపై మంటలతో ఉలిక్కిపడిన ముడసర్లోవ

ఆరిలోవ న్యూస్ లీడర్ : ముడసర్లోవ కొండపై మంగళవారం మద్యాహ్నం అకస్మ తుగా మంటలు చెలరేగడం ఆ ప్రాంత వాసులు ఆందోళనకు గురయ్యారు. ట్రెక్కింగ్ కు వెళ్ళి మంటల్లో చిక్కొని మృత్యువాతకు గురైన తమిళనాడు విద్యార్థుల సంఘటన కళ్ళ ముందు మెదులుతుండగా ముడసర్లోవ లో మంటలు రగలడం భయాన్ని కలిగించింది. సింహాచలం దేవస్థానానికి చెందిన ఈ 275 సర్వే నెంబరు కొండపై కొన్ని వేల కుటుంబాలు నివసిస్తున్నాయి. మంటలు తీవ్రత పెరిగితె ప్రాణనష్టం ఆస్తి నష్టం అధికంగా రిగే అవకాశం వుంది. అందుకె మంటలు చెలరేగడంతో ఆందోళనకు గురై మంటల్ని ఆపివేశారు.



మెగా ఎక్స్ఛేంజ్ మేళాకు విశేష స్పందన



మెబాగార్డెన్స్, న్యూస్‌లీడర్: పద్మపూజిత సంస్థలు సంయుక్తంగా నిర్వహిస్తున్న మెగా లోన్ ఎక్స్ఛేంచ్ మేళాకు విశేష స్పందన లభిస్తుంది. ఈ నెల 15వ తేది వరుకు కొనసాగుతుంది. పాత, కొత్త వాహనాలకు సులభవాయిదా పద్ధతి, స్పాట్ ఫైనాన్స్ అందించడంతో విని యోగ దారులు ఆశక్తి చూపిస్తున్నారు. అన్ని కంపెనీల టూ వీలర్స్ ఒకే ప్రదే శంలో లభ్యమవ్వడంతో అన్ని వయ స్సుల వాహనదారులను ఆకట్టుకుం టుంది. సామాన్యులకు అందు బాటు లో వుంచేందుకు ప్రతి ఏడాది దసరా, పండుగ సీజన్‌లలో ఈ మేళాను గాజువాక, అలాగే పాత జైల్‌రోడ్డు దరి ఏర్పాటు చేస్తున్నారు. యువ తకు అవ సరమైన మోడల్స్ బైక్స్, మహిళలు ఆకర్షించే స్కూటీలు, బడ్జెట్స్‌కు సరిపడ మైలేజి అందజేసే బైక్స్ అందుబాటులో వుంచారు. విలువైన బహుమతులు, స్క్రా చ్ కార్డు అందజేస్తున్నారు. ఇటువంటి అవకాశాన్ని వినియో గదారులు అందిపుచ్చుకోవాలని నిర్వాహకులు కృష్ణంరాజు తెలిపారు. కార్యక్ర మంలో విశాఖ ఆటో ఫైనాన్స్, సిరి ఆటో ఫైనా న్స్, పద్మ పూజిత ఆటో ఫైనాన్స్, పవన్ సాయి ఫైనాన్స్ నిర్వాహకులు బసవరా మ్, సిహెచ్ సాయిబాబు, అలపాటి శ్రీనువాసు, డి. వేణు వున్నారు.

ఎల్.సూర్యతేజ ఏయూ స్టూడెంట్



టూ వీలర్ కొనడానికి వచ్చాం, కావాల్సిన వాహనం ఎంపిక చేసుకోవడానికి వివి ద కంపెనీల సంద ర్శించ కుండా అన్ని వాహనాలు ఒకేచోట వుంచడం చాలా బాగుంది.

ప్రభాకర్ బిజినెస్‌మ్యాన్



నిన్న పేపర్‌లో ప్రకటన చూసి స్కూటీ కొనుగోలుకు చేయడానికి రావడం జరిగింది. వాహన ఎంపిక చాలా సులభంగా వుంది. స్పాట్ ఫైనాన్స్ ఇవ్వడం వలన చాలా సమయం ఆదా అవుతుంది. షోరూంల్లో బ్యాంకులు ఇచ్చే ఫైనాన్స్ కన్నా చాలా తక్కువగా సులభంగా వుంది.

14న సత్తెమ్మ తల్లి జాతర



విశాఖపట్నం, సింహాచలం, న్యూస్‌లీడర్ అడవివరం, శ్రీని వాసనగర్ గ్రామ ప్రజల ఆరాధ్య దేవత, 14 గ్రామాల ప్రజల ఇలవేల్పు, పొలిమేర దేవతగా పూజలందుకుంటున్న శ్రీ సత్తెమ్మ తల్లి (అప్పన్న సోదరి) వార్షిక జాతర (పుట్టినరోజు వేడుకలు) బు ధవారం ఘనంగా నిర్వహిం చనున్న ట్లు ఆలయ అభివృద్ధి కమిటీ గౌరవ అధ్య క్షుడు గంట్ల శ్రీనుబాబు, అధ్య క్షుడు పి.వెంకటరావులు తెలిపారు. మంగళవారం వీరు పాత్రికేయులతో మాట్లాడుతూ ప్రతి ఏటా మార్చి 14 న అమ్మవారి వార్షిక జాతర వేడుక లు నిర్వహించుకోవటం జరుగు తుందన్నారు. ఉదయం నుంచి అమ్మవారికి ప్రత్యేక పూజాది కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతోందని, మధ్యాహ్నం వేలాది మంది భక్తులకు అన్నసంతర్పణ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు వివరించారు. సాయంత్రం స్కూలు ఆఫ్ థియేటర్ ఆర్ట్స్ ఆధ్వర్యంలో పలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. ఇప్పటికే ఆలయాన్ని సర్వాంగ సుం దరంగా తీర్చిదిద్దడం జరిగిందని, భారీగా విద్యుత్ పాలంకరణ చేసా మన్నారు. కావున ఆయా గ్రామాల ప్రజలంతా తరలివచ్చి అమ్మవారికి పసు పు, కుంకుమలు సమర్పించుకొని ప్రీతిపాత్రులు కావాలని పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలోఆలయ కమిటీఉపాధ్యక్షుడు గంట్లకనకరాజు పాల్గొన్నారు.

కోమటిరెడ్డి, సంపత్‌ల

సభ్యత్వాలు రద్దు

(మొదటి పేజీ తరువాయి)

సుధాకర్ రెడ్డి, సంతోష్, దామోదర్ రెడ్డి, ఆకుల లలిత, కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డిలను ఈ సెషన్ ముగిసే వరకు సస్పెండ్ చేశారు.

కాంగ్రెస్ వ్యూహాత్మక ఎత్తుగడ..

తమపై శాసనసభ సభ్యత్వాల రద్దు, సస్పెన్షన్ల వేటును విపక్ష కాంగ్రెస్ తీవ్రంగా పరిగణించింది. స్పీకర్ చర్యలను తీవ్రంగా నిరసిస్తూ ఈమేరకు సంచలన నిర్ణయాన్ని ప్రకటించింది. అందరికీ అందరూ కాంగ్రెస్ ఎమ్మెల్యేలు మూకుమ్మడి రాజీనామాలు చేస్తున్నట్లు సీఎల్పీ నేత జానారెడ్డి ప్రకటించారు. 'ప్రభుత్వం నియంతలా వ్యవహరిస్తున్నది. ఏ నిబంధన ప్రకారం మా సభ్యుల సభ్యత్వాలు రద్దు చేస్తారు? ఏం తప్పు చేశామని సస్పెన్షన్ విధించారు? కనీసం వివరణ తీసుకోకుండా ఇంతతీవ్ర నిర్ణయం తీసుకుంటారా? ఇక మీతో మాట్లాడి ప్రయోజనం లేదు. ప్రజాక్షేత్రంలోనే అమీతుమీ తేల్చుకుంటాం..' అని కాంగ్రెస్ పక్షనేత జానా రెడ్డి అన్నారు.

ఏపీఐఐసీ భూముల్లో అక్రమ నిర్మాణాలు

(మొదటి పేజీ తరువాయి)

భూమిని సేకరించింది. అలాగే సర్వేనెంబర్ 130,133,134లలో ఎపిఐఐసి, స్టీలుప్లాంట్‌లు భూములను భూ సేకరణ చట్టం ప్రకారం పారిశ్రామిక అవసరాలకోసం సేకరించాయి. అయితే స్టీలుప్లాంట్ కోసం సేకరించిన భూమి రైల్వేట్రాక్‌కు అవతల ఉండటం ఉక్కు పరిశ్రమకు దూరంగా ఉండటంతో స్టీలుప్లాంట్ అనుబంధ పరిశ్రమలను ప్రోత్సహించేందుకు ఔత్సాహిక పారిశ్రామిక వేత్తలకు కేటాయించాల్సిందిగా కోరుతూ ఎపిఐఐసికి అతుకుబడి చేసింది. ఈ భూములను పారిశ్రామిక వేత్తలకు కేటాయించాల్సి ఉంది. ఈ భూమి దువ్వాడ రైల్వేస్టేషన్‌కు అతి చేరువులో ఉండటమే కాకుండా విశాఖ స్పెషల్ ఎకనామిక్ జోన్ ప్రహరీ గోడను అనుకొని వుంది. అయితే భూమిపై కన్నేసిన కబ్జాదారులు ఇక్కడ వరలక్ష్మీ హౌసింగ్ కాలనీ ఉందని దీనికి 1984వ సంవత్సరం సెప్టెంబర్ 25వ తేదీన దువ్వాడ పంచాయతీ అమోదం తెల్పిందని చెబుతున్నారు. నిజానికి టౌన్‌ప్లానింగ్ ట్రస్ట్(టిపిటి)ని 1962లో నిర్మించారు. ఎపి అర్బన్ ఏరియాస్ (అభివృద్ధి)చట్టం 1975 ప్రకారం విశాఖ అర్బన్ డెవలప్‌మెంట్ అథార్టీ (వుడా)ను 1978లో ఏర్పాటు చేశారు. వుడా పరిధిలోకి విశాఖ, గాజువాక, భీమిలి, అనకాపల్లి, విజయనగర్ మున్సిపాలిటీలతో పాటు 287గ్రామాలను చేర్చి పరిధిని 1721కిలోమీటర్లకు విస్తరించారు. వుడా ఏర్పాటు అయిన తర్వాత పంచాయతీలిచ్చే లేఅవుట్ అనుమతులు చెల్లవు. అలాగే విశాఖ స్టీలుప్లాంట్ అవార్డ్‌నెంబర్ 15/83, తేదీ 7/08/1983తో భూమిని సేకరించినట్టు రికార్డులు చెబుతున్నాయి. లేఅవుట్‌కు పూర్వమే ఉక్కు భూ సేకరణ జరిపినప్పుడు సేకరించిన భూమిపై లే అవుట్ వేయడం, అది కొనుగోలు చేయడం చెల్లుబాటు కాదు. కాని ఇవన్నీ మరుగునబెట్టి ఎపిఐఐసి అధికారులు రాజకీయ నాయకులతో జతకట్టి లేఅవుట్‌లో భూములు కొనుగోలు చేసిన వారు తీవ్రంగా నష్టపోయారంటూ కొత్తవాదన తెరపైకి తెచ్చారు. ఈ వాదన ఆధారంగా ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చి కోట్ల విలువైన భూమి మార్కెటు ధరకంటే తక్కువకు కాజేయాలన్న ఆలోచన కనబడుతుందన్న విమర్శలు విన్పిస్తున్నాయి. పారిశ్రామిక భూములను అక్రమణదారులకు విక్రయించేందుకు ప్రభుత్వం ముందుకొస్తే పారిశ్రామిక అవసరాలకు సేకరించిన నగర పరిధిలోని విలువైన భూముల్లో పరిశ్రమలు రాకపోగా అపార్ట్‌మెంట్లు వెలిసే ప్రమాదముంది. ఎపిఐఐసి భూమిని కాజేయ్యాలన్న అలోచన వెనుక రాజకీయ చీకటి ఒప్పందం కుదిరినట్టు చెబుతున్నారు. వడ్లపూడికి చెందిన టిడిపి నాయకుడు అండదండలతోనే ఎమ్మెల్యే పల్లా శ్రీనువాసరావు హోర్డింగ్‌లను పారిశ్రామిక భూముల్లో పెట్టి అక్రమంగా షెడ్లు నిర్మించినట్టు చెబుతున్నారు. నిజానికి వుడా మాస్టర్ ప్లాన్ 2006ప్రకారం దువ్వాడలోని పై సర్వేనెంబర్ పారిశ్రామిక భూములుగా పేర్కొన్నారు. పరిశ్రమలు ఏర్పాటుకోసం కేటాయించిన భూముల్లో నివేశన షెడ్లు ఏ విధంగా నిర్మిస్తారో ఐలా కమిషనర్‌కే తెలియాలి. ఎపిఐఐసి భూములు కావడంతో ఐలా ఇక్కడ నిర్మాణాలకు అనుమతివ్వాల్సి ఉంది. అలాగే అక్రమ నిర్మాణాలను తొలగించాల్సి ఉంది. గతంలో ఇక్కడి అక్రమ నిర్మాణాలను ప్రొక్లయినర్ల సహాయంతో తొలగించారు. మరి ఇప్పుడు అక్రమంగా నిర్మించిన షెడ్లును తొలగించేందుకు మీనమేషాలు ఎందుకు లెక్కిస్తున్నారో అర్థం కావడం లేదు. షెడ్లు నిర్మించినప్పుడు ఫిర్యాదులు వెల్లువెత్తడంతో ఎపిఐఐసి జోనల్ మేనేజర్ సి యతిరాజులు షెడ్లు తొలగించేందుకు అవసరమైన పోలీసు బందోబస్త్ కోరుతూ లేఖలు రాసారు. అలాగే ఆర్ఇసిఎస్/ఎపిఇపిడిసిఎల్‌కు విద్యుత్ సరఫరా చేయరాదని ఒక వేళ చేస్తే నిలిపివేయాలని లేఖలు రాసారు. అంతే కాని షెడ్లును తొలగించలేదు. కాగా, ఎపిఐఐసి భూముల్లో అక్రమణలను క్రమబద్దీకరించేందుకు ప్రయత్నాలు ముమ్మరంగా సాగుతున్నాయి. రాజకీయ ఒత్తిడి కారణంగా దువ్వాడ ఎపిఐఐసి భూ వ్యవహారంలో సమగ్ర దర్యాప్తు జరిపి నివేదిక ఇవ్వాల్సిందిగా జిల్లా కలెక్టర్‌ను ప్రభుత్వం కోరుతూ లేఖరాసింది. కలెక్టర్ ఇచ్చే నివేదికపై భూములు కేటాయించాలా లేఖ ఆక్రమణలు తొలగించాలా అన్న అంశం అధారపడివుంటుందని చెబుతున్నారు. పారిశ్రామిక భూములను సయితం ఆక్రమణ దారులకు మార్కెట్టు ధరకు విక్రయిస్తే దువ్వాడ, చినగంట్యాడ, తుంగ్లాం, ఫకీర్‌తక్యా, జగ్గరాజు పేట ప్రాంతాల్లోని పారిశ్రామిక భూములు సయితం చేజారిపోయే ప్రమాదముంది. పరిశ్రమలకు పనికిరాని భూములు తిరిగి రైతులకు ఇవ్వాలన్న వాదన ఎప్పటినుంచో ఉంది. ఉక్కు భూ నిర్వాసితులు పారిశ్రామిక అవసరాలకు వినియోగించని భూములను తిరిగి ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నారు. భూ సేకరణ ద్వారా పొందిన భూములు పారిశ్రామికావసరాలకు పనికిరాకుంటే రైతాంగానికి తిరిగివ్వాలి గాని, ఆక్రమణదారులకు ఏ విధంగా ఇస్తారన్న వాదన బలంగా విన్పిస్తుంది. ఇలా ఇస్తే ఇది కబ్జాలను ప్రోత్సహించడమే అవుతుందంటున్నారు.

పంచాంగం

శ్రీ హేవళంబి నామ సంవత్సరం, ఉత్తరాయనం, శిశిరరుతువు
ఫాల్గుణ మాసం
శుక్లపక్షం

బ.ద్వాదశి మ. 3:45 వరకు
శ్రవణం 2:55 వరకు
వర్జ్యం రా. 7:15 నుండి 9:00 వరకు
దు.ము. ప.11-35 నుండి 12-33 వరకు
రా.కా. ప. 12-00 నుండి 1-38 వరకు

ఫ్రాన్స్‌తో దోస్తీ

అణు విద్యుత్ ఉత్పత్తిలో ఫ్రాన్స్ ప్రపంచంలోనే గణనీయమైనది. ఈ దేశ ఇంధన అవసరాలలో నలభై శాతం అణు విద్యుత్ ద్వారానేతీరుతుంది. గృహావసరాలకు విద్యుత్‌ను అతి చౌకగా అందించే దేశంగా ఫ్రాన్స్ పేరు తెచ్చుకున్నది. అణు విద్యుత్ కేంద్రాల ఏర్పాటులో ఫ్రాన్స్ అనుభవం, పాటవం కాదనలేనిది. కానీ ఇటీవలి కాలంలో అణు విద్యుత్ కేంద్రాలు ప్రమాదకరమనే స్పృహ పెరిగింది. జర్మనీ వంటి దేశాలు క్రమంగా అణు విద్యుత్‌పై ఆధారపడటాన్ని తగ్గించుకుంటున్నాయి. అందువల్ల భారత్ వంటి వర్ధమాన దేశాలు అణు విద్యుత్‌పై మొగ్గుచూపడం మంచిదా అనే ప్రశ్న తలెత్తుతున్నది. ఫ్రాన్స్ అధ్యక్షుడు ఎమాన్యూల్ మాక్రాన్ నాలుగు రోజుల భారత పర్యటన రెండుదేశాల మధ్య సంబంధాలను మరింత బలోపేతం చేసింది. వ్యాపారవేత్తలు, అధికారులతో కూడిన భారీ పరివారంతో వచ్చిన మాక్రాన్‌కు ప్రధాని మోదీ తన సహజశైలిలో గాఢాలింగనంతో స్వాగ తం పలికినప్పుడే, ఈ మైత్రి ఎంత పటిష్టమైనదో తెలిసిపోయింది. మాక్రాన్ ఈ పర్యటనలో 16 బిలియన్ డాలర్ల మేర 14 ఒప్పందాలు కుదుర్చుకున్నారు. రక్షణరంగం, భద్రత, అణు ఇంధనం మొదలైన భిన్న రంగాల్లో ఈ ఒప్పందాలు కుదిరాయి. బ్రిటన్‌తో ఉన్న చారిత్రక సంబంధాలను మినహాయిస్తే, ఒక పశ్చిమ యూరోపియన్ దేశంతో ఇంత బలమైన అనుబంధం మరే దేశంతో కూడా ఏర్పడి ఉండదు. సాధారణంగా యూరోపియన్ సమాజాలు భారత్‌ను సహజ మిత్రదేశంగా భావిస్తుంటాయి. ఇక్కడి ఉదారవాద ప్రజాస్వామిక వ్యవస్థ, లౌకిక స్వభావం వల్ల సాన్నిహిత్యం పెంచుకోవడం తేలిక. రెండు దేశాల ప్రజల మధ్య సంబంధాలను పెంచాలని ఇరువురు నాయకులు భావిస్తున్నారు. భారతీయ విద్యార్థులు యూరప్‌లో ప్రవేశించదానికి తమ దేశం వచ్చి చదువుకోవలసిందిగా చదువుకోవచ్చని మాక్రాన్ ఈ సందర్భంగా ఆహ్వానించారు. విద్య, శాస్త్ర సాంకేతిక రంగాలు, అంతరిక్షం మొదలైన రంగాల లో విస్తృతంగా సంబంధాలు నెలకొల్పుకోవాలనే భావన రెండు దేశాల్లో ఏర్పడ్డది. యూరోపియన్ యూనియన్ నుంచి బ్రిటన్ వైదొలిగి న తర్వాత, ఈయూను ఫ్రాన్స్- జర్మనీ కూటమి ముందుండి నడిపిస్తున్నాయి. ఈ నేపథ్యంలో ఫ్రాన్స్‌తో వ్యూహాత్మక భాగస్వామ్యానికి భారత్ ప్రాధాన్యమిస్తున్నది. భారత్ చుట్టూరా దేశాల్లో చైనా పాగా వేయడం, హిందు మహాసముద్రంలో పోటాపోటీగా ఉండటం వల్ల భారత్ ఫ్రాన్స్‌తో సైనిక వసతుల ఉపయోగంపై ఒప్పందం కుదుర్చుకున్నది. ఇప్పటికే అమెరికాతో ఉన్న అవగాహనకు అదనంగా ఫ్రాన్స్‌తో కుదుర్చుకున్న ఒప్పందం భద్రతారీత్యా కీలకమైం ది. భారత్, ఫ్రాన్స్ ఒప్పందం ప్రకారం- ఒక దేశ సైనిక వసతులను మరోదేశం ఉపయోగించుకోవ చ్చు. ఇందులో భాగంగా నావికావసతులను యుద్ధ నౌకలు వాడుకోవచ్చు. హిందు మహా సముద్ర ప్రాంతంలో ఫ్రాన్స్‌కు రెండు దీవుల్లో స్థావరాలు ఉన్నాయి. ఇవి భారత్‌కు అందుబాటులోకి వస్తా యి. దీంతోపాటు భారత వసతులు ఫ్రాన్స్‌కు ఉపయోగపడుతయి. ఇటీవల మాల్దీవులలో సంక్షోభం ఏర్పడటం, చైనా తమ నౌకలను అక్కడికి పంపి, భారత్‌కు పరోక్ష హెచ్చరికలు చేయడం గమనార్హం. హిందు మహాసముద్రం మొదలుకొని పసిఫిక్ ప్రాంతం వరకు చైనాకు పోటీగా భారత్‌కు మద్దతు ఇవ్వాలనేది ఫ్రాన్స్ విధానం. మాక్రాన్ పర్యటన సందర్భంగా ఇంధన రంగంలో సహకారం కూడా చర్చకు వచ్చింది. అంతర్జాతీయ సౌరకూటమి వార్షిక సమావేశంలో మాక్రాన్ ప్రసంగించారు. భవిష్యత్తులో సౌరవిద్యుత్ కీలక భూమిక పోషిస్తున్న నేపథ్యంలో భారత్, ఫ్రాన్స్ గతేడాది పలు దేశాలను కలుపుకొని ఈ కూటమి ఏర్పాటుచేశాయి. వాతావరణ మార్పులను అరికట్టాలనే లక్ష్యంతో కుదిరిన ప్యారిస్ ఒడంబడిక నుంచి అమెరికా వైదొలిగిన తర్వాత, పర్యావరణ పరిరక్షణ విషయమై భారత్, ఫ్రాన్స్ ఉమ్మడిగా కృషి చేస్తున్నాయి. ఈ నేపథ్యంలో సౌరకూటమి ఏర్పాటు కీలకమైనది. భూమధ్య రేఖకు కర్కటకరేఖకు మధ్య ఉండి సూర్యతాపం అధికంగా పొందే దేశాల్లో ఒకటైన భారత్ భవిష్యత్తులో సౌర విద్యుత్ ద్వారా లబ్ధి పొందవచ్చు. అందువల్ల ఈ రంగంలో భాగస్వామ్యం భారత్‌కు ఉపయోగపడుతున్నది. సౌర విద్యుత్‌ను మరింత లాభదాయకంగా ఉత్పత్తి చేయడం, నిలువ చేసుకోవడం కోసం మరిన్ని పరిశోధనలకు రెండు దేశాల మధ్య ఒప్పందం కుదిరింది.సౌర విద్యుత్ రంగంలో ఫ్రాన్స్‌తో భాగస్వామ్యం వరకు ఇబ్బంది లేనప్పటికీ, అణు విద్యుత్ కేంద్రం విషయంలోనే వివాదం ఉన్నది. ఫ్రాన్స్ సహకారంతో మహారాష్ట్రలోని జైతాపూర్‌లో నిర్మించతలపెట్టిన అణు విద్యుత్ కేంద్రం ప్రపంచంలోనే పెద్దది అవుతుంది. అణు విద్యుత్ ఉత్పత్తిలో ఫ్రాన్స్ ప్రపంచంలోనే గణనీయమైనది. ఈ దేశ ఇంధన అవసరాలలో నలభై శాతం అణు విద్యుత్ ద్వారానే తీరుతుంది. గృహావసరాలకు విద్యుత్‌ను అతి చౌకగా అందించే దేశంగా ఫ్రాన్స్ పేరు తెచ్చుకున్నది. అణు విద్యుత్ కేంద్రాల ఏర్పాటులో ఫ్రాన్స్ అనుభవం, పాటవం కాదనలేనిది. కానీ ఇటీవలి కాలంలో అణు విద్యుత్ కేంద్రాలు ప్రమాదకరమనే స్పృహ పెరిగింది. జర్మనీ వంటి దేశాలు క్రమంగా అణు విద్యుత్‌పై ఆధారపడటాన్ని తగ్గించుకుంటున్నాయి. అందువల్ల భారత్ వంటి వర్ధమాన దేశాలు అణు విద్యుత్‌పై మొగ్గు చూపడం మంచిదా అనే ప్రశ్న తలెత్తుతున్నది. రాఫెల్ ఒప్పందం విషయంలో అవినీతి చోటు చేసుకుందని మోదీ ప్రభుత్వంపై ప్రతిపక్షాలు ఆరోపణలు చేస్తున్నాయి. ఈ నేపథ్యంలో ఈ ఒప్పందాన్ని పొడిగించడం సబబు కాదు. మొదట అంగీకరించిన 36 రాఫెల్ జెట్స్ పొందిన తర్వాత, తదుపరి దఫా 36 జెట్స్‌కు కూడా భారత్ అంగీకరించిందని, అయితే ఈ విషయం బయటకుచెప్పడం లేదని- మాక్రాన్ మాటలు, మోదీ మౌనాన్ని బట్టి తెలుస్తున్నది. కేంద్రం ఈ విషయంలో పాదర్శకంగా వ్యవహరించడం మంచిది.

నీరవ్ మోడీ కుంభకోణం మూలాలు



ప్రజల డబ్బును దోచుకుని, దేశం నుంచి పారిపోయిన 'నూతన భారతదేశ పారిశ్రామికవేత్తల' పట్టికలో నీరవ్ మోడీ, అతని మామ మెహుల్ ఛోక్సీ తాజాగా చేరారు. దేశంలో రెండవ అతిపెద్ద బ్యాంకైన పంజాబ్ నేషనల్ బ్యాంకు ఎటువంటి తనఖా లేకుండా వీరికి అప్పులిస్తూ పోయింది. సంక్లిష్ట ప్రక్రియగల 'లెటర్స్ ఆఫ్ టేకింగ్' చేసిన పనిఇదే. సడీచప్పుడు లేకుండా నీరవ్ మోడీ దేశం వదలిపోయాడు. ఆ తరువాత అతని మేనమామ అతన్ని అనుసరించాడు.

ఇలా ఉడాయించిన 'పారిశ్రామికవేత్తల' జాబితాలో లలిత్ మోడీ, విజయ్ మాల్యాలు ఉన్నారు. అనేక లక్షణాలు కామన్‌గా వీరందరిలోనూ కనపడతాయి. మొదటిది, వీరందరూ 'ప్రసిద్ధ వ్యక్తులు(సెలబ్రిటీలు)'. ఐపీఎల్ క్రికెట్ పోటీలు జరుగుతున్న రోజుల్లో ప్రముఖ రాజకీయ, బాలివుడ్ నటీనటులతోపాటు లలిత్ మోడీ ఏండ్ల తరబడి లక్షలాది గృహాల టీవీ తెరలపై కనిపించాడు. ఆయన ఐపీఎల్ క్రికెట్ 'సృష్టికర్త'గా ఖ్యాతిగడించాడు. విజయ్ మాల్యా అట్టహాసంగా పార్లమెంటు సభ్యుడుగా ఎన్నికయ్యాడు. ఐపీఎల్ క్రికెట్ పోటీలు జరుగుతున్న కాలంలో తన 'రాయల్ చాలెంజెస్, బెంగుళూరు' జట్టుతోపాటు మాల్యా నిత్యం టీవీల్లో కనపడేవాడు. హాలీవుడ్, బాలీవుడ్ నటీమణుల కంఠమాలలను అలంకరించటానికి వజ్రాలను అందజేసిన నీరవ్ మోడీ దేశంలోనే అత్యున్నత 'పారిశ్రామికవేత్తల' కుటుంబంగా పేరొందిన అంబానీల బంధువు.

రెండవది, వీరందరికీ కేంద్ర ప్రభుత్వాన్ని నడుపుతున్న పాలక పార్టీతో చాలా దగ్గరి సంబంధాలున్నాయి. దేశం నుంచి పారిపోయిన తరువాత కూడా లలిత్ మోడీ సుష్మా స్వరాజ్‌తోనూ, వసుంధరా రాజేతోనూ తన సంబంధాన్ని కొనసాగిస్తున్నాడు. బీజేపీకున్న మిగు లు ఓట్లతో విజయ్ మాల్యా రాజ్యసభకు ఎన్నికయ్యాడు. మెహుల్ చోక్సీని నరేంద్ర మోడీ 'మెహుల్ భాయ్' అని పిలవటమే కాకుండా దావోస్‌లో జరిగిన పారిశ్రామికవేత్తల సదస్సులో నీరవ్ మోడీ దేశం నుంచి పారిపోయిన తరువాత కూడా మోడీతో భారత పారిశ్రామిక వేత్తలతోపాటు ఫోటో దిగాడు. ఫొటో తీస్తుండగా నీరవ్ మోడీ మధ్యలో దూరాడనే ప్రభుత్వ వాదన అర్థరహితమని వేరే చెప్పనవసరం లేదనుకుంటా.


నిజానికి వీళ్ళు 'ప్రభుత్వ సహాయంతోనే దేశం నుంచి పారిపోయారు' అనే వాస్తవంతో పాలక వర్గానికి వీరు ఎంత ప్రీతిపాత్రులో తెలుస్తుంది. 9వేలకోట్లు దిగమింగిన విజయ్ మాల్యాపై 2015 అక్టోబరు15వ తేదీన జారీ అయిన 'లుక్ ఔట్ నోటీసు' స్థాయిని నవం బరు 25వ తేదీన దిగజార్చి 2016, మార్చి1వ తేదీన దేశం నుంచి పారిపోయేందుకు అవకాశం కల్పిం చారు. పంజాబ్ నేషనల్ బ్యాంకును 11,400కోట్లకు ముంచిన నీరవ్ మోడీపై 2016 జులైలోనే సమాచారం అందించినప్పటికీ ఎటవంటి చర్యలూ తీసుకోలేదు. మూడవది, వీరిలో ప్రతి ఒక్కరూ తాము చేసిన పనికి ఏమాత్రం చింతించటం లేదు. తనే సమిధనయ్యానని నటిస్తూ నీరవ్ మోడీ ప్రపంచమంతా తిరుగుతున్నాడు. లండన్‌లోని భారత రాయబార కార్యాలయంలో జరి గిన ఒక కార్యక్రమానికి హాజరయ్యే ధైర్యాన్ని విజయ్ మాల్యా చేశాడు. పంజాబ్ నేషనల్ బ్యాంకు తొందర పాటు చర్యవల్ల మీడియా తన విషయం గురించి చిలువలుపలువలతో రాయటం కారణంగా తాను దివాళా తీయవలసి వచ్చిందని నీరవ్ మోడీ ఒక లేఖ రాశాడు. అయితే మీడియాకు ఈ విషయం గురించి ఏమీ తెలియకముందే ఆయన జనవరి1వ తేదీన దేశం విడిచి పారిపోయిన విషయం అందరికీ తెలిసిందే.

ఇదిలావుంటే పెట్టుబడిదారుల సంఘం అసోచామ్ బ్యాంకులలో జరిగిన ఈ లూటీని ఉదహరిస్తూ ప్రభుత్వ రంగ బ్యాంకులను ప్రయివేటీకరించాలనే డిమాండ్‌ను ముందుకు తెచ్చింది! అంటే ఏ వర్గమైతే బ్యాంకులను లూటీ చేసిందో అదే వర్గానికి బ్యాంకులపై పెత్తనాన్ని ఇవ్వమని అనటంతో ఇలా డిమాండ్ చేయటం సమానమౌతుంది. ఒక నీరవ్ మోడీ పంజాబ్ నేషనల్ బ్యాంకును లూటీచేసి చిద్విలాసంగా న్యూయా ర్క్ నగరంలో కూర్చుంటాడు. సరిగ్గా ఈ లూటీనే కారణంగా చూపి పంజాబ్ నేషనల్ బ్యాంకును అంబా నీలాంటి అతని బంధువుకు అప్పజెప్పాలనే డిమాండ్ ముందుకు వస్తుంది! లేక అంతకంటే ఘోరంగా అదే నీరవ్ మోడీ బినామీ కంపెనీ అదే పంజాబ్ నేషనల్ బ్యాంకును అదే బ్యాంకును లూటీ చేసిన డబ్బుతో కొంటుంది! అయితే అసోచామ్ అలాంటి పనికిమాలిన డిమాండ్లను ముందుకు తెస్తుందని ఊహించగలం. కానీ బ్యాంకులలో జరిగే అవకతవకలపై పర్యవేక్షణ పెరగటం కోసం ప్రభుత్వ రంగ బ్యాంకులలో ప్రయివేటు వాటా పెరగాలని ప్రభుత్వ ప్రధాన ఆర్థిక సలహాదారు అరవింద్ సుబ్రమణ్యం కోరుతున్నారు. ఆయన అభిప్రాయాలు ప్రభుత్వానివి అయితే ఆశ్చర్యం. ఒకవేళ అవి తనవే అయితే ఒక బాధ్యతాయుత పదవి లోవున్న అధికారి అలా బహిరంగంగా వాటిని వ్యక్తం చేయటం ఆశ్చర్యాన్ని కలిగిస్తుంది. అయితే ఆయన దృక్పథంలో రెండు స్పష్టమైన లోపాలున్నాయి. మొద టిది, బ్యాంకులో ప్రయోజనాలు ఉన్నవారు అప్రమ త్తంగా ఉన్నంతమాత్రాన బ్యాంకులలో అవకతవకలు ఆగవు. ఈ విషయాన్ని బేరింగ్స్ బ్యాంక్ ఉదంతం నిరూపించింది. బ్రిటన్‌లో అత్యంత ప్రాచీనమైన ఈ బ్యాంకు ఉద్యోగిగావున్న నిక్ లీసన్ బ్యాంకు డబ్బును చట్టా వ్యాపారంలోపెట్టి బ్యాంకును దివాళా తీయించాడు. పంజాబ్ నేషనల్ బ్యాంకు ఉదంతంలో ఎల్ఓయూలకు చాలా తక్కువ ఆయుప్రమాణం ఉన్నది. ఈ కుంభకోణం బయటపడకముందు అనేక ఎల్ఓయూలను జారీచేయటమో లేక ఆడిట్‌ను తప్పించుకోవటానికి తాజాగా ఎల్ఓయూలను జారీచేయటమో జరిగింది. కాబట్టి వాటాదారులు దీనిని అడ్డుకోవటం సాధ్యపడదు. అయితే నయా వుదారవాద ప్రవేశంతో ఈ అదుపు తప్పింది. స్వంతంగా లాభం పొందాలనే కాంక్ష సాధారణీకరిం పబడింది. ఇది సంస్థాగత వైఫల్యాలలో ప్రతిబింబిస్తున్నది. కాబట్టి నీరవ్ మోడీ ఉదంతాన్ని 'నిజమైన పెట్టుబడిదారీ వ్యవస్థ'ను 'ఆశ్రిత పెట్టుబడిదారీ వ్యవస్థ' స్థానభ్రంశం చేయటంగా చూడరాదు. దీని ద్వారా 'నిజమైన పెట్టుబడిదారీ వ్యవస్థ' తనకుతానుగా మౌలికంగా పనికిమాలినదని బహిరంగంగా ప్రకటించటంగా మనం అర్థం చేసుకోవాలి.

ఇంతకుముందు సూచించినట్టుగా సంస్థాగత ప్రతిబంధకాలు ఈ క్షీణతను కొంతవరకు అరికట్ట గలుగుతాయి. అయితే అచిరకాలంలో ఈ ప్రతిబంధకాల అడ్డును కూడా తొలగించటం జరుగుతుంది. ప్రయివేటు లాభాపేక్షపై ఆధారపడిన వ్యవస్థ మౌలికంగా పనికిమాలినదనే విషయం అలా మరోసారి బహిర్గతమౌతుంది.

- ప్రభాత్ పట్నాయక్
అనువాదం: నెల్లూరు నరసింహారావు,

బుద్ధుడు సందేశాలు



ద్వేషాన్ని కొనసాగించకూడదు

అప్పుడు దీర్ఘాయువు ఎడమ చేత్తో రాజు తల పట్టుకొని, కుడి చేత్తో కత్తిదూసి ఇలా అన్నాడు. "నేనే దీర్ఘాయువును. నువ్వు ఎవరి రాజ్యాన్ని అపహరించి, భార్యా సమేతంగా ఎవరిని క్రూరంగా వధించావో ఆ దీర్ఘతి కుమారుడిని. మనుష్యులు తమకు జరిగిన అన్యాయాల వలన కలిగిన ద్వేషాన్ని మరచి పోగలిగినంత తేలికగా తమ తప్పిదాలను, ద్వేషాలను వదిలి పెట్టరు. అందువలన నీవు నాపై దయజూపి వదులుతావని నేనను కోవడం లేదు. ఇప్పుడు నాకు ప్రతీకారం తీర్చుకొనే అవకాశం లభించింది." దీర్ఘాయువు చేతిలో చిక్కిన బ్రహ్మదత్తుడు చేతులెత్తి ప్రార్థిస్తూ, "నాకు ప్రాణభిక్ష పెట్టు. దీర్ఘాయువా, నన్ను చంపకు. నీకు ఎల్లప్పుడూ కృతజ్ఞుడినై ఉంటాను", అని వేడుకొన్నాడు. దీర్ఘాయువు పగ, ద్వేషం ఏమీ లేకుండా, "రాజా! నీకు ప్రాణభిక్ష ఎలా పెట్టను? నిన్ను వదిలివేస్తే నన్ను చంపవూ? నిన్ను చంపాలని నాకు లేదు. అందువలన నీవే నాకు ప్రాణభిక్ష పెట్టాలి", అని అన్నాడు. అప్పుడు రాజు, "అయితే సరే, నీవు నాకు ప్రాణభిక్ష పెట్టు, నేను నీకు ప్రాణభిక్ష పెడతాను," అని సమాధానమిచ్చాడు. ఆ విధంగా బ్రహ్మదత్తుడు, దీర్ఘాయువు రాజీపడి ఒకరికొకరు ప్రాణభిక్ష పెట్టుకొన్నారు. అపకారం చేయబోమని చేతులు కలిపి ఇద్దరూ ప్రమాణం చేశారు.

తర్వాత బ్రహ్మదత్తుడు దీర్ఘాయువును ఇలా అడిగాడు. "మీ తండ్రి మరణించే ముందు నీకు చెప్పిన మాటలకు అర్థం ఏమిటి? దూరదృష్టి వద్దు, హ్రస్వదృష్టి వద్దు, ద్వేషంచేత ద్వేషం చల్లారదు. ద్వేషం యొక్క అభావమే ద్వేషాన్ని శమింపజేస్తుంది, అనడంలో ఆయన ఉద్దేశ్యం ఏమై ఉంటుంది?" దీర్ఘాయువు రాజుకు ఇలా సమాధానం చెప్పాడు.

"మా తండ్రి దూరదృష్టి వద్దు అన్నాడంటే దాని అర్థం ద్వేషాన్ని అతిగా దూరం తీసుకొని పోవద్దని. అలాగే హ్రస్వదృష్టి వద్దంటే, తొందరపడి స్నేహితులతో కలహించవద్దని. ద్వేషం ద్వేషంచేత చల్లారదని, ద్వేషం లేకపోవడమే దాన్ని తగ్గిస్తుందని చెప్పిన మాటల వెనుకనున్న భావం ఇది: రాజా! నీవు నా తల్లిని, తండ్రిని చంపావు. అందుకని నేను నీ ప్రాణం తీస్తే, నీ పక్షాన మరొకరు నా ప్రాణం తీయక మానరు. అప్పుడు మా వాళ్ళ ఊరుకుంటారా? వాళ్ళు ప్రతీకారం తీర్చుకొంటారు. ఆ విధంగా ద్వేషం వలన ద్వేషం చల్లారదు.

దిన ఫలాలు

బుధవారం -14-3-2018

మేషం: చేపట్టిన పనులలో ఆటంకాలు ఎదురైనా అధిగమించి ముందుకు సాగుతారు. వివాదాలకు దూరంగా ఉండ టం ఉత్తమం. బంధువుల నుంచి కీలక సమాచారం అందుకుంటారు.

వృషభం: సన్నిహితుల నుంచి ధనలాభం పొందుతారు. ముఖ్యమైన వ్యవహారాలలో పురోగతి సాధిస్తారు. విలువైన వస్తువులు, వస్త్రాలను పొందుతారు.

మిథునం: ఉద్యోగ, వివాహ ప్రయత్నాలు కలిసివస్తాయి. సంఘంలో మీ మాటకు విలువ పెరుగుతుంది. చేపట్టిన పనులలో విజయం సాధిస్తారు. వృత్తి, వ్యాపారాలలో ప్రోత్సాహం

కర్కాటకం: దీర్ఘకాలిక రుణాలు తీరుస్తారు. గృహనిర్మాణ ఆలోచనలు సాగిస్తారు. బాధ్యతలు పెరిగినా సమర్థవంతంగా నిర్వహిస్తారు. వృత్తి, వ్యాపారాలు అనుకూలంగా ఉంటాయి.

సింహం: ఆర్థికలావాదేవీలు అంతంతమాత్రంగా ఉన్నా అవసరాలకు డబ్బు అందుతుంది. దూరప్రాంతాల నుంచి కీలక సమాచారం అందుకుంటారు. ప్రయాణాలు లాభిస్తాయి.

కన్య: దూరప్రాంతాల నుంచి కీలక సమాచారం అందుకుంటారు. మిత్రులతో కలిసి విందువినోదాలు, శుభకార్యాలలో పాల్గొంటారు. చేపట్టిన పనులు సకాలంలో పూర్తిచేస్తారు.

తుల: బంధువుల నుంచి ఆహ్వానాలు ఆశ్చర్యపరుస్తాయి. ఇంటాబయటా అనుకూలంగా ఉంటుంది. సంఘంలో ఆదరణ లభిస్తుంది. ఆస్తి వ్యవహారాలు కొలిక్కివస్తాయి.

వృశ్చికం: ఆర్థికపరిస్థితి అంతంతమాత్రంగా ఉన్నా సన్నిహితుల నుంచి సహాయం అందుకుంటారు. వివాదాలకు దూరంగా ఉండటం ఉత్తమం. గృహనిర్మాణ ఆలోచనలు సాగిస్తారు.

ధనస్సు: చేపట్టిన పనులలో జాప్యం జరిగినా చివరికి పూర్తిచేస్తారు. ఆకస్మిక ప్రయాణాలు లాభిస్తాయి. అనారోగ్య సమస్యలు ఎదురైనా అధిగమించి ముందుకు సాగుతారు.

మకరం: కుటుంబంలో శుభాకార్యాల ప్రస్తావన ఉంటుంది. ఆర్థికాభివృద్ధి సాధిస్తారు. కీలక నిర్ణయాలలో జీవితభాగ స్వామి సలహా తీసుకుంటారు. స్థిరాస్తి, గృహయోగాలు ఉన్నాయి.

కుంభం: వివాదాలకు దూరంగా ఉండాలి. భావోద్వేగాలను అదుపులో ఉంచుకోవాలి. ఆర్థికలావాదేవీలు స్వల్ప లాభాలతో ముగుస్తాయి. అరుదైన అవకాశాలు పొందుతారు.

మీనం: నూతన పరిచయాలు పెరుగుతాయి. ఆస్తి వివాదాలు తీరి లబ్దిపొందుతారు. చిన్ననాటి మిత్రులతో కలిసి ఆనం దంగా గడుపుతారు. కుటుంబంలో శుభకార్యాల ప్రస్తావన ఉంటుంది.

ఆరోగ్యం



చర్మానికి చల్లని పూత

ఎండలు ఇప్పుడిప్పుడే పెరుగుతున్నాయి. ఆ వేడికి చర్మం కమిలిపోవడం సహజం. ఇలాంటి సమయంలో చర్మానికి వేసుకునే పూతలు కూడా చల్ల చల్లగా ఉంటేనే బాగుంటుంది. ఆలస్యం ఎందుకు కుదిరినప్పుడల్లా చందనంతో రకరకాల పూతలు ప్రయత్నించేద్దాం.

- మూడు చెంచాల చందనంపొడిలో తగినంత గులాబీనీరు కలిపి ముఖానికి పట్టించాలి. 15 నిమిషాల తరువాత చల్లని నీటితో శుభ్రం చేసుకుంటే చర్మం మృదువుగా మారుతుంది. వారంలో రెండు లేదా మూడు సార్లు ఇలా చేస్తే ఎండవేడి నుంచి ముఖచర్మం పొడారిపోకుండా ఉంటుంది. ఈ పూత కంటికింద నల్లని వలయాల్ని కూడా పోగొడుతుంది.

జ రెండు చెంచాల చందనంపొడీ, రెండు చెంచాల పసుపు, సరిపడా గోరువెచ్చని నీరు తీసుకుని అన్నింటినీ కలిపి ముద్దలా చేయాలి. దీన్ని ముఖానికి పట్టించి 20 నిమిషాల తరువాత చల్లని నీటితో కడిగేసుకుంటే ముఖంపై నల్లని మచ్చలు తగ్గుముఖం పడతాయి.

- రెండు చెంచాల చొప్పున చందనంపొడీ, ముల్తానీమట్టీ, తగినంత గులాబీనీరు తీసుకుని అన్నింటినీ కలపాలి. దీన్ని ముఖానికి పట్టించి, 20 నిమిషాల తరువాత చల్లనినీటితో కడిగేయాలి. వారానికి రెండు లేదా మూడు సార్లు ఇలా చేస్తే పొడి చర్మం తాజాగా మారుతుంది.

- ఎండలో బయటకు వెళ్లి వచ్చిన తరువాత వాతావరణంలోని వేడి వల్ల చర్మం నల్లగా మారుతుంది. దాన్ని పోగొట్టాలంటే నాలుగు చెంచాల చందనంపొడిలో సగం నిమ్మచెక్క రసాన్ని కలిపి ముద్దలా చేసుకుని ముఖం, మెడకూ రాసుకోవాలి. పావుగంటయ్యాక చల్లని నీటితో శుభ్రం చేసుకుంటే చాలు. నలుపుగా మారిన చర్మం తిరిగి పూర్వపు స్థితికి మారుతుంది. వారంలో రెండు సార్లు ఇలా చేస్తే మంచిది.

చరిత్రలో మార్చి 14



1664 : సిక్కుల ఎనిమిదవ గురువు గురు హర్‌కిషన్ మరణం.
1879 : ప్రఖ్యాత భౌతికశాస్త్రవేత్త, నోబెల్ బహుమతి గ్రహీత ఆల్బర్ట్ ఐన్‌స్టీన్ జననం. (చిత్రంలో)
1883 : ప్రఖ్యాత తత్వవేత్త, రాజకీయ-ఆర్థికవేత్త మరియు విప్లవ కారుడు కారల్ మార్క్స్ మరణించాడు.
1888 : అత్యధిక సర్క్యులేషన్ కల మలయాళ వార్తాపత్రిక మలయాళ మనోరమ ప్రారంభం.
1917 : స్వరబ్రహ్మగా పేరొందిన ప్రఖ్యాత స్వరకర్త కె.వి. మహదేవన్ జననం.
1931 : భారతదేశములో తొలి టాకీ చిత్రము ఆలం ఆరా ముంబైలో విడుదల.

మహాదేవన్ 1917లో మార్చి 14న తమిళనాడులోని నాగర్‌కోయిల్‌లో లక్ష్మీ అమ్మాళ్, వెంకటాచలం అయ్యర్ (భాగవతార్) లకు జన్మించాడు. తమిళ అయ్యర్ కుటుంబానికి చెందిన మహాదేవన్ తండ్రి వెంకటాచలం భాగవతార్ గోటు వాద్యంలో నిష్ణాతుడు. వాళ్ల కుటుంబమంతా సంగీతమయమే. మహాదేవన్ తాతగారు తిరువాన్కూరు సంస్థానంలో సంగీత విద్వాంసునిగా పని చేసేవారు. నాలుగేళ్ల ప్రాయంలోనే చిన్నారి మహాదేవన్ నాదస్వర వాద్యానికి ఆకర్షితుడై నాదస్వర విద్వాన్ రాజరత్నం పిళ్లై దగ్గర సిష్యరికం చేశాడు. అలాగే బూదంపాడి అరుణాచల కవిరాయర్ వద్ద శాస్త్రీయ సంగీతం నేర్చుకొని కొన్ని కచ్చేరీల్లో పాల్గొన్నాడు. ఏడవ తరగతి వరకు మాత్రమే చదివాడు. ఆ తరువాత కొన్ని నాటకాలలో నటించాడు. సినిమాలో చేరాలని ఆశతో టి.వి.చారి గారి సహాయంతో మద్రాసులో అడుగు పెట్టాడు. "తిరుమంగై ఆళ్వార్" అనే తమిళ సినిమాలో జూని యర్ ఆర్టిస్ట్‌గా నటించే అవకా శం లభించింది. మహాదేవన్ మిత్రుడైన కొళత్తుమణి నువ్వు సంగీత దర్శకత్వ శాఖలో ప్రవేశిస్తే త్వరగా రాణిస్తావ్ అని సలహా యిచ్చాడు. దానితో కొళుమణికి అప్పటి సంగీత దర్శకుడైన ఎస్.వి.వెంకట్రామన్తో మంచి పరిచయం ఉంది. ఆయన దగ్గర సహాయకునిగా చేరాడు. అప్పటికే అక్కడ సహాయకునిగా పనిచేస్తున్న టి.ఎ.కల్యాణంతో మంచి పరిచయం ఏర్పడింది. కల్యాణం దగ్గరే సినిమా సంగీతంలోని పట్లు, మెళకువలు నేర్చుకున్నాడు. 1942 వ సంవత్సరంలో "మనోన్మణి" అనే తమిళ సినిమాలో "మోహనాంగ వదనీ" అనే పాటకు సంగీతం సమకూర్చే అవకాశం లభించింది. ఎం.ఎస్ విశ్వనాథన్ సమకాలీకుడైన మహాదేవన్ 1942లో ఆనందన్ అనే తమిళ సినిమాతో చిత్రరంగములో అడుగుపెట్టారు ఆ తరువాత "దేవదాసి" అనే సినిమాకు సంగీతం సమకూర్చారు.

శ్రీవేంకటేశ్వర వైభవము

ముక్కోటి ఏకాదశి ఉత్సవము

సకల జగన్నియస్తయై (తిరుమల) సప్తగిరుల యందు అర్చావతారమున వేంచేసియున్న శ్రీవేంకటేశ్వర స్వామివారికి ధనుర్మాసమున శుద్ధైకాదశి యందు ముక్కోటి ఏకాదశీ ఉత్సవము జరుగును.

ఈ దినమున శ్రీస్వామివారికి ప్రాత:కాలారాధనము పూర్తిగా అయిన పిమ్మట కల్యాణమండపమునందు శ్రీమలయప్పస్వామివారు వజ్రకవచాది విశేష తిరువాభరణములు సమర్పించబడి సువర్ణతీరుచ్చియందు ఉత్తరాభిముఖముగా వేంచేయుదురు. పిమ్మట ముక్కోటి ఏకాదశి ఆస్థానమున జరుగును. శ్రీవారికి ఆరాధనము జరుగును. తళియల నివేదనము అయి స్థాన బహుమాన పూర్వకముగా గోష్ఠికి ప్రసాద వినియోగము జరుగును. పిమ్మట శ్రీవారు సమస్తపరివారములతో మంగళవాద్యములతో తిరువీథులలో ఉత్సవము జరిగి కల్యాణమండపమునకు వేంచేయుదురు. ఈ దినమున అరుణోదయమునకే వైకుంఠద్వారము తెరుపబడును.

పుష్కరిణీతీర్థముక్కోటి ఉత్సవము

అనాలోచిత విశేషాశేషలోకశరణ్యుడై ఈ శేషాచలమునందు (తిరుమలయందు) అర్చావతారమున వేంచేసియున్న శ్రీవేంకటేశ్వర స్వామివారి దివ్యాలయమునకు ఈశాన్య భాగమున స్వామి పుష్కరిణీయను పుణ్యతీర్థరాజ ము కలదు. ప్రతి సంవత్సరము దనుర్మాసమున శుక్ల పక్షద్వాదశి దినమునందు అరుణోదయ సమయమున భువ నత్రయమందును ప్రసిద్ధమైన మూడుకోట్లయేబది లక్షల పుణ్యతీర్థములన్నియు వత్సరమంతయు తమయందు పాపాత్ములు స్నానము చేయుటచేత తమకు సంక్రమించిన పాపజాలము నంతయు తొలగించుకొనుటకుగాను ఈ స్వామి పుష్కరిణియందు సాన్నిధ్యమును చేయగలవు. పాపవిముక్తిని బడయగలవు గనుక ఆ దినమున అరుణోదయకాలమున శ్రీస్వామిపుష్కరిణీయందు పాపవిముక్తికై స్నానము చేసిన మాత్రమున మానవులకు మూడుకోట్ల యేబది లక్షల పుణ్యతీర్థ స్నానఫలములభించును. మరియు ఆ దినమున శ్రీ స్వామి పుష్కరిణియందు స్నానము చేసి దాన, జప, హోమములు జరిపిన మానవులకు, మేరుశృంగాగ్రమునందును కైలాసమునందును, మందరపర్వతమునందును, పాతాళమునందును, ద్వీపాన్తరముల యందును యెన్ని పుణ్యతీర్థములు కలవో అన్ని పుణ్యతీర్థములస్నానమాచరించి, షోడశ మహాదానములు జపములు హోమములుచేసిన మానవులకు యెంత పుణ్యములభించునో అంతపుణ్యము లభించగలదు. అన్ని తీర్థములకు స్వామిని యగుటచే, నీ తీర్థము నకు స్వామిపుష్కరిణీయను నామధ్యేయము లభించినది. ఈ పుణ్యదినమున శ్రీస్వామిపుష్కరిణీలో స్నానమాచరించి ఆశ్రిత వాత్సల్యజలధి యగు కామితార్థసిద్ధియెగాక, చరమ పురుషార్థము కరతలగతమని వామన పురాణము చెప్పుచున్నది.



పార్వేట ఉత్సవము

జగన్నియమనలీలారసికుడై (తిరుమల) శ్రీశేషశైలము నందు అర్చావతారములో వేంచేసియున్న శ్రీవేంకటేశ్వ రస్వామి వారికి పార్వేటు ఉత్సవము మకరసంక్రమణము నకు పరదినమునందు జరుగును. ఆ దినమున శ్రీస్వామివారికి ప్రాత:కాలారాధనము మాధ్యాహ్నికారాధన పూర్తి అయిన తరువాత శ్రీమలయప్పస్వామివారు వెండి తిరుచ్చిలో వేంచేయుదురు. శ్రీకృష్ణస్వామివారు, మరియొక తిరుచ్చిలోను వేంచేయు దురు. వెంటనే ప్రదక్షిణము లేకనే పార్వేట మండపమునకు వెళ్ళి, ఆ మండపమునందు పుణ్యాహము జరిగిన పిమ్మట మంచెలో వేంచేయుదురు. శ్రీస్వామివారికి ఆరాధనము నివేదనము జరిగి హారతులు అయిన పిమ్మట ఉభయదార్లకు తాళ్ళపాకంవారికి, మఠంవారికి మర్యాదలు జరిగి స్థాన బహుమాన పూర్వకముగా గోష్ఠికి వినియోగము జరుగును. తరువాత శ్రీమలయప్ప స్వామివారు శ్రీకష్ణస్వామి వారు మండపము వదలి ప్రాంగణమునకు వచ్చెదరు. శ్రీకృష్ణస్వామివారిని మాత్రము సన్నిధి గొల్లపూజ చేసిన చోటుకు వేంచేపుచేసి పాలువెన్న ఆరగింపు అయి హారతి జరిగిన పిమ్మట శ్రీమలయప్పస్వామివారికి సన్నిధికి వెళ్ళెదరు. తరువాత ఆ గొల్ల సమర్పించిన పాలు వెన్న శ్రీమలయప్పస్వామివారికి నివేదనను హారతిఅయి గొల్లకు బహుమానము జరుగును. తరువాత శ్రీమలయప్ప స్వామివారు ముందునకు కొంత దూరము పరుగెత్తి వారి తరపున అర్చకులు బాణమువేసిన పిమ్మట వెనుకకు వచ్చెదరు. ఇట్లు మూడుసార్లు జరుగును.

సంచలన వార్తాపత్రిక
లీడర్ అనకాపల్లి
విశాఖపట్నం
బుధవారం 14-3-2018

సంతాన సాఫల్య కేంద్రం ప్రారంభం



గాజువాక, న్యూస్‌లీడర్: పాత గాజువాక మెహర్‌నగర్ 80 అడుగుల రోడ్డులో వైజాగ్ ఐవీఎఫ్‌సెంటర్ (సంతాన సాఫల్య కేంద్రం) సోమవారం ప్రారంభమైంది. కేంద్ర నిర్వాహకులు డాక్టర్ బి శిరీషారాణి అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో వైద్యులు కె సుబ్బరాజు, కేవీ సత్యవతి, ఎంబీ సుజాత, కె విద్యుల్లతలు కేంద్ర ప్రారంభించి మాట్లాడారు. సంతానలేమితో బాధపడే వారి సంఖ్య రోజురోజుకూ పెరుగుతోందని, గాజువాకలో తొలిసారిగా దీన్ని ఏర్పాటు చేయడం అభినంద నీయమన్నారు. పలువురు వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

పదో తరగతి పరీక్షలకు ఏర్పాట్లు పూర్తి

పట్టణ, రూరల్ ప్రాంతం నుంచి 2వేల మంది విద్యార్థులు హాజరు -12 పరీక్షా కేంద్రాలు ఏర్పాటు



అనకాపల్లి టౌన్, న్యూస్‌లీడర్: పదవ తరగతి పరీక్షాలకు అన్ని ఏర్పాట్లు పూర్తిచేసినట్లు మండల విద్యాశాఖాధికారి డి.దివాకర్ తెలిపారు. ఈ నెల 15 నుంచి పరీక్షలు ప్రారంభమవుతున్నాయన్నారు. ఈ ఏడాది పరీక్షలకు పట్టణం, మండలంలోగల వివిధ పాఠశాలల నుంచి సుమారు 2వేల మంది విద్యార్థినీ, విద్యార్థులు హాజరవుతున్నట్లు తెలిపారు. అలాగే పరీక్షలకు సంబంధించి మొత్తం 12 కేంద్రాలను ఏర్పాటు చేశామన్నారు. గాంధీనగరం మున్సిపల్ హైస్కూల్, సంయుక్త హైస్కూల్, మున్సిపల్ టౌన్ గర్ల్స్ హైస్కూల్, గవరపాలెం మున్సిపల్ చిన్న హైస్కూల్, డీఏవీ స్కూల్, ప్రశాంతినికేతన్, జెఎంజే స్కూల్, ఏఎంఏఎ హైస్కూల్, కూండ్రం, తుమ్మపాలలో రెండు, కొప్పాక హైస్కూల్స్‌లో పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేశామన్నారు. అలాగే ఉదయం 9-30 గంటల నుంచి మధ్యాహ్నం 12-15 గంటల వరకు పరీక్ష జరుగుతుందన్నారు. పరీక్షలకు హాజరయ్యే విద్యార్థులు తమకు కేటాయించిన కేంద్రానికి ఉదయం 9 గంటలకల్లా హాజరుకావాల్సి ఉంటుందన్నారు. అదే విధంగా అన్ని పరీక్ష కేంద్రాలలో విద్యార్థులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా తగిన ఏర్పాట్లు చేశామన్నారు. అలాగే ప్రతీ కేంద్రంవద్ద పోలీసు బందోబస్తు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. విద్యార్థులు పరీక్షలు ప్రశాంతంగా రాయాలని దివాకర్ విజ్ఞప్తి చేశారు.


ప్రొ కబడ్డీ స్త్రీ, పురుషుల సెలక్షన్ ట్రయల్స్

అనకాపల్లి టౌన్, న్యూస్‌లీడర్: ప్రొ కబడ్డీ పోటీలకు సంబంధించి స్త్రీ, పురుషుల సెలక్షన్ ట్రయల్స్ ఈ నెల 14, 15 తేదీలలో నిర్వహిస్తున్నట్లు విశాఖజిల్లా కబడ్డీ అసోషియేషన్ ప్రధాన కార్యదర్శి వి.శ్రీనివాసరావు తెలిపారు. విశాఖపట్నం స్వర్ణభారతి స్టేడియంలో ఈ సెలక్షన్స్ జరుగుతాయన్నారు. ఈ సెలక్షన్స్‌కు హాజరయ్యేవారి వయస్సు 18 నుంచి 22 ఏళ్లలోపు ఉండాలన్నారు. అలాగే సెలక్షన్స్ వచ్చేవారు తమ ఆధార్‌కార్డు, పాస్‌పోర్టు, రేషన్‌కార్డు, మూడు పాస్‌పోర్టు సైజు ఫొటోలు తీసుకొని ఉదయం 8 గంటలకల్లా స్టేడియంకు హాజరుకాలని కోరారు. అలాగే స్పోర్ట్సు కిట్‌కూడా తీసుకురావాలన్నారు. ఈ సెలక్షన్స్‌లో 14వ తేదీన విశాఖపట్నం, శ్రీకాకుళం, విజయనగరం, ఈస్ట్, వెస్ట్ గోదావరి జిల్లాలు, కృష్ణా జిల్లాల జట్లుకు, 15వ తేదీన గుంటూరు, ప్రకాశం, నెల్లూరు, చిత్తూరు, కడప, కర్నూలు, అనంతపురం జిల్లాలకు చెందిన వారికి సెలక్షన్స్ ఉంటాయన్నారు. అలాగే ఈ సెలక్షన్స్‌కి జిల్లాలోని పీఈటీలు, పీఈడీలు ఆసక్తిగల క్రీడాకారులు పాల్గొనవచ్చున్నారు. మరిన్ని వివరాలకు 7680005666 ఫోన్ నెంబర్‌లో సంప్రదించవచ్చని శ్రీనివాసరావు తెలిపారు.

రైలు కిందపడి ఒకరు మృతి



మృతుడు శ్రీనివాస్



సూసైడ్ నోటు

అనకాపల్లి రూరల్, న్యూస్‌లీడర్: రైలు కిందపడి ఒక వ్యక్తి మృతి చెందాడు. వివరాలిలా ఉన్నాయి. శ్రీనివాస్ అనే వ్యక్తి అనకాపల్లి సమీపంలోని విజయరామరాజు అండర్ బ్రిడ్జి సమీపంలో సోమవారం రాత్రి రైలు కింద పడి మృతి చెందాడు. అయితే శ్రీనివాస్ చేతిలో ఒక సూసైడ్ నోటుకూడా ఉంది. ఆ నోట్‌లో ఎస్‌కోటకు చెందిన ఒక పిచ్చిదాన్ని తనకిచ్చి పెళ్లి చేశారని, ఈ విషయం అందరికీ తెలిసికూడా నాకు అన్యాయం చేశారని దీనిని తట్టుకోలేకే ఆత్మహత్య చేసుకుంటున్నట్లు సూసైట్ నోట్‌లో శ్రీనివాస్ పేర్కొన్నారు. మృతుడు శ్రీనివాస్‌కు సుమారు 40ఏళ్ల వయస్సు ఉంటుందని. అయితే శ్రీనివాస్ ఎక్కడివారో మాత్రం తెలియరాలేదు. ఈ మేరకు జీఆర్‌పీఎఫ్ ఎస్‌ఐ టి.కామేశ్వరావు కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు. అలాగే మృతదేహాన్ని విశాఖ కేజీహెచ్‌కు తరలించినట్లు తెలిపారు.

పదవతరగతి విద్యార్థులకు
పరీక్షా సామాగ్రి పంపిణీ



ఎన్ఏడి, న్యూస్‌లీడర్: పదవ తరగతి పరీక్షలకు హాజరు కానున్న విద్యార్థులు ఒత్తిడి లేకుండా పరీక్షలు రాస్తే విజయం సాధించవచ్చని వానపల్లి రవికుమార్ అన్నారు. సెయింట్ ఆంథోనీ పాఠశాలలో మంగళవారం పదవ తరగతి విద్యార్థులకు వీడ్కోలు సభ నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ కార్పొరేటర్ వానపల్లి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఇదే పాఠశాలలో పదవ తరగతి వరకు చదువుకొని ఈ స్థాయిలో ఉన్నానని అన్నారు. కష్టపడి చదివి ఉన్నత స్థాయికి విద్యార్థులు చేరుకోవాలని పేర్కొన్నారు. విద్యార్థులకు పరీక్షా సామాగ్రి అందజేశారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు ప్రకాష్, సహాయ ప్రధానోపాధ్యాయులు జూలియన్, సూర్యారావులు విద్యార్థులకు సూచనలు ఇచ్చారు. అనంతరం విద్యార్థులు ఉపాధ్యాయులను బహుమతులతో సత్కరించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు సంజీవకుమార్, కిషోర్, ఆనందరావు, అంథోని పాల్ సిబ్బంది పాల్గొన్నారు.

ఎలమంచిలిలో.. ఎలమంచిలి మున్సిపాలిటీ పరిధిలో కొత్తపాలెం గ్రామంలోగల ఈ ఏడాది పదవ తరగతి పరీక్షలు రాస్తున్న విద్యార్థులకు పరీక్షా సామగ్రి పంపిణీ చేయడం జరిగింది. ఆర్ట్ ఆఫ్ లివింగ్ మరియు బ్యాక్ టు ద రూట్స్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమానికి మాజీ జెడ్పీటీసీ ఆడారి శ్రీధర్(చిన్న)ముఖ్య అతిథిగా హాజరై విద్యార్థినీ, విద్యార్థులకు పరీక్షా సామగ్రిని అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థి దశ నుంచే చదువులో పోటీతత్వం అలవర్చుకొని ఉన్నత శిఖరాలు అధిరోహించాలని విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న బాలు మాస్టారు మాట్లాడుతూ విద్యార్థులు పరీక్షా సమయంలో సమయపాలన పాటించి ఆందోళన చెందకుండా ప్రశాంతంగా పరీక్షలు రాయాలన్నారు. ఈ కార్యక్రమంలో యోగా టీచర్ ఆడారి గంగాధర్, మద్దాల నాగేశ్వరరావు, ఆడారి భాస్కరరావు, గ్రామస్థులు, యువకులు, పూర్వపు విద్యార్థులు పాల్గొన్నారు.

టెన్త్ పరీక్షలకు హాజరయ్యే విద్యార్థులకు
ఉచిత బస్ సౌకర్యం
ఆర్టీసీ డిపో మేనేజర్ ప్రవీణ



అనకాపల్లి టౌన్, న్యూస్‌లీడర్: రాష్ట్ర వ్యాప్తంగా పదవ తరగతి పరీక్షలకు హాజరుకానున్న విద్యార్థులకు ఏపీఎస్ ఆర్టీసీ ఉచిత బస్ సౌకర్యం కల్పించనున్నట్లు అనకాపల్లి ఆర్టీసీ డిపో మేనేజర్ ప్రవీణ తెలిపారు. మంగళవారం ఉదయం ఆమె విలేకరులతో మాట్లాడుతూ ఉచిత రాయితీ బస్‌పాస్ కలిగియున్న విద్యార్థులకు పదవ తరగతి హాలు టికెట్టు చూపిస్తే వారి నివాసం నుంచి పరీక్షా కేంద్రానికి వెళ్లేందుకు తిరిగి వచ్చేందుకు ఉచిత బస్ సౌకర్యం ఆర్టీసీ కల్పించిందన్నారు. దూరం, పాస్‌లో పేర్కొన్న గమ్యస్థానాలతో ప్రమేయం లేకుండా పరీక్షా కేంద్రం వరకు అనుమతిస్తామన్నారు. ఈ ఉచిత ప్రయాణ సౌకర్యం ఈ నెల 15 నుంచి 28వ తేదీ వరకు చెల్లుబాటు అవుతుందన్నారు. అలాగే ఈ వ్యవధిలో ప్రభుత్వం ప్రకటించిన సెలవులున్నా ఉచిత ప్రయాణానికి పాస్ ఉన్నవారిని అనుమంతించడం జరుగుతుందన్నారు. అదేవిధంగా హాల్ టిక్కెట్, కాంబినేషన్ టిక్కెట్ కొనుగోలుచేసి ఎక్స్‌ప్రెస్ బస్సులలోకూడా వినియోగించవచ్చని తెలిపారు. ఈ అవకాశాన్ని అందరూ సద్వినియోగం చేసుకోవాలని ప్రవీణ కోరారు.

విశాఖకు రైల్వేజోన్, ఉత్తరాంధ్రకు ప్రత్యేక ప్యాకేజీ వచ్చేవరకు పోరాటం ఆగదు

బీజేపీ ఎంపీలు, ఎమ్మెల్యేలు తమ పదవులకు రాజీనామాలుచేసి తిరిగి గెలవాలి

మాజీ మంత్రి కొణతాల



సమావేశంలో మాట్లాడుతున్న కొణతాల

మునగపాక, న్యూస్‌లీడర్: విశాఖకు రైల్వేజోన్, ఉత్తరాంధ్రకు ప్రత్యేక ప్యాకేజీ నిధులను బీజేపీ ప్రభుత్వం ఇచ్చే వరకు ఉత్తరాంధ్ర చర్చా వేదిక ద్వారా పోరాటాన్ని మరింత ఉధృతం చేయడం జరుగుతుందని మాజీ మంత్రి, ఉత్తరాంధ్ర చర్చా వేదిక కన్వీనర్ కొణతాల రామకృష్ణ అన్నారు. మునగపాక కొణతాల క్యాంపు కార్యాలయంలో మంగళవారం ఉదయం జరిగిన విలేకరుల సమావేశంలో కొణతాల మాట్లాడుతూ విశాఖ ఎంపీ, బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు కంభంపాటి హరిబాబు ఎన్నికల ముందు విశాఖకు రైల్వేజోన్, ఏపీకి ప్రత్యేక హోదా ఇస్తామని హామీ ఇచ్చి ఎన్నికల్లో గెలిచిన తరువాత ఇచ్చిన హామీలను తుంగలో తొక్కారన్నారు. ఈ రాష్ట్రంలో బీజేపీ పార్టీ నుంచి ఎన్నికైన పార్లమెంట్ సభ్యులు, శాసనసభ్యులు తమ పదవులకు రాజీనామాచేసి ఇప్పుడు ఎన్నికల్లో పోటీచేసి గెలవాలని సవాల్ విసిరారు. ప్రజాస్వామ్య వ్యవస్థలో ఈ దేశ ప్రధానమంత్రి నరేంద్రమోదీ ఫ్యాక్షనిస్టులా తయారు అయ్యాడన్నారు. ఎన్నికల ముందు తిరుపతిలో జరిగిన బహిరంగ సభలో మోదీ మాట్లాడుతూ ఏపీకి విభజన చట్టంలో పొందుపరచిన హామీలన్నీ నెరవేర్చుతామనిచెప్పి ఇప్పుడు అధికారంలోకి వచ్చాక ఇష్టమొచ్చినట్లుగా మాట్లాడడం ప్రజాస్వామ్య విలువలకు తిలోధకాలు ఇచ్చే విధంగా ఉందన్నారు. గతంలో రామ్‌విలాస్‌పాశ్వాన్ రైల్వే మంత్రిగా ఉన్నప్పుడు దేశంలో కొన్నిచోట్ల రైల్వేజోన్‌లు ఇచ్చిన సంఘటనలను గుర్తు చేశారు. వాటన్నింటికంటే విశాఖకు రైల్వేజోన్ ఇవ్వడం ఎంతో ప్రాధాన్యత ఉందని కొణతాల అన్నారు. ఈ వారంలోనే పార్లమెంట్‌లో స్పీకర్ అనుమతితో టీడీపీ, వైసీపీ, కాంగ్రెస్ పార్టీలు కలిసి అవిశ్వాస తీర్మానంపెట్టి ప్రత్యేక హోదా, విభజనహామీలు, రైల్వేజోన్‌లపై చర్చ జరిగేందుకు నడుం బిగించాలన్నారు. వచ్చే ఎన్నికల్లో టీడీపీ, వైసీపీ పార్టీలు బీజేపీతో పొత్తు పెట్టుకోమనే విషయాన్నికూడా ప్రజలకు తెలియజేయాలని మాజీ మంత్రి కొణతాల అన్నారు. ఈ సమావేశంలో పెంటకోట రమణబాబు, ఆడారి గణపతి అచ్చియ్యనాయుడు, కాండ్రేగుల చందు, నేమాల పూర్ణశంకరరావు, శరగడం శ్రీను, పెంటకోట రాము, అడపా నర్సింహమూర్తి, పిల్లా హరశ్రీను, చదరం నాగేశ్వరరావు, దొడ్డి నాగరాజు, కర్రి సత్యనారాయణ, ఆడారి నర్సింగరావు, కాండ్రేగుల రమణ పాల్గొన్నారు.

నూకాంబిక అమ్మవారి స్థలం ఆక్రమణకు ప్రయత్నాలు



ఆందోళన చేస్తున్న వార్డు సభ్యులు

తుమ్మపాల, న్యూస్‌లీడర్: మండలంలోని బవులవాడ పంచాయతీ పరిధిలోగల ఆర్‌వీఎస్ నగర్‌లో నూకాంబిక ఆలయం స్థలంపై మంగళవారం వివాదం చోటుచేసుకుంది. 14వ వార్డు మెంబర్ అయోధ్య రత్నాబాయ్ ఈ సందర్భంగా మాట్లాడుతూ సర్వేనెంబర్ 17/2లో 20 సెంట్లు స్థలాన్ని అప్పటి ఎమ్మెల్యే దాడి వీరభద్రరావు పది మందికి పట్టాలిచ్చారన్నారు. అప్పటి నుంచి ఆ స్థలాన్ని అనుభవిస్తూ నూకాంబిక అమ్మవారి ఆలయానికి ఇవ్వడం జరిగిందన్నారు. అయితే గత కొంతకాలం నుంచి అధికార పార్టీ నాయకులు, సర్పంచ్ అండదండలతో ఈ స్థలాన్ని ఆక్రమించుకొనేందుకు చూస్తున్నారన్నారు. ఈ విషయమై రెవెన్యూ, పోలీసుస్టేషన్‌లో ఫిర్యాదుచేసి కోర్టులో కేసు కూడా వేశామన్నారు. అయినా సదరు వ్యక్తులు మంగళవారం జేసీబీ, ట్రాక్టర్‌తో ఈ స్థలాన్ని కబ్జా చేసేందుకు వచ్చారన్నారు. ఇప్పటికైన ఈ విషయమై తగిన చర్యలు తీసుకోకపోతే పెద్ద ఎత్తున ఆందోళన చేపడతామని హెచ్చరించారు.

వైభవంగా ఆంజనేయస్వామి తీర్థాలు



ఆంజనేయస్వామిని దర్శించుకుంటున్న భక్తులు

మాడుగుల, న్యూస్‌లీడర్ మాడుగుల మోదమాంబ కాలనీలో శ్రీప్రసన్న అంజనే యస్వామి 9వ వార్షికోత్సవం సందర్భంగా కాలనీ ప్రజల ఆర్థిక సహాయంతో శ్రీప్రసన్న అంజనేయస్వామి తీర్థ మహోత్సవాన్ని మంగళవారం ఘనంగా ఏర్పాటు చేశారు. ఉదయం నుండి స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయానికి వచ్చే భక్తులకు ప్రసాదం పంపిణీ చేశారు. శ్రీసత్యసాయిసేవా సంఘం ఆధ్వర్యంలో భజన కార్యక్రమం ఏర్పాటు చేశారు. అలాగే అర్జున్ కాలనీలో శ్రీఅభయాంజనేయస్వామి తీర్థ మహోత్సవం ఘనంగా ఏర్పాటు చేశారు. చుట్టుపక్కల ప్రాంతాల నుంచి అధిక సంఖ్యలో భక్తులు వచ్చి స్వామివారిని దర్శించుకున్నారు. ఈ కార్యక్రమంలో ఏపీజన్మభూమి సమన్వయకర్త, పైలా ఫౌండేషన్ అధినేత పైల ప్రసాదరావు స్వామివారిని దర్శించుకొని అన్నసమారాధాన నిమిత్తం కమిటి సభ్యులకు రూ.10 వేలు విరాళంగా అందించారు. ఈ కార్యక్రమంలో భాగంగా జిల్లా స్థాయి వాలీబాల్ పోటీలు, కర్రబిళ్ల పోటీలు, ముగ్గుల పోటీలు ఏర్పాటు చేసి రాత్రికి సాంస్కృతిక కార్యక్రమాల్లో భాగంగా డ్యాన్స్‌బేబీడ్యాన్స్ కార్యక్రమాలు ఏర్పాటు చేశారు. వీరనారాయణ గ్రామంలో అభయాంజనేయస్వామి తీర్థ మహోత్సవం ఘనంగా ఏర్పాటు చేశారు. ఉదయం నుండి స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అన్నసమారాధాన కార్యక్రమం ఏర్పాటు చేసి పలు రకాల పోటీలు ఏర్పాటు చేశారు.


గంజాయి అక్రమ రవాణాను అరికట్టేందుకు చర్యలు
ఐజీ శ్రీకాంత్



మాట్లాడుతున్న ఐజీ శ్రీకాంత్

కశింకోట, న్యూస్‌లీడర్: గంజాయి అక్రమ రవాణాను పూర్తిస్థాయిలో అరికట్టేందుకు తగు చర్యలను తీసుకోవడం జరిగిందని ఐజీ శ్రీకాంత్ అన్నారు. మంగళవారం ఉదయం కశింకోట పోలీసుస్టేషన్‌లో ఏర్పాటైన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ అనకాపల్లి డివిజన్ పరిధిలో అనకాపల్లి టౌన్, అనకాపల్లి రూరల్, సబ్బవరం, కశింకోట, మునగపాక స్టేషన్లలో పేరుకుపోయి ఉన్న 5700 కేజీల గంజాయి నిల్వలను దహనం చేసేందుకు కోర్టు అనుమతిని తీసుకొనేందుకు సిఫార్సు చేయడం జరిగిందని ఆయన తెలిపారు. గతంలో విశాఖ సిటీ కాపులుప్పాడలో పేరుకుపోయిన గంజాయి నిల్వలను దహనం చేశామన్నారు. ఏజెన్సీలో గంజాయి పండించేవారిని అరికట్టామన్నారు. గంజాయి ద్వారా అక్రమంగా సంపాదించిన వారి ఆస్తులను సీజ్ చేయడం జరిగిందన్నారు. ఇప్పటికే గంజాయి వ్యాపారులపై టాడా కేసులను నమోదు చేశామన్నారు. నర్సీపట్నం డివిజన్‌లోకూడా పేరుకుపోయిన గంజాయి నిల్వలను ధ్వంసం చేసేందుకు కోర్టు అనుమతులు తీసుకుంటామన్నారు. గంజాయి వ్యాపారులు కొత్త రూట్లను ఎంచుకున్నారని, ఆ రూట్లపై ప్రత్యేక నిఘాను ఏర్పాటుచేసి గంజాయి రవాణాచేసేవారిని విడిచి పెట్టేదిలేదని శ్రీకాంత్ అన్నారు. ఈ సమావేశంలో ఎస్పీ రాహుల్‌దేవ్ శర్మ, సీఐలు వై.మురళీరావు, రామచంద్రరావు, ఎస్‌ఐలు మధుసూదనరావు, ఆదినారాయణరెడ్డి, శ్రీనివాసరావు, స్వామినాయుడు తదితరులు పాల్గొన్నారు.


సదరన్ సర్టిఫికేట్లు పంపిణీ



సర్టిఫికేట్లు పంపిణీ చేస్తున్న దృశ్యం

అనకాపల్లి, న్యూస్‌లీడర్: స్థానిక గవరపాలెం ఎమ్మెల్యే పీలా క్యాంపు కార్యాలయంలో సదరన్ సర్టిఫికేట్లను మంగళవారం ఎమ్మెల్యే పీలా గోవింద సత్యనారాయణ తనయుడు డాక్టర్‌పీలా శ్రీకాంత్ చేతులమీదుగా పంపిణీ చేశారు. ఇటీవల ఎన్టీఆర్ వైద్యాలయంలో ఎమ్మెల్యే పీలా గోవింద సత్యనారాయణ ఆధ్వర్యంలో చేపట్టిన సదరన్ క్యాంపులో పీలా సిఫార్సుల మేరకు అర్హులైన వారికి, అనకాపల్లి పట్టణంలో 72 మందికి సర్టిఫికేట్లు అందజేశారు. ఈ సందర్భంగా శ్రీకాంత్ మాట్లాడుతూ అవయవలోపం ఉన్నవారికి రాష్ట్ర ప్రభుత్వంద్వారా అనకాపల్లిలో సదరన్ క్యాంపు నిర్వహించి అర్హులైన వారిని గుర్తించి మంజూరు చేశారన్నారు. అన్నివర్గాల ప్రజలను గుర్తించి తగు న్యాయంచేసే ఏకైక ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. సదరన్ క్యాంపు నిర్వహణలో ఎమ్మెల్యే పీలా కృషి అన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ కేకేవీపీ నారాయణరావు, మళ్ల సురేంద్ర, బొలిశెట్టి శ్రీనివాసరావు, బీఎస్‌ఎంకే జోగినాయుడు, పలకా సత్యనారాయణ పాల్గొన్నారు.

దుర్గామాత అమ్మవారి జాతర మహోత్సవాలు



ఎన్ఏడి, న్యూస్‌లీడర్: ప్రతి ఏటా ప్రతిష్ఠాత్మకంగా నిర్వహించు దుర్గమాత అమ్మవారి జాతర మహోత్సవాలు అమ్మవారి పండుగ మహోత్సవాలు మంగళవారం ఘనంగా నిర్వహించారు. స్థానిక 42 వార్డ్ సాకేతపురంలో అమ్మవారి 3 గ్రామల దేవతైన కోరినవారికి వరాలిచ్చే కల్పవల్లిగా సంతానలక్ష్మిగా శ్రీ దుర్గ మాత అమ్మవారు విరాజిల్లుతున్నారు. గత 23 ఏళ్లుగా అమ్మవారి ఆశీర్వాదం కోసం వేలాది మంది భక్తులు తరలి వస్తుంటారు. ఈ మేరకు మంగళవారం ఉదయం నుంచి అమ్మవారికి విశేషంగా అలంకరించి ప్రత్యేక పూజలు చేశారు. ఇక్కడి స్థానిక ప్రాంత ప్రజలు తమ ఇలవేల్పుగా గ్రామ దేవతగా అమ్మవారిని కొలుస్తారు. భక్తిశ్రద్ధలతో ప్రార్థిస్తే కోరికలు నెరవేరుతాయని ఇక్కడి వారికి నమ్మకం. తొలుత తొలేళ్ల సంబరం, అనంతరం ప్రధాన జాతర ఆలయ కమిటీ సభ్యులు ఘనంగా నిర్వహించారు. ఈ పండుగలో భాగంగా 3 గ్రామాల్లో అమ్మవారిని ఆలయం వరకు ప్రతిమలను భక్తులు ఊరేగింపుగా ఊరేగించారు. దూరప్రాంతం నుండి వచ్చిన భక్తులకు అమ్మవారి ఆలయ ప్రాంగణ దూరములో వసతి సౌకర్యములు, తాగు నీటి వసతి కల్పించారు. అమ్మవారిని దర్శించుకునేందుకు భక్తులు, ప్రముఖులు అధిక సంఖ్యలో తరలివచ్చారు. ఈ సందర్భంగా వార్డు టీడీపీ అధ్యక్షుడు కామాకుల నాగేశ్వరావు అమ్మవారిని కుటుంబ సమేతంగా దర్శించుకుని అమ్మవారి ప్రతిమలను ఊరేగింపులో పాల్గొన్నారు. సాయంత్రం నుండి పలు సాంస్కృతిక కార్యక్రమాలు అంగరంగ వైభవంగా జరుగునని ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. అమ్మవారిని దర్శించుకున్న వారిలో అంగటి మూర్తి, బోత్స గౌరీ, కన్నా, రమాన్నమ్మ, సరస్వతమ్మ, ఆలయ కమిటీ సభ్యులు నిర్వాహకులు అధిక సంఖ్యలో భక్తులు మహిళలు పాల్గొన్నారు.

పరదేశమ్మ పండగ మహోత్సవం



అమ్మవారిని దర్శించుకుంటున్న భక్తులు

పరవాడ, న్యూస్‌లీడర్: మండలంలోని భర్నికాన గ్రామంలో వెలసియున్న శ్రీ పరదేశమ్మ అమ్మవారి పండగ మహోత్సవం మంగళవారం ఘనంగా నిర్వహించారు. దీనిలో భాగంగా తెల్లవారుజాము నుంచి భక్తులు అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు, అభిషేకములు నిర్వహించారు. అలాగే గ్రామ సర్పంచ్ బొందా తాతారావు అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అలాగే పండగ సందర్భంగా జిల్లాస్థాయి బాల్ బాడ్మింటన్ పోటీలు నిర్వహించారు. ఈ పోటీల్లో గెలుపొందిన పరవాడ, ముత్యాలమ్మపాలెం, కలపాక, వాడచీపురుపల్లి గ్రామాలకు చెందినవారు విజేతలుగా నిలిచారు. వీరికి నగదు బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో వైసీపీ మండల యూత్ అధ్యక్షులు పెదిశెట్టి శేఖర్, దాట్ల గణేష్‌రాజు, హరికృష్ణ, కోరుకొండ శ్రీనివాసరావు, కాంతారావు, ప్రసాద్, సత్యనారాయణ, శివ, బాలమురళి, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

రానున్నది రాజన్న రాజ్యం : వార్డు అధ్యక్షుడు వెంకటరెడ్డి



ఎన్ఏడీ, న్యూస్‌లీడర్: రానున్నది రాజన్న రాజ్యం అని స్థానిక జీవీఎంసీ 40 వార్డ్ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు అన్నారు. ఈ మేరకు ఆయన వార్డులో పార్టీ 8వ ఆవిర్భావ దినోత్సవ వేడుకల్లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఆయన భారీ కేక్ కట్ చేసి పార్టీ పతాకాన్ని ఎగురవేసి మహారాణిపేధి ప్రాంతంలో శ్రేణులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈసందర్భముగా వార్డ్ అధ్యక్షుడు మాట్లాడుతూ సరిగ్గా 8 ఏళ్ల క్రితం ఇదే రోజు విలువలతో కూడిన రాజకీయాలను అందించేందుకు.. మహానేత వైఎస్ రాజశేఖరరెడ్డి ఆశయాలను నెరవేర్చేందుకు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ పురుడు పోసుకుందన్నారు. ఆంధ్రప్రదేశ్ ప్రజల హక్కుల సాధన కోసం అండగా నిలుస్తూ పోరాడుతూనే.. రాజన్న రాజ్యాన్ని తిరిగి తేవడానికి కార్యకర్తలు ఒక సైనికుల్లా పోరాడాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సేక్ బాబ్జి, ముస్లిం మైనారిటీ నాయ కులు స్థానికులు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

అలరించిన వైజ్ఞానిక ప్రదర్శన



ఎన్ఏడి, న్యూస్‌లీడర్: స్థానిక జీవీఎంసీ 67 వార్డ్ భాష్యం పాఠశాలలో సైన్స్ ఆర్ట్, క్రాఫ్ట్ ఎగ్జిబిషన్ వైజ్ఞానిక ప్రదర్శన మంగళవారం నిర్వహించారు. పాఠశాల యాజమాన్యం ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో భాగంగా 6వ తరగతి నుండి 9 వ తరగతి చదువుచున్న విద్యార్థిని, విద్యార్థుల తయారు చేసిన పలు నమూనాలను ఈ వైజ్ఞానిక ప్రదర్శనలో ప్రదర్శించారు. ముఖ్యంగా ఈ నమూనాల్లో సేవ్ దగర్ల్స్, చైల్డ్, నదుల సంరక్షణ, మొబైల్ ఫోన్స్ వాడకంపై మానవులపై ఏర్పడుతున్న రేడియేషన్ ప్రభావం, వాటిపై తీసుకోవాలిసిన జాగ్రత్తలు స్మార్టుసిటీ, స్వచ్ఛభారత్, యోగ నమూనా, మిని వాక్యూమ్ క్లీనర్ నమూనా, ప్రెషర్ రాకెట్, వర్షపు నీరుని ఏ విధంగా జాగ్రత్త పరచాలి నమూనాలు, లాండ్మిన్ పనితీరు, హైడ్రోలిక్ పవర్ రోబాటిక్, తదితర అంశాలపై నమూనాలు తయారు చేసి వాటి గురించి వచ్చిన వారికి అంశాలపై విశదీకరించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ మణికంఠరెడ్డి మాట్లాడుతూ బాలబాలికల్లో ఉన్న నైపుణ్యతను ఎప్పటికప్పుడు వెలికితీసి వాటిని ఒక వేదికపై పెట్టడం చాలా ఆనందదాయకమన్నారు. సాంకేతిక అభివృద్ధిలో అన్ని రంగాల్లో ప్రగతి సాధిస్తున్న సహజ వనరులకు నష్టం ఆ రీతిలో సంభవిస్తుందని వనరుల సంరక్షణకు నడుం బిగించుకుంటే భవిష్యత్తు ఆరోగ్య గోచరమే అవుతుందని పేర్కొన్నారు. విజ్ఞాన శాస్త్రమే ఎందుకు పరిష్కారం చూపగలదని పేర్కొన్నారు. చిన్నారుల ఆలోచనా శైలి ప్రధానంగా ఈ దిశగానే సాగిందని అభివృద్ధితో పాటు సహజవనరుల సంరక్షణ పర్యావరణ పరిరక్షణపై దృష్టి సారిస్తూ తమ నమూనాలను రూపొందించారని ఖర్చుతో బహుళ ప్రయోజన కార్యాన్ని యంత్రాలను తయారు చేసి మోడల్స్ పొందుపరిచారని స్వచ్ఛభారత్ సాకారానికి మరిన్ని మార్గాలను సూచించారని పేర్కొన్నారు. ప్రాంతీయ వైజ్ఞానిక ప్రదర్శనల్లో జయకేతనాన్ని ఎగరవేసిన రాష్ట్ర స్థాయిలోనూ ఇన్‌స్పైర్ చేస్తున్నారని వారి ఆలోచనా ప్రవంతికి ఆకృతులని పేర్కొన్నారు. ఈ ప్రదర్శనలో 60 బయాలజికి సంబంధించి 60 నమూనాలు, మ్యాథమెటిక్స్ సంబంధించి 20 నమూనాలు పొందుపరచారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కంచరపాలెం ట్రాఫిక్ సీఐ శ్రీనివాస్, ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు విద్యార్థిని, విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

సంచలన వార్తాపత్రిక
లీడర్
ఉత్తరాంధ్ర జోన్
విశాఖపట్నం
బుధవారం 14-3-2018

పది విద్యార్థులకు ఉచిత ప్రయాణ సౌకర్యం

విశాఖపట్నం, న్యూస్‌లీడర్: ఈ నెల 15వ తేదీ నుండి జరగనున్న ఎస్ఎస్‌సీ పరీక్షలు రాస్తున్న విద్యార్థులందరికీ ఏపీఎస్ఆర్‌టీసీ శుభా కాంక్షలు తెలియజేశారు. రాష్ట్ర వ్యాప్తంగా 10వ తరగతి పరీక్షలకు హాజ రు కానున్న విద్యార్థులకు ఏపీఎస్ఆర్‌టీసీ విశాఖపట్నం వారు ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పిస్తున్నట్లు ఆర్టీసీ రీజనల్ మేనేజర్ తెలిపారు. ఉచిత,రాయితీ బస్సు పాస్ కలిగి ఉన్న విద్యార్థులకు 10వ తరగతి పరీక్ష హాల్ టికెట్ చూపిస్తే వారి నివాసం నుండి పరీక్షా కేంద్రానికి వెళ్ళేందు కు, తిరిగి వచ్చేందుకు ఉచిత ప్రయాణం కల్పిస్తున్నామని, మెట్రో ఎక్స్ ప్రెస్ బస్సులలో కాంబి టికెట్‌తో ప్రయాణం చేయవచ్చని అన్నారు. ఈ ఉచిత సౌకర్యం 15వ తేదీ నుండి 29 వరకు చెల్లుబాటు అవుతుం దన్నారు

విద్యార్థులు చదువుతో పాటు

క్రీడాల్లోను రాణించాలి

విజ్ఞాన్ కళాశాల సీఈఓ పవన్‌కృష్ణ



విశాఖపట్నం, న్యూస్‌లీడర్ :విద్యార్థులు చదువుతో పాటు క్రీడాల్లోను రాణించాలని విజ్ఞాన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ ఇంజినీరింగ్ కళాశాలసీఈఓ. కె.పవన్‌కృష్ణ అన్నారు.జేఎన్‌టీయూకే నిర్వహించిన సెంట్రల్ జోన్ క్రీడలల్లో విజ్ఞాన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఇన్ఫర్మే షన్ టెక్నాలజీ ఇంజినీరింగ్ కళాశాల విద్యార్థులు వరుస విజయాలతో దూసుకుపోతున్నారు. ఏజోన్‌లో జరుగుతున్న క్రికెట్ పోటీల్లో మొదటి స్థానంలోను రాష్ట్ర స్థాయి (సెంట్రల్ జోన్)లో జరిగిన పోటీల్లో తృతీయ స్థానంలో నిలిచారని, అలాగే గుంటూరులో జరిగిన చెస్‌పోటీల్లో రెండవ స్థానంలో నిలిచి రజిత పతకం కైవసం చేసుకున్నారని విజ్ఞాన్ ఇంజినీరింగ్ కళాశాల సీఈఓ కె.పవన్‌కృష్ణ తెలిపారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన అభినందన సభలో ఆయన మాట్లాడుతూ క్రీడాకారులకు కావలసిన మరిన్ని వసతులు కల్పించేందుకు కృషి చేస్తామనిమాన్నరు. ఈకార్యక్రమంలో కళాశాల డీన్.డాక్టర్ హరి గోవిందరావు, డాక్టర్ మధుసూధనరావు, పీడీ రాంబాబు, రమణ, ప్రశాంత్ పాల్గొన్నారు.

ఘనంగా కుక్కల నాగేశ్వరరావు జయంతి



విశాఖపట్నం, న్యూస్‌లీడర్: స్వర్గీయ కుక్కల నాగేశ్వరరావు (ఎస్ సిప్పింగ్ కంపెనీ) జయంతి సందర్భంగా స్వామి వివేకానంద స్వచ్ఛంద సేవా అనాథ ఆశ్రమంలో యిల్లా రాజు ఆధ్వర్యంలో అనాథలకు పండ్లు, అన్నదానం జరిపించారు. ఈ సందర్భంగా యిల్లా రాజు మాట్లాడుతూ ప్రతీ సంవత్సరం ఈ కార్యక్రమ చేస్తూ ఇందులో భాగంగా అనాథలకు సహాయం చేస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సంస్థ అధ్యక్షులు సూరాడ అప్పారావు, ఎల్లారావు పాల్గొన్నారు.

వైఎస్సార్ ఆశయ సాధనకు కృషి చేద్దాం

కోటబొమ్మాళి, న్యూస్‌లీడర్ దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైయస్ రాజ శేఖర్‌రెడ్డి ఆశయ సాదనకు కృషి చేద్దామని మండల వైఎస్సార్ సిపి కన్వీనర్ సంపతిరావు హేమసుందరరాజు అన్నారు. వైకాపా అవిర్భావ దినోత్సవం సందర్భంగా స్థానిక వైకాపా కార్యాలయ ఆవరణలో పార్టీ పతాకాన్ని అవిష్కరించారు. ఈ కార్యక్రమంలో వైకాపా నాయకులు కాళ్ల సంజీవరావు, బోయిన నాగేశ్వరరావు, బి.సంధ్య, పంగ దాసు, తర్ర రమణ, గొద్దు సింహాచలం, ఆర్. గోవిందరావు, పి.వెంకట్రావు, కవిటి రామరాజు తదితరులు పాల్గొన్నారు. అనంతరం స్థానిక 30 పడకల హాస్పిటల్‌లో రోగులకు పండ్లు పంపిణీ చేసారు.

అలరించిన కూచిపూడి నృత్యాలు



విశాఖపట్నం, న్యూస్‌లీడర్: వాసవీ క్లబ్స్ ఇంటర్నేషనల్ డిస్ట్రిక్ట్ రిజియన్ అధ్వ ర్యంలో మద్దిలపాలెం కళాభారతి ఆడిటోరియంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీ సాయి కళాని కేతన్ వ్యవస్థాపక నృత్యదర్శకురాలు ఎం. రాగిణి ఆధ్వర్యంలో విద్యార్థి నులు మహిత, జయశ్రీ, నిత్యాలు పలు కూచిపూడి నృత్యాంశాలు ప్రదర్శించి వాసవీక్లబ్ ఇంటర్నేషనల్ కమిటీ సభ్యుల , అతిథుల మన్ననలను పొందారు. అనంతరం విద్యార్థినులకు అతిథుల చేతులమీదుగా బహుమతి ప్రదానం చేయడం జరిగింది.

యువత పారిశ్రామిక వేత్తలుగా మారాలి



సమావేశంలో మాట్లాడుతున్న గోవిందరావు.

నరసన్నపేట,న్యూస్‌లీడర్ యువత పారిశ్రామికవేత్తలుగా తమను తాము నిరూపించుకోవాల్సిన అవసరం ఉందని రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ జిల్లా మేనేజర్ ఎన్.గోవిందరావు అన్నారు.స్థానిక పద్మావతి డిగ్రీ కళాశాలలో రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో స్టార్ట్ యువర్ బిజినెస్ పేరన నిర్వహించనున్న ఐదు రోజుల ఔత్సాహిక పారిశ్రామికవేత్తల సదస్సును అయన ప్రారంభించారు.పారిశ్రామిక ప్రగతి జరిగితేనే ఆర్థికాభివృద్ధి సాధ్యపడుతుందనే ఉద్దేశంతోనే ప్రభుత్వం పరిశ్రమల స్థాపనకు పెద్దపీట వేసిందన్నారు. పారిశ్రామికవేత్తలు ముందుకు వస్తే ప్రభుత్వం తరుపున తగిన సహకారం అందిస్తామన్నారు. సదస్సుకు హాజరయిన మహిళలను ఉద్దేశించి మాట్లాడుతూ ప్రతి మహిళా పారిశ్రామికవేత్తగా మారేందుకు వీలుందనీ, సరైన సమయంలో నిర్ణయం తీసుకోవడమే ముఖ్యమన్నారు. నైపుణ్యాభివృద్ధి సంస్థ అధికారి బాజీబాబు మాట్లాడుతూ ప్రతికూల పరిస్థితుల్లోనూ నూతన ఆవిష్కరణకు, ఎదుగుదలకు అవకాశాల్ని అందిపుచ్చుకోవడమే ఔత్సాహిక పారిశ్రామికవేత్తల మౌలిక స్వభావం కావాలని సందేశమిచ్చారు. ఈ కార్యక్రమంలో కళాశాల డైరెక్టర్ సిహెచ్ దుర్గా ప్రసాద్, వ్యక్తిత్వ వికాసా నిపుణులు లమ్మత శ్రీనివాసరావు,ప్రిన్సిపాల్ డి.వి రమణమూర్తి , టిపిఓ జయకృష్ణ పాల్గొన్నారు.

ప్రణాళికా బద్ధంగా పారిశుధ్యం నిర్వహించండి

కమిషనర్ హరినారాయణన్



విశాఖపట్నం, న్యూస్‌లీడర్ జీవీఎంసీ పరిధిలో ప్రణాళికా బద్దంగా పారిశుధ్యాన్ని నిర్వహించాలని కమిషనర్ హరినా రాయణన్ పేర్కొన్నారు. కాన్ఫరెన్స్ హాలులో జరిగిన సమావేశంలో ఆయన జోనల్ కమిషనర్లు, ఏ.యం.ఓ.హెచ్‌లు, శానిటరీ సూపర్‌వైజర్లు, శానిటరీ ఇన్‌స్పెక్టర్లతో ప్రజారోగ్యం పై సమీక్షించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ సోర్స్ సెగ్రిగేషన్ ను శతశాతం నిర్వహించి స్వచ్ఛ విశాఖకు దోహదపడాలని కోరారు. అదేవిధంగా అన్ని డ్రెయిన్లను పరిశుభ్ర పరచడం ద్వారా దోమలు వ్యాప్తి చెందకుండా చూడాలని హితవుపలికారు. అన్ని షాపులు, ఎస్టాబ్లిష్‌మెంట్లు, కమర్షియల్ ప్రాంగణాలలో డస్ట్‌బిన్లు తప్పనిసరని, డస్ట్‌బిన్ లేకుంటే జరిమాన విధించాలని పేర్కొన్నారు. బి.ఆర్.టి.ఎస్ రోడ్ల మార్జిన్లను పరిశుభ్రంగా స్వీపింగ్ చేయాలని ఆదేశించారు. డంపర్ బిన్, కంపేక్టర్ బిన్స్ క్రింద పరిశుభ్రం చేసేలా చూడాలని పేర్కొన్నారు. పారిశుధ్య నిర్వహణలో రిలాక్స్ కావద్దని పిలుపునిచ్చారు. దినచర్యలో భాగంగా పారిశుధ్యాన్ని నిర్వహించాలని కోరారు .సమావేశంలో అదనపు కమిషనర్ (జనరల్) జి.వి.వి.యస్ మూర్తి, సి.యం.ఓ.హెచ్ డా.హేమంత్, అందరు జోనల్ కమిషనర్లు, ఏ.యం.ఓ.హెచ్‌లు, శానిటరీ సూపర్ వైజర్లు, ఇన్‌స్పెక్టర్లు పాల్గొన్నారు.

పది పరీక్షలకు కట్టుదిట్టమైన ఏర్పాట్లు

పరీక్షా కేంద్రాలను పరిశీలించిన ఎంఇఓ



మధ్యాహ్న భోజనాన్ని పరిశీలిస్తున్న ఎంఇఓ

కోటబొమ్మాళి, న్యూస్‌లీడర్ స్థానిక జిల్లా పరిషత్ బాలురు, బాలికల ఉన్నత పాఠశాలలో ఈనెల 15వ తేదీ నుండి జరగనున్న పదవ తరగతి పరీక్షలకు గాను పరీక్షా కేంద్రంలో గల మౌళిక సదుపాయాలు, గదులను స్థానిక మండల విద్యాశాఖాదికారి టి.నారాయణరావు పరిశీలించి సంతృప్తిని వ్యక్తం చేసారు. బాలుర ఉన్నత పాఠశాల పరీక్షా కేంద్రంలో మండలంలో గల కురుడు, జర్జంగి, నీలంపేట, లఖందిడ్డి, స్థానిక జిల్లా పరిషత్ బాలికోన్నత పాఠశాలతో పాటు పలు ప్రైవేటు పాఠశాలలకు చెందిన 360 మంది, బాలికల ఉన్నత పాఠశాలలో 260 మంది విద్యార్థులు పరీక్షలు రాయనున్నారు. అయితే పరీక్షా కేంద్రాల్లో ఇతర సమస్యలు గురించి ఉపాధ్యాయులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం పాఠశాలల్లో అమలవుతున్న మధ్యాహ్న బోజన పథకాన్ని పరిశీలించారు. ఆయన వెంట పాఠశాలల హెచ్.ఎంలు పి.పోలినాయుడు, టి.అమరవాణి, ఉపాధ్యాయులు ఎల్.ఆర్.ఆర్.రెడ్డి తదితరులు ఉన్నారు.

బాబుది అంత మాటలు గారడీ : కృష్ణదాస్



నరసన్నపేట,న్యూస్‌లీడర్ రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు అంత మాటల గారడీతో ప్రజలను మోసం చేస్తున్నారని రాష్ట్ర వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టి రాజకీయ వ్యవహారాలు కన్వీనర్ మాజీ ఎమ్మెల్యే ధర్మాన క్రిష్ణదాస్ అన్నారు.స్థానిక పార్టి కార్యాలయంలో అవిర్భవ దినోత్సం నిర్వహించిన కార్యక్రమంలో ఆయన పాల్గున్నారు.ఈ సందర్భంగా క్రిష్ణదాస్ మాట్లాడుతు ఇంత కాలం రాష్ట్రనికి ప్రత్యేక హెూదాకోసం తన సభ్యులతో పార్లమెంట్‌లలో పోరాటం చేస్తు రాష్ట్రనిక న్యాయం చేస్తారని ప్రజలు ఎదురు చూస్తు ఉరుకున్నారని అయితె ముఖ్య మంత్రి న్యాయం చేయలేదని ప్రజలు తెలుసుకన్నారని ఇక ప్రజలు బాబుపై తిరుగుబాటు తప్పదని క్రిష్ణదాస్ చెప్పారు.అటు నిరుద్యోగులకు ఇటు సామాన్య ప్రజలకు మోసం చేసారని ఆయన చుసింది తక్కువని ప్రజలలో ప్రచారం ఎక్కువని తెలిపారు.అందుకు వైయస్ఆర్ పార్టితో వైయస్ఆర్ ఆశయ సాదనకోసం జగన్మోహన్‌రెడ్డి ఉద్యమిస్తారని తెలిపారు ఆ ఉద్యమానిక సహకరించవలసిని అవసరం మనందరిపైన ఉందని క్రిష్ణదాస్ అన్నారు.కేంద్ర ప్రభుత్వంతో ఆయన చేతులు కలసిన్పుడు రాష్ట్రనికి అన్యాయం జరగుతుందని ఉహించారని ఆయన తెలిపారు.ఇంతవరకు ప్రత్యేక హెూదా సాదిస్తారిన అనుకున్నరని తనతో సాద్యం కాదని ప్రజలు తెలుసుకున్నారని ధర్మాన క్రిష్ణదాస్ అన్నారు. ఈ కార్యక్రమంలో వైయస్ఆర్‌పార్టి ప్రతినిధులు చింతు రామారావు,పతివాడ గిరీశ్వరారవు,కోరడ చంద్రభూషనగుప్త,బగ్గు రమణయ్య,రజాపు.అప్పన్న, యాళ్ల క్రిష్ణంన్నాయుడు,రామచంద్రరావు,సురంగి నర్సింగరావు,శర్మ తదితరలు పాల్గొనన్నారు.

కూలీలు టెంట్‌లను వినియోగించాలి

వేపాడ, న్యూస్‌లీడర్ వేసవి ఎండల దృష్ట్యా ఉపాధి కూలీలు విధిగా టెంట్‌లను వినియోగించుకోవాలని ఉపాధిహామీ ఎపిఓ వి.రమ్య కోరారు. మండలంలోని ఎన్‌కెఆర్‌పురంలో 42 గ్రూపులకు గ్రామ సర్పంచ్ కండిపల్లి చిట్టితల్లి పెదనాయుడు చేతుల మీదుగా సోమవారం టెంట్‌లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎపిఓ మాట్లాడుతూ భవిష్యత్‌లో వేసవి ఎండల ప్రతాపం అధికమయ్యే సూచనలు కనిపిస్తున్నందున నీడ కోసం టెంట్‌లను వినియోగించుకోవాలన్నారు. గ్రామ సర్పంచ్ భర్త కండిపల్లి పెదనాయుడు మాట్లాడుతూ ప్రభుత్వం ఉచిత రీతిన అందిస్తున్న టెంట్‌లను దుర్వినియోగ పరచరాదన్నారు.

16న అమరజీవి పొట్టి శ్రీరాములు జయంతి



కరపత్రం విడుదల చేస్తున్న సభ్యులు

విజయనగరం,న్యూస్‌లీడర్ తెలుగువారికి ఆంధ్ర రాష్ట్రాన్ని సాధించిపెట్టడానికి చెన్నై (మద్రాస్) నగరంలో 58 రోజులు నిరాహార దీక్ష చేసి ప్రాణత్యాగం చేసి తెలుగు వారికి ఆంధ్ర రాష్ట్రాన్ని సాధించిపెట్టిన పొట్టి శ్రీరాములు జయంతిని ఈనెల 16న నిర్వహించడం జరుగుతుందని జిల్లా ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు ఆలవెల్లి శేఖర్ తెలిపారు. సోమవారం సంఘ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం రాష్ట్రంలో ఉన్న ఆర్యవైశ్య సంఘాలు మాత్రమే వారి జయంతి వేడుకలను నిర్వహిస్తున్నాయన్నారు. ఈ సమావేశంలో సంఘం సభ్యులు ఎంసిహెచ్ గుప్తా, కుమ్మరిగుంట శ్రీనివాసరావు, డిమ్మ రాజు తదితరులు పాల్గొన్నారు.

కన్నుల పండువగా నృత్యోత్సవం

విజయనగరం : ఎలయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో రోటరీ కమ్యూనిటీ హాల్‌లో జరిగిన నృత్యోత్సవం కన్నులపండువగా సాగింది. మానస నృత్య దర్శకత్వంలో సాయి లలితా నృత్యకళానికేతన్, బెల్లాన రాజు నృత్య దర్శకత్వంలో లయ లాస్య డాన్స్ స్కూల్ విద్యార్థులు, మంజూష నృత్యదర్శ కత్వంలో విద్యార్థులు, సత్యా విద్యాసంస్థలకు చెందిన విద్యార్థుల నృత్య ప్రదర్శన లతో పాటు ప్రముఖ నర్తకీమణి కుసుమిత నృత్యప్రదర్శన అందరినీ అలరించింది.

ఓడీఎఫ్ పంచాయితీగా చినహరిశ్చంద్రపురం

కోటబొమ్మాళి, న్యూస్‌లీడర్ మండలం, చినహరిశ్చంద్రపురం గ్రామంలో శతశాతం మరుగుదోడ్ల నిర్మాణాలు ప్రారంభించి ఓడిఎఫ్ పంచాయితీగా గుర్తింపు పొందింది. అయితే ఇంకా కొన్ని మరుగుదోడ్ల నిర్మాణాలు అసంపూర్తిగా ఉన్నాయని వాటిని పూర్తి చేయాలని గ్రామంలో ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో స్థానిక తహశీల్దార్ వాన శివబ్రహ్మానంద్, సర్పంచ్ పూజారి శైలజాసత్యన్నారాయణ, వ్యవసాయాదికారి ఎన్.శ్రీనివాసరావు, విఆర్ఓ, పంచాయితీ కార్యదర్శి దొర పాల్గొన్నారు.

విద్యార్థులకు సైకిళ్ల పంపిణీ



సైకిళ్లు పంపిణీ చేస్తున్న పీఓ శివశంకర్

సీతంపేట, న్యూస్‌లీడర్ .సీతంపేట పాలిటెక్నిక్ కాలేజ్ లో చదువుతున్న విద్యార్థులకు ,హాస్టల్లో నుండిమూడుకిలోమీటర్ల దూరం వెళ్లి, రావడం ఇబ్బందిగా ఉండటం తో ఐటిడిఎ పీఓ యల్.శివశంకర్ స్పందించారు.గిరి చేయూతపథకం కింద 24 సైకిళ్లను ఐదువేల రూపాయలు విలువగల సైకిళు ఉచితంగా పంపిణీ చేశారు . ఈ కార్యక్రమంలో డిడిసీతా రామయ్య ,వార్డెన్ రాజారావు పలువురు పాల్గొన్నారు .

ఘనంగా నూకాలమ్మ జాతర

విజయనగరం, న్యూస్‌లీడర్ : స్థానిక కర్రల మార్కెట్‌లో కొలువైన శ్రీ నూకాలమ్మవారి జాతర మహోత్సవాలు 6వ రోజు కూడా ఘనంగా జరిగాయి. అమ్మవారి ప్రథమ పూజా కార్యక్రమంలో ఎమ్మెల్యే మీసాల గీత, మున్సిపల్ చైర్మన్ కనకల మురళీమోహన్‌లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర బడ్జెట్‌లో 55 సంవత్సరాలు నిండిన మత్స్యకారులకు వృద్ధాప్య పించన్‌కు నిధులు కేటాయించడంతో మత్స్యకార సంఘ నాయకులు ఎమ్మెల్యే, మున్సిపల్ చైర్మన్‌కు కృతజ్ఞతలు తెలిపారు.

పట్టణంలో మజ్జిగ చలివేంద్రం ప్రారంభం

బొబ్బిలి,న్యూస్‌లీడర్ : పట్టణంలోని స్థానిక పెట్రోల్ బంక్ వద్ద ఉన్న ఆటోస్టాండ్‌లో ఆటో యూనియన్ ఏర్పాటు చేసిన చలివేంద్ర కేంద్రాన్ని మాజీ మున్సిపల్ చైర్మన్ ఆర్.ఎస్.ఆర్.కె. (బేబినాయన) ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పట్టణానికి వచ్చిపోయే ప్రజల దాహార్తిని తీర్చేందుకు బేబినాయన ఆధ్వర్యంలో 10 మంది సభ్యులు సుమారు రెండువేల మందికి ఆయన చేతుల మీదుగా మజ్జిగను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఆటో యూనియన్ నాయకులు అల్తి కృష్ణ, రెడ్డి వెంకటి, రెడ్డి ధనంజయనాయుడు, సిఐటియు నాయకులు రెడ్డి వేణు, ఆటో డ్రైవర్లు తదితరులు పాల్గొన్నారు.

సంస్కృతీ సంప్రదాయాలకు

ప్రతీక ఎలయన్స్ క్లబ్

ఎలయన్స్‌క్లబ్ అంతర్జాతీయ వ్యవస్థాపకులు సతీష్ లఖోటియా

విజయనగరం : భారతీయుల సంస్కృతీ సంప్రదాయాలకు ఔన్నత్యానికి ప్రతీక ఎలయన్స్‌క్లబ్ అని వ్యవస్థాపకులు, కలకత్తాకు చెందిన సతీష్ లఖోటియా అన్నారు. ఎలయన్స్‌క్లబ్ డిస్ట్రిక్ట్-105 నూతన కేబినెట్ ప్రమాణ స్వీకార సభకు ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ సేవ చేయాలనుకునే వారికి ఎలయన్స్ క్లబ్ గొప్ప వేదిక అని, సాటి వారిని ఆదుకోవడంలో ఉండే సంతృప్తి పంచభక్ష్య పరమాన్నములు తినడంలో కూడా ఉండదని అన్నారు. 2018 సంవత్సరానికి గాను గవర్నర్‌గా సముద్రాల గురుప్రసాద్, వైస్ గవర్నర్‌గా గురాన అయ్యలు, కేబినెట్ సెక్రట రీగా పిన్నింటి సూర్యనారాయణ, మహిళా ఛైర్‌పర్సన్‌గా కె.విమలారాణి, మెర్లో ఛైర్‌పర్సన్‌గా పిన్నింటి కళావతి, జోన్ ఛైర్‌పర్సన్‌గా గొటేటి హిమబిందులచే ప్రమాణ స్వీకారం చేయించారు.

పోలీసులకు మైక్యూర్ ఆస్పత్రి బీఎల్ఎస్ శిక్షణ



విశాఖపట్నం, న్యూస్‌లీడర్ సిటీ ఆర్మ్ రిజర్వు పోలీసు బందో బస్తునకు డీఎస్పీ (ఏఆర్) ఎస్.ఎస్.ఎస్. శేఖర్ సౌజన్యంతో మైక్యూర్ ఆసుపత్రి ఎమర్జెన్సీ డిపార్ట్మెంట్ బేసిక్ లైఫ్ సపోర్ట్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇందులో భాగంగా అకస్మాత్తుగా వచ్చు గుండె నొప్పికి తక్షణమే చేసే కార్డియో పల్మనరీ రేసు స్కిటేషన్ టెక్నిక్ ,మూర్ఛ వ్యాధిగ్రస్తులకు చేసే ప్రథమ చికిత్స విధానం, తల , వెన్నుముక్క కు ప్రమాదవసాత్తు బల మైన గాయాల పాలైనవారికి , పాము కాటు మొదలగు విషపు జంతువు ల దాడికి గురియైన వారికి , చొకింగ్ మొదలగు ప్రాణాంతక రమైన పారిస్తుతులలో ఎటువంటి ప్రథమ చికిత్స విధానాన్ని మరియు మద్దతిని ఆచరించి వారి ప్రాణాల్ని కాపాడే ప్రయత్నం ఎలా చేయాలో మానికిన్స్ ద్వారా సుమారు 200 మంది రక్షకభటులకు మైక్యూర్ వైద్యులు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో డీఎస్‌పీ ఎస్.ఎస్.ఎస్. శేఖర్ , రిజర్వు ఇన్‌స్పెక్టర్లు వి. నాగేశ్వరరావు, ఎస్.వి.రమణ , సబ్ ఇన్‌స్పెక్టర్ నాయుడు , మైక్యూర్ ఆసుపత్రి వైద్యులు డాక్టర్ రతన్ సింగ్, ఏజీఎం వి.శ్రీనివాస్, మేనేజర్ ప్రసన్న , గౌరీనాయుడు తదితరులు పాల్గొన్నారు.

14న కేవీ మహదేవన్ సంగీత విభావరి



విశాఖపట్నం, న్యూస్‌లీడర్ ఘంటసాల స్పోర్ట్స్ అండ్ కల్చరల్ అసోసియేషన్ అధ్వర్యంలో ఈ నెల 14న ప్రఖ్యాత సినీ సంగీత దర్శకులు కె.వి.మహదేవన్‌కు స్వర నీరాజనం పేరిట సినీ సంగీత విభావరి నిర్వహిస్తున్నట్లు అసోసియేషన్ వ్యవస్థాపక కార్యదర్శి చెన్నా తిరుమలరావు తెలిపారు. ప్రఖ్యాత సినీ సంగీత దర్శకులు కె.వి.మహదేవన్ జయంతి సందర్భంగా నిర్వహించనున్న కార్యక్రమానికి సంబంధించి రూపొందించిన గోడపత్రికను రాష్ట్ర మానవ వనరుల శాఖ మంత్రి గంటా శ్రీనివాసరావు నగరంలోని ఓ హోటల్‌లో సోమవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా చెన్నా తిరుమలరావు మాట్లాడుతూ ఈ నెల 14న సాయంత్రం 6 గంటలకు దాబాగార్డెన్స్ ప్రేమసమాజం ఆడిటోరియంలో మహదేవన్ స్వరపరచిన చిత్రగీతాలతో నిర్వహించనున్న సినీ సంగీత విభావరిలో నగరానికి చెందిన గాయనీగాయకులు పలు గీతాలతో అలరిస్తారన్నారు. ఆరోజు జరిగే కార్యక్రమానికి పలువురు సినీ, రాజకీయ ప్రముఖులు హాజరు కానున్నారన్నారు. కార్యక్రమంలో వికసం గౌరవాధ్యక్షులు కొణతాల రాజు, గాయని ఇందిర సాహిణిలు పాల్గొన్నారు.

యువతకు చేరువగా ఆకాశవాణి

ఆకాశవాణి స్టేషన్ డైరెక్టర్ సత్యనారాయణ మూర్తి



పుస్తకాన్ని ఆవిష్కరిస్తున్న కాకరపర్తి సత్యనారాయణమూర్తి

విశాఖపట్నం, న్యూస్‌లీడర్ : గ్రామీణ యువతకు చేరువయ్యే విధంగా ఆకాశవాణి తన సేవలను అందిస్తోందని ఆకాశవాణి కేంద్రం స్టేషన్‌డైరెక్టర్ కాకంపర్తి సత్యనారాయణ మూర్తి అన్నారు. సోమవారం ఉదయం తన కార్యాలయంలో కృష్ణవీర్ అభిషేక్, డాక్టర్ కె.శాంతి, ఆదిత్యలు రాసిన' ఎమోషనల్ ఇంటిలిజెన్స్ డ్రివెన్ ఎమోషనల్ లాంగ్వేజ్ టీచింగ్' పుస్తకాన్ని ఆయన ఆవిష్కరించారు. అనంతరం మాట్లాడుతూ వత్తిడిరహితంగా ఆసక్తిదాయకంగా తరగతి గది బోధన విధానం ఉండాలన్నారు. తద్వారా గ్రామీణ అభ్యాసకులకు సైతం ఎంతో ఉపయుక్తంగా నిలుస్తుందన్నారు.కార్యక్రమంలో అభిషేక్, డాక్టర్ కె.శాంతి, బి.వి.కె చైతన్య, వి.వి.ఎస్ పద్మిని, ఎల్.శ్రావణి, నిఖిత తదితరులు పాల్గొన్నారు.

డాక్టరేట్ అందుకున్న 'అర్పిత' గణగళ్ళ



డాక్టరేట్ అందుకుంటున్న విజయకుమార్

విశాఖపట్నం, న్యూస్‌లీడర్ : ప్రముఖ సాంస్కృతిక, సామాజిక సేవా సంస్థ 'అర్పిత' వ్యవస్థాపకులు గణగళ్ళ విజయ్‌కుమార్ 'డాక్టరేట్' పట్టాను అందుకున్నారు. హైదరాబాద్‌లోని హోటల్ దసపల్లాలో జరిగిన కార్యక్రమంలో తమిళనాడు మాజీ గవర్నర్ కొణిజేటి రోశయ్య చేతులమీదుగా ఈ గౌరవాన్ని పొందారు. అమెరికాలోని కాలిఫోర్నియాకు చెందిన యూనివర్సియల్ థియలాజికల్ ఓపెన్ యూనివర్సిటీ వివిధ రంగాలకు చెందిన ప్రముఖులను గుర్తించి ఏటా 10 మందికి డాక్టరేట్ పట్టాలను అందజేస్తుంది. ఇందులో భాగంగా 2018 సంవత్సరానికిగాను కళ, సేవా రంగాల్లో విజయ్ కుమార్ ప్రతిభను గుర్తించి ఈ అవార్డును అందజేసినట్లు విజయ్ కుమార్ తెలిపారు. ఇండియా నుంచి ఎంపికైన 10మందిలో ఆంధ్ర రాష్ట్రం నుంచి ఈయనతోపాటు రాజకీయ రంగం నుంచి దేవాదాయ, ధర్మాదాయ శాఖ మాజీ మంత్రివర్యులు పైడికొండల మాణిక్యాలరావు 'డాక్టరేట్' అందుకోవటం విశేషం. 1999 సం॥లో ఈయన రచించిన 'వైజాగ్ టూరిస్ట్ గైడ్' పుస్తకాన్ని నాటి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆవిష్కరించగా 2005లో 'ది వైజాగ్' డాక్యుమెంటరీ చిత్రాన్ని నాటి గవర్నర్ సుశీల్ కుమార్ షిండే రవీంద్రభారతిలో సిడిను ఆవిష్కరించి పర్యాటక రంగంపై ప్రభుత్వం చేయాల్సిన పనిని విజయ్ కుమార్ చేయటంలో అభినందనలు అందుకున్నారు.

నీరవ్ రాజీ ఆఫర్‌ను తిరస్కరించిన పీఎన్‌బీ



ఢిల్లీ:
పంజాబ్ నేషనల్ బ్యాంకు(పీఎన్‌బీ)లో వెలుగుచూసిన రూ.12,600కోట్ల కుంభకోణం దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించిన విషయం తెలిసిందే. ఈ కేసులో ప్రధాన నిందితుడిగా ఆరోపణలు ఎదుర్కొంటున్న వజ్రాల వ్యాపారి నీరవ్ మోదీ విదేశాల్లో ఉంటున్నారు. అయితే ఈ కేసులో రాజీ చేసుకునేందుకు ప్రయత్నించిన నీరవ్‌మోదీకి పంజాబ్ నేషనల్ బ్యాంకు గట్టి వార్నింగ్ ఇచ్చింది. ఇందులో ఎలాంటి రాజీలు కుదరవని.. వెంటనే తమ దగ్గర తీసుకున్న డబ్బు మొత్తం కట్టాల్సిందేనని తేల్చి చెప్పింది.

పీఎన్‌బీ నుంచి తీసుకున్న మోసపూరిత లెటర్ ఆఫ్ అండర్ టేకింగ్(ఎల్‌వోయూ)లతో నీరవ్‌మోదీ తదితరులు విదేశాల్లోని భారతీయ బ్యాంకుల నుంచి వేల కోట్ల రుణాలు తీసుకున్న విషయం తెలిసిందే. ఈ రుణాల మొత్తం విలువ రూ. 12వేల కోట్ల పైనే. దీంతో నీరవ్‌మోదీ, ఆయన బంధువైన మెహుల్ ఛోక్సీ తదితరులపై సీబీఐ, ఈడీ కేసులు నమోదయ్యాయి. అయితే ఈ కేసులో రాజీకొచ్చేందుకు నీరవ్ గత నెలలో పీఎన్‌బీకి ఒక ఈమెయిల్ పంపినట్లు తెలుస్తోంది. అప్పుల కింద రూ. 2000కోట్ల విలువైన నగలు, రూ. 200కోట్ల డిపాజిట్లు, రూ. 50కోట్ల విలువైన స్థిరాస్తులు తీసుకుని రాజీకి రావాలని కోరినట్లు ఈ మెయిల్ సారాంశం. అయితే ఇందుకు పీఎన్‌బీ ససేమిరా అన్నట్లు సమాచారం. ఈ మేరకు గతవారం బ్యాంకు జనరల్ మేనేజర్ అశ్విని వాట్స్ నీరవ్‌మోదీకి ఈ మెయిల్‌కు సమాధానమిచ్చారు.

'మీరు ఎంత మొత్తంలో బ్యాంకును మోసం చేశారో మీకు తెలుసు. కానీ ఇప్పుడు మీరు అందులో కొంత మాత్రమే కడతానంటున్నారు. అంతేగాక మిగతా డబ్బులు ఎప్పుడు ఇస్తారో కూడా చెప్పట్లేదు. రాజీ కోసం మీరు చెప్పిన ఆస్తుల వివరాల్లో ఎలాంటి విశ్వసనీయత లేదు. మీరు మొత్తం డబ్బు కట్టాల్సిందే. కొన్నేళ్లుగా బ్యాంకును మోసం చేస్తూ మా డబ్బును దుర్వినియోగం చేశారు. అయినప్పటికీ బ్యాంకు ఎలాంటి న్యాయపరమైన చర్యలు తీసుకోదు అని మీరు ఎలా అనుకుంటున్నారు. పైగా పీఎన్‌బీ కేసు పెట్టడం వల్ల, సీబీఐ కేసుల వల్ల మీ బ్రాండ్ పేరు చెడిపోతుంది అని మమ్మల్ని ఆరోపిస్తున్నారు. అసలు నిజం చెప్పాలంటే.. నీరవ్‌మోదీ అనే బ్రాండ్‌ను నిర్మించుకుందే మా బ్యాంకు డబ్బులతో కదా'అని పీఎన్‌బీ తన ఈ మెయిల్‌లో స్పష్టం చేసింది.



47 విమానాలను రద్దు చేసిన ఇండిగో

ముంబయి:
విమానయాన సంస్థ ఇండిగో మంగళవారం దేశీయంగా 47 విమానాలను రద్దు చేసింది. విమానయాన నియంత్రణ సంస్థ (డీజీసీఏ) ప్రాట్ అండ్ విట్నీ ఇంజిన్ల వైఫల్యాల నేపథ్యంలో ఎ320 నియో విమానాలను నిలిపివేస్తోంది. ఇప్పటికే ఇండిగోకు చెందిన 8విమానాలను, గో ఎయిర్ సంస్థ నిర్వహిస్తున్న 3 విమానాలను డీజీసీఏ నిలిపేసింది. విమానాల నిలిపివేత ఇంకా కొనసాగుతోంది. ఈ నేపథ్యంలో ఇండిగో మార్చి 13న దేశీయంగా తిరగాల్సిన 47 విమానాలను రద్దు చేసింది. ఈ విషయాన్ని ఇండిగో తమ వెబ్‌సైట్‌లో పేర్కొంది. దిల్లీ, ముంబయి, హైదరాబాద్, చెన్నై, కోల్‌కతా, బెంగళూరు, పట్నా, శ్రీనగర్, భువనేశ్వర్, అమృత్‌సర్, గువహటి తదితర నగరాల నుంచి వెళ్లాల్సిన విమానాలు కొన్ని రద్దైనట్లు తెలిపింది. సోమవారం అహ్మదాబాద్ నుంచి కోల్‌కతాకు 186మందితో వెళ్లిన ఎ320 నియో విమానం గాల్లోకి ఎగిరిన అనంతరం ఇంజిన్లలో ఒకటి విఫలం కావడంతో అత్యవసరంగా వెనక్కి మళ్లించారు. బయల్దేరిన 40 నిమిషాల్లోనే తిరిగి అహ్మదాబాద్ చేరుకుంది. ప్రయాణికులంతా సురక్షితంగా ఉన్నారు. ఈ ఘటన జరిగిన కొన్ని గంటల్లోనే డీజీసీఏ ప్రాట్ అండ్ విట్నీ ఇంజిన్ల వైఫల్యాలున్న ఎ320 నియో విమానాలు నిలిపివేత ప్రారంభించింది. ఈఎస్ఎన్450 కన్నా ఎక్కువ ఉన్న పీడబ్ల్యూ1100 ఇంజిన్లు కలిగిన ఎ320 నియో విమానాలను తక్షణమే నిలిపేయాలని సోమవారం డీజీసీఏ ఆదేశించింది. విమానాల భద్రతను దృష్టిలో ఉంచుకొని ఈ నిర్ణయం తీసుకున్నట్లు డీజీసీఏ తెలిపింది. నిన్న ఇండిగో, గోఎయిర్‌కు చెందిన 11 విమానాలు నిలిపేయడంతో దేశవ్యాప్తంగా వందలాది మంది ప్రయాణికులు నిలిచిపోయారు. ఇండిగో ప్రతి రోజూ దాదాపు 1000 విమానాలు నడుపుతోంది. దేశీయ విమానయాన రంగంలో ఇండిగోకు 40శాతం మార్కెట్ షేర్ ఉంది. గోఎయిర్‌కు 10శాతం మార్కెట్ షేర్ ఉంది.

ఉ.కొరియాతో సమావేశానికి ట్రంప్ షరతులు



వాషింగ్టన్:
ఉత్తర కొరియా అధ్యక్షుడు కిమ్ జాంగ్ ఉన్, అమెరికా అధ్యక్షుడు ట్రంప్ సమావేశం నిర్వహించాలంటే ప్యోంగ్యాంగ్‌లో ఉత్తర కొరియా చేసిన వాగ్దానాలు, క్షిపణుల తయారీ, అణ్వాయుధాల తయారీ వంటివి నిలిపివేయాలని వైట్‌హౌస్ ప్రెస్ సెక్రటరీ సాండర్స్ తెలిపారు. గతవారం జాతీయ భద్రతా సలహాదారు దక్షిణ కొరియా ప్రతినిధి బృందం, అమెరికా అధ్యక్షుడు ట్రంప్‌ను ఉత్తరకొరియా అధ్యక్షుడు కిమ్‌జాంగ్ ఉన్ సమావేశానికి ఆహ్వానించినట్లు పేర్కొన్న సంగతి తెలిసిందే. ఈ సమావేశానికి తాము ఆసక్తిగా ఎదురుచూస్తున్నామని, అయితే ఉత్తర కొరియా చేసిన వాగ్దానాలను నిలబెట్టుకొవాల్సివుందని అన్నారు. ఈ సమావేశాలను అనేక స్థాయిలలో నిర్వహించడానికి సన్నాహాలు చేస్తోందన్నారు. అంతర్గత విధానానికి సంబంధించినది కావడంవల్ల ఈ పూర్తి వివరాలు వెల్లడించలేనని ఆమె తెలిపారు.

ఇస్రో కీలక కంప్యూటర్‌లోకి చొరబడిన హ్యాకర్...

ధ్రువీకరించిన భారత్, ఫ్రాన్స్ శాస్త్రవేత్తలు



ఇస్రో:
ఇస్రో అంతరిక్షంలోని ఉపగ్రహాలను ట్రాక్ చేసే ఇస్రో టెలిమెట్రీ, ట్రాకింగ్ అండ్ కమాండ్ నెట్ వర్క్ (ఇస్ ట్రాక్) హ్యాకర్ల చేతికి చిక్కిందని శాస్త్రవేత్తలు అనుమానిస్తున్నారు. 2017 డిసెంబర్ లో 'ఎక్స్ ట్రీమ్ ర్యాట్' అనే మాల్ వేర్ ను శాస్త్రవేత్తలు గుర్తించారు. దీనిని తొలగించేందుకు ఫ్రాన్స్ కు చెందిన సాఫ్ట్ వేర్ నిపుణుడు రాబర్ట్ బాప్టిస్ట్ ను రప్పించారు. సర్వర్లను పరిశీలించిన ఆయన 'ఎక్స్ ట్రీమ్ ర్యాట్ మాల్ వేర్' పూర్తిగా సర్వర్లలోకి ప్రవేశించలేదని తేల్చారు. దీంతో అది ఏ విభాగంలో చేరిందో ఆ విభాగం కంప్యూటర్ల పోర్ట్ ను మూసేశారు.

కాగా, హ్యాకింగ్ కు గురైన కీలక కంప్యూటర్ పోర్ట్ ను.. ఇస్రో రాకెట్ల ప్రయోగంతో పాటు, ప్రయోగించిన ఉపగ్రహాలను పరిశీలించేందుకు వినియోగిస్తారు. ఉపగ్రహాలను ప్రయోగించే సమయంలో రాకెట్లు విడిపోవడానికి ఉపయోగించే కంప్యూటర్ ను దీనికి అనుసంధానిస్తారు. శోధన్ సెర్చ్ ఇంజిన్ ను ఉపయోగించినప్పుడు ఈ వైరస్ ఇతర కంప్యూటర్లపై దాడిచేసే అవకాశం ఉందని నిపుణులు భావిస్తున్నారు. కాగా, వాణిజ్య అవసరాలకు వినియోగించే రిమోట్ యాక్సెస్ ట్రోజెన్ ను 'ఎక్స్ ట్రీమ్ ర్యాట్' అంటారు.

హ్యాకర్లు గూఢచర్యానికి, కీలక సమాచారం తస్కరించేందుకు దీనిని వినియోగిస్తుంటారని నిపుణులు చెబుతున్నారు. ఈ మాల్ వేర్ కి చెందిన చాలా ర్యాట్లు డార్క్ నెట్ సైట్లలో ఉచితంగా, లేదా విక్రయానికి అందుబాటులో ఉంటాయని వారు వెల్లడించారు. ఒకసారి కంప్యూటర్ లోకి చొరబడ్డ ర్యాట్లు, అక్కడ తిష్టవేసి, అందులోని కీలక సమాచారాన్ని హ్యాకర్ కు అందిస్తుందని అన్నారు. ఆ కంప్యూటర్ యాక్సెస్ హ్యాకర్ చేతికి అందిన తరువాత, దానిని విక్రయించడం, లేదా దుర్వినియోగం చేయడం హ్యాకర్ ఇష్టంపై ఆధారపడి ఉంటుందని వారు వెల్లడించారు.

ఇస్రోలోని కంప్యూటర్‌లో తిష్టవేసిన ఎక్స్ ట్రీమ్ ర్యాట్ మాల్ వేర్ కూడా కీలక కంప్యూటర్ లోని సమాచారం, దాని యాక్సెస్ వివరాలు హ్యాకర్ చేతికి అందించి ఉంటుందని అనుమానిస్తున్నారు. దీంతో ఆ విభాగాన్ని మూసేశారు. దీనిని భారత్, ఫ్రాన్స్ లకు చెందిన పరిశోధకులు ధ్రువీకరించారు. కాగా, ఈ మాల్ వేర్లు సాధారణంగా విద్యుత్తు, పెట్రోలియం రిఫైనింగ్ వ్యవస్థలపై దాడి చేస్తుంటాయని, ఇస్రోపై కూడా దాడి చేయడంపై పరిశోధన చేస్తున్నామని వారు తెలిపారు.

వైభవంగా కోయిల్‌ఆళ్వార్ తిరుమంజనం



తిరుమల :
తిరుమల శ్రీవారి ఆలయశుద్ధిలో భాగంగా కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం మంగళవారం ఉదయం వైభవంగా జరిగింది. ఈ నెల 18న ఉగాది ఆస్థానం జరగనున్న నేపథ్యంలో తితిదే సిబ్బంది ఈ కార్యక్రమాన్ని చేపట్టారు. ఉదయం 6 గంటలకు శ్రీవారి దర్శనం నిలిపివేసి ఆలయ అధికారులు, సిబ్బంది మహోయజ్ఞంలా శుద్ధి కార్యక్రమాన్ని చేపట్టారు. ఉదయం 11 గంటలకు శాస్త్రోక్తంగా శ్రీవారికి పూజలు చేసి అనంతరం భక్తులకు దర్శనం కల్పించనున్నారు. తితిదే ఈవో అనిల్‌కుమార్ సింఘాల్, జేఈవో శ్రీనివాసరాజు, ఆలయ అర్చకులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

రెండేళ్లు నష్టపోయా...పరిహారమివ్వండి

'లవ్ జీహాద్' హదియా డిమాండ్



కేరళ:
ఓ ముస్లిం యువకుడ్ని పెళ్లి చేసుకున్నందుకు సుదీర్ఘ న్యాయపోరాటం చేసిన 'లవ్ జీహాద్' హదియా కేరళ రాష్ట్ర ప్రభుత్వం నుంచి నష్టపరిహారం డిమాండ్ చేస్తోంది. రాష్ట్ర హైకోర్టు తన పెళ్లిని రద్దు చేసిన తర్వాత తాను చాలా నష్టపోయానని, తన తల్లిదండ్రులకు దూరమయ్యానని ఆమె వాపోయింది. "నేను నా తల్లిదండ్రుల నుంచి నష్టపరిహారం కోరినట్లు మీడియాలో పలు వార్తలు వచ్చాయి. అవన్నీ పూర్తిగా అవాస్తవం. నేను రాష్ట్ర ప్రభుత్వం నుంచి నష్టపరిహారాన్ని కోరుతున్నాను" అని హదియా కోజికోడ్‌లో నిన్న విలేకరులకు తెలిపింది. రెండున్నరేళ్ల పాటు తాను న్యాయపోరాటం చేశానని ఆమె గుర్తు చేసింది. తాను అక్షరాలా గృహనిర్బంధానికి గురయ్యానని ఆమె వాపోయింది. తన జీవితంలో రెండేళ్ల విలువైన జీవితాన్ని కోల్పోయానని ఆమె ఆవేదన వ్యక్తం చేసింది. తన తల్లిదండ్రులు తనకు హాని తలపెడుతారని తాను భావించడం లేదని, కానీ వారు కొంతమంది జాతి వ్యతిరేక శక్తుల చేతిలో కీలుబొమ్మలుగా మారారని ఆమె వ్యాఖ్యానించింది.

18న అండమాన్‌లో అల్లూరి విగ్రహ ఆవిష్కరణ

14న అండమాన్‌కు పడాల పయనం



రాజమహేంద్రవరం:
రాష్ట్ర అల్లూరి సీతారామరాజు యువజన సంఘం, అండమాన్‌లోని ఆంధ్రా అసోసియేషన్ సంయుక్త ఆధ్వర్యంలో అండమాన్ ఆంధ్రా అసోసియేషన్ భవనం ప్రాంగణంలో నూతనంగా ఏర్పాటుచేస్తున్న 'విప్లవజ్యోతి' అల్లూరి సీతారామరాజు నిలువెత్తు విగ్రహాన్ని ఈనెల 18వ తేదీ ఉగాది పర్వదినం నాడు ఆవిష్కరిస్తున్నట్లు రాష్ట్ర అల్లూరి సీతారామరాజు యువజన సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు పడాల వీరభద్రరావు ఒక ప్రకటనలో తెలియ జేసారు. ఈ సందర్భంగా 14వ తేదీ బుధవారం అండ మాన్ బయల్దేరి వెళ్ళతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్ర మంలో అండమాన్ లెఫ్టినెంట్ గవర్నర్ అజయ్‌కుమార్ సింగ్, పార్లమెంట్ సభ్యులు బిష్ణు పదరాయ్, ఎస్.పి. అమృత ముఖ్యఅతిధులుగా పాల్గొంటారన్నారు. విగ్రహదాత మంతెన వెంకట సత్యనారాయణరాజు (పల్లంకుర్రు బాబు) (అమలాపురం), శిల్పి రాజ్‌కుమార్ వడయార్ (కొత్తపేట), అల్లూరి యువ జన సంఘం కార్యనిర్వా హక అధ్యక్ష కార్యద ర్శులు వబ్బలరెడ్డి సుబ్రహ్మ ణ్యం (కె.డి. పేట), యిళ్ల శ్రీకాంత్ (బెంగు ళూరు) లతో సహా 20 మందికిపైగా పలు ప్రాంతాల నుండి బయల్దేరి వెళ్ళతున్నట్లు పడాల పేర్కొన్నారు. విగ్రహ ఆవిష్కరణ సందర్భంగా అండమాన్ పోర్టు బ్లెయిర్‌లో వున్న ఆంధ్రా అసోసియేషన్ హాలులో 17,18,19 తేదీల్లో మూడు రోజులుపాటు ఉత్సవాలుగా నిర్వహిస్తు న్నారని, ఈ ఉత్సవాల్లో అండమాన్ నికోబార్ దీవుల్లో నివశి స్తున్న తెలుగు ప్రజలందరూ పాల్గొంటారని పడాల తెలిపారు.

పైలట్ చేసిన తప్పుతోనే 49 ప్రాణాలు పోయాయి



నేపాల్:
నేపాల్ లోని త్రిభువన్ ఇంటర్నేషనల్ ఎయిర్ పోర్టులో రన్ వేపై నుంచి పక్కకు జారి, మంటల్లో చిక్కుకుని 49 మంది ప్రాణాలు పోయిన ఘటన వెనుక పైలట్ తప్పిదముందని ప్రాథమిక విచారణలో వెల్లడైనట్టు నేపాల్ విమానయాన శాఖ వర్గాలు వెల్లడించాయి. ఈ విమానం క్రాష్ ల్యాండింగ్‌లో మరో 22 మంది తీవ్ర గాయాల పాలైన సంగతి తెలిసిందే. రన్ వేపై దిగుతూ విమానం స్కిడ్ అయిందని, అపై పక్కనే ఉన్న పొలాల్లోకి వెళ్లిపోయి మండిపోయిందని నేపాల్ పోలీస్ ప్రతినిధి మనోజ్ నాపేన్ వెల్లడించారు. గడచిన 25 సంవత్స రాల్లో నేపాల్ లో జరిగిన అతిపెద్ద విమాన ప్రమాదం ఇదేనని అన్నారు. విమానాశ్రయంలో దక్షిణపు వైపు నుంచి ల్యాండ్ అయ్యేందుకు పైలట్ కు అనుతి ఇవ్వగా, దాన్ని పట్టించుకోని పైలట్ ఉత్తరం వైపు నుంచి ల్యాండిం గ్‌కు ప్రయత్నించాడని నేపాల్ డీజీసీఏ అధికారి సంజీవ్ గౌతమ్ వెల్లడించారు. ఎయిర్ ట్రాఫిక్ కంట్రోల్ నుంచి వెళ్లిన సూచనలనూ పైలట్ పట్టించుకోలేదని ఆరోపిం చారు. ఘటనపై పూర్తి స్థాయి విచారణ కొనసాగుతుం దని తెలిపారు. ఈ విమానంలో నేపాల్, బంగ్లాదేశ్ వాసు లతో పాటు కొందరు చైనా, మాల్దీవుల పౌరులు కూడా ఉన్నారని అన్నారు.


రూ. 9 కోట్లు కొట్టేసిన ఘనుడు!

ముంబై:
కేవలం రూ. 13 వేలు (200 డాలర్లు) పరిమితితో స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా జారీచేసిన విదేశీ ట్రావెల్ కార్డును వాడి 1.41 మిలియన్ డాలర్ల (సుమారు రూ. 9.10 కోట్లు) షాపింగ్ చేసిన ఘటన బ్యాంకు అధికారుల ఫిర్యాదుతో వెలుగులోకి వచ్చింది. విచారణ ప్రారంభించిన సీబీఐ వర్గాలు వెల్లడించిన వివరాల ప్రకారం, యలమంచిలి సాఫ్ట్ వేర్ ఎక్స్ పోర్ట్స్ అనే కంపెనీ, ముంబైలోని ఎస్బీఐ ఎన్నారై శాఖ నుంచి 2016లో ఫారిన్ ట్రావెల్ కార్డుల్ని కొనుగోలు చేసింది. సదరు సంస్థ పేరిట బ్యాంకు ఈ కార్డులను జారీ చేసింది.

యలమంచిలి సంస్థ విదేశాలకు వ్యాపారాల నిమిత్తం వెళ్లే వాళ్లకు వీటిని అందిస్తుంటుంది. అయితే, ఓ వ్యక్తికి జారీచేసిన మూడు కార్డుల బ్యాలెన్స్ లో కుట్ర పూరితంగా మార్పులు చేసి నాలుగు బ్రిటిష్ ఈ కామర్స్ వెబ్ సైట్ల ద్వారా రూ. 9.10 కోట్ల మేర షాపింగ్ చేసిన విషయాన్ని యలమంచిలి సాఫ్ట్ వేర్ ఎక్స్ పోర్ట్స్ గుర్తించి బ్యాంకు దృష్టికి తీసుకెళ్లింది. దీంతో రంగంలోకి దిగిన బ్యాంకు ఐటీ సిబ్బంది, మూడు నెలల వ్యవధిలో మొత్తం 374 లావాదేవీలు జరిగినట్లు గుర్తించారు. ఒరాకిల్ డేటాబేస్ ద్వారా బ్యాలెన్స్‌లో మార్పులు చేసి ఈ మోసానికి పాల్పడినట్లు అనుమానిస్తున్నారు. సీబీఐ విచారణ జరుపుతోంది.

సస్పెండ్ చేసినా ఫర్వాలేదు

నిరసనలను కొనసాగించండి : ఎంపీలతో చంద్రబాబు



ఢిల్లీ:
పార్లమెంట్ వేదికగా గడచిన వారం రోజులుగా టీడీపీ సభ్యులు చేస్తున్న నిరసనలను కొనసాగించాలని ఏపీ సీఎం చంద్రబాబునాయుడు పిలుపునిచ్చారు. మంగళవారం ఆయన ఢిల్లీలో ఉన్న టీడీపీ ఎంపీలతో టెలీకాన్ఫరెన్స్ నిర్వహించిన ఆయన, భవిష్యత్ కార్యాచరణపై దిశానిర్దేశం చేశారు. ఎంపీలు ఎవరకూ నిశబ్దంగా కూర్చోవద్దని, కలసికట్టుగా రాష్ట్ర ప్రజల మనోభావాలను తెలిపేలా నిరసనలు చేపట్టాలని అన్నారు. కేంద్రం నుంచి వచ్చిన నిధులు, రావాల్సిన నిధుల వివరాలతో పాటు యూసీలు, డీపీఆర్ లన్నీ ఆన్ లైన్లో అందుబాటులో ఉంచామని, వాటిని ఎంపీలు వాడుకోవాలని అన్నారు. సభ నుంచి సస్పెండ్ చేసినా ఫర్వా లేదని, బయటకు వచ్చి మరింత ఉద్ధృతంగా పోరాడా లని అన్నారు. ఏ పార్లమెంట్ లో అయితే ఏపీకి అన్యాయం జరిగిందో, అదే పార్లమెంట్ లో రాష్ట్రానికి న్యాయం జరగాల్సిందేనని చంద్రబాబు అభిప్రాయ పడ్డారు. జగన్ ఆర్థిక నేరస్థుడని చెబుతూ, ప్రధాని కార్యా లయం చుట్టూ ఆయన తన కేసుల్లో రెండో ముద్దాయిగా ఉన్న విజయసాయిరెడ్డిని తిప్పిస్తున్నారని ఆరోపించారు.

వైసీపీ, బీజేపీకే కాంగ్రెస్ గతే..




అమరావతి :
రాష్ట్ర విభజన చేసిన కాంగ్రెస్‌కు పట్టిన గతే వైసిపి, బిజెపిలకు పడుతుందని బుద్ద వెంకన్న అన్నారు. మంగళవారం అసెంబ్లీలోని మీడియా పాయింట్‌లో ఆయన విలేకరులతో మాట్లాడారు. ప్రజల మనోభా వాలను దెబ్బతీసేలా కేంద్రం వ్యవహరిస్తోందన్నారు. రాష్ట్రంపై కేంద్రం కక్షసాధింపు చర్యలకు పాల్పడుతుం దన్నారు. ప్రజల సెంటిమెంట్‌ను పట్టించుకోవాల్సిన అవసరం లేదంటూ అరుణ్ జైట్లీ అన్నట్లే ఇప్పుడు రైల్వే జోన్ ఇవ్వడం కుదరదంటూ చెప్పారన్నారు. వైసిపి, బిజెపిల మధ్య రహస్య ఒప్పందం కుదిరిందని విమర్శించారు. చీకటి ఒప్పందంలో భాగంగా బిజెపి నేతలెవరు జగన్‌ను విమర్శించట్లేదని, జగన్ కూడా ముఖ్యమంత్రి చంద్రబాబును విమర్శిస్తున్నారే తప్ప ప్రధానిని విమర్శించట్లేదని పేర్కొన్నారు.

రాష్ట్రంపై మోడీకి ఎందుకంత కక్ష అని ప్రశ్నించారు. సిఎం అపాయింట్‌మెంట్ ఇవ్వకుండా ఆర్థిక నేరస్తుడికి అపాయింట్మెంట్ ఇవ్వడాన్ని ప్రజలు గమనిస్తున్నారన్నారు. మైనారిటీల పక్షాన నిలిచినందుకే చంద్రబాబును అనగదొక్కాలని కేంద్రం చూస్తోందని, చంద్రబాబును ఎవరూ అణగదొక్కలేరని అన్నారు. ప్రధాని పదవి కంటే కూడా తెలుగు ప్రజలే ముఖ్యమని చంద్రబాబు భావించారన్నారు. జగన్ ఆడించినట్లు బిజెపి నేతలు ఆడుతున్నారన్నారు.

ఎస్ బీఐ ఖాతాదారులకు ఊరట...

కనీస నిల్వ లేకపోతే ఇకపై చార్జీలు స్వల్పమే


ఏప్రిల్ 1 నుంచి అమలు



ఢిల్లీ:
స్టేట్ బ్యాంకు ఆఫ్ ఇండియా ఖాతాదారులకు భారీ ఊరట లభించింది. ఖాతాల్లో కనీస బ్యాలన్స్ లేకపోతే విధించే చార్జీలను బ్యాంకు 75 శాతం వరకు తగ్గిస్తూ నిర్ణయం తీసుకుంది. మెట్రో, అర్బన్ ప్రాంతాల్లోని బ్యాంకు శాఖల్లో ఈ చార్జీలు రూ.50గా ఉండగా, ఇకపై రూ.15గా అమలవుతుంది. దీనికి జీఎస్టీ అదనం. కనీస నిల్వలో 75 శాతానికి పైగా లేకపోతేనే ఈ చార్జీ వర్తిస్తుంది. ఒకవేళ 50 శాతానికి కంటే తక్కువగా ఉంటే అప్పుడు చార్జీ రూ.10 మాత్రమే. సెమీ అర్బన్, గ్రామీణ ప్రాంతాల్లోని శాఖల్లో గరిష్టంగా (75 శాతానికి పైగా బ్యాలన్స్ లేని సందర్భంలో) ఉన్న రూ.40 చార్జీ రూ.12, రూ.10కి తగ్గించడం జరిగింది. ఈ చార్జీలకు జీఎస్టీ అదనం. సవరించిన చార్జీలు ఏప్రిల్ 1 నుంచి అమల్లోకి రానున్నాయి. ఈ చార్జీల తగ్గింపుతో 25 కోట్ల కస్టమర్లకు ఉపశమనం కలగనుంది. ఏడాది క్రితమే సేవింగ్స్ ఖాతాల్లో కనీస బ్యాలన్స్ లను పెంచుతూ, వీటి నిర్వహణలో విఫలమైతే నెలవారీ జరిమానాలను బ్యాంకు నిర్ణయించిన విషయం విదితమే.


సాయిపల్లవి "ఫిదా" కాదు

యూట్యూబ్ ప్రచారంపై గంటా కౌంటర్



విశాఖపట్నం, న్యూస్‌లీడర్:
రాష్ట్ర మానవ వనరులశాఖా మంత్రి గంటా శ్రీనివాసరావు తనయుడు, సినీ నటుడు రవితేజ, "ఫిదా" ఫేమ్ సాయిపల్లవి ప్రేమలో పడ్డాడని, ఆమెను ఒప్పించేందుకు తన తండ్రినే రంగంలోకి దించారంటూ "యూట్యూబ్"లో హల్‌ఛల్ చేయడంతో పాటు వాటి సారాంశాన్ని "లీడర్" దినపత్రికలో "గంటా ఇంట పెళ్లి గంట" శీర్షికను ప్రచురించిన విషయం విధితమే. ఈ మేరకు ఎట్టకేలకు మంత్రి గంటా శ్రీనివాసరావు మీడియా ముందుకు వచ్చారు. తన కుమారుడికి, సాయిపల్లివికి ఎలాంటి ప్రేమ వ్యవహారం లేదని స్పష్టం చేశారు. ఇది తప్పుడు ప్రచారమని చెప్పుకొచ్చారు. ఇలాంటి పుకార్లకు తాను స్పందించనని, అయితే ప్రముఖులకు మచ్చపడేలా వస్తున్న ఇలాంటి ఉదంతంపై వార్తాకథనాలు వెలవడడం, ప్రజల్లో సందేహాలు కలగడంతోనే తాను మీడియా ముందుకు వచ్చి దీన్ని ఖండిస్తున్నట్టు పేర్కొన్నారు. తన కుమారుడికి వివాహం జరిగిందన్న విషయాన్ని కూడా మరచి ఇలా ప్రచారం చేయడం తగదని మంత్రి గంటా పేర్కొన్నారు. ఈ విషయాన్ని టీవీ9 ద్వారా వెల్లడించారు. యూట్యూబ్ సమాచారం ప్రకారం మంత్రి గంటా కుమారుడు రవితేజ, ఫిదా సినీ కథానాయికి సాయిపల్లవిపై మనస్సు పారేసుకున్నారని, అది నేరుగా ఆమెతో చెప్పారంటూ ప్రచారం జరుగుతోంది. ఇప్పటికే మంత్రి నారాయణ కుమార్తెను వివాహమాడిన రవితేజకు ఒక కుమారుడు కూడా వున్నప్పటికీ, తన మామ బాటలో రెండో వివాహానికి కూడా సిద్ధమైనట్టు సామాజిక మాధ్యమాల్లో జోరుగా ప్రచారం జరిగిన విషయం విధితమే. అయితే ఇంత పెద్ద ఎత్తున ఈ వ్యవహారం హల్‌ఛల్ చేస్తున్నా మంత్రి గంటా గాని, పిల్లనిచ్చిన మామ, రాష్ట్ర మంత్రి నారాయణ గాని దీనిని ఖండించకపోవడంతో యూట్యూబ్‌లో ఈ విషయం హల్‌చల్ చేస్తూనే వుంది. అయితే మంత్రి గంటా శ్రీనివాసరావు ఈ ప్రచారం ఉత్తుత్తివేనంటూ కొట్టి పారేశారు. అస్సలు అలాంటిదేదీ లేదంటూ కౌంటర్ ఇచ్చారు.

అరాచక శక్తులను ఉపేక్షించం: కేసీఆర్



హైదరాబాద్:
రాజకీయ నాయకుల ముసుగులో ఇష్టం వచ్చినట్లు ప్రవర్తిస్తామంటే ప్రభుత్వం చూస్తూ ఊరుకోదని ముఖ్యమంత్రి కేసీఆర్ హెచ్చరించారు. నిన్న అసెంబ్లీలో గవర్నర్ ప్రసంగం సమయంలో కాంగ్రెస్ నేతలు ప్రవర్తించిన తీరు సిగ్గుచేటని అన్నారు. గత సమావేశాల్లో విపక్షాలు ఎన్నిరోజులు కోరితే అన్ని రోజులు సభ నిర్వహించామని.. ఈసారి కూడా అదే విధంగా నిర్వహిస్తామని చెప్పినా వారు తొలిరోజు ఆందోళన చేపట్టడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. బీఏసీ సమావేశంలో అన్నింటికీ ఒప్పుకుని సభలోకి రాగానే ఆందోళన చేయడాన్ని ఏ రకంగా అర్థం చేసుకోవాలని ప్రశ్నించారు. సభలో ఇష్టం వచ్చినట్లు ప్రవర్తిస్తే చూస్తూ ఊరుకోవాలా?అని నిలదీశారు. కాంగ్రెస్ సభ్యులు సభలో చేసిన రచ్చ అంతా టీవీల ద్వారా ప్రపంచమంతా చూసిందన్నారు. హెడ్‌సెట్ తగిలి మండలి ఛైర్మన్ కన్నుకు దెబ్బ తగిలితే ఆయన నాటకమాడుతున్నారంటూ కాంగ్రెస్ నేతలు ఆరోపణలు చేయడం సిగ్గుచేటన్నారు.

ఆ రీమేక్ పైన కన్నేసిన వెంకీ



ఈ రోజుల్లో రీమేక్ కథలకు డిమాండ్ చాలానే ఉంది. ఏ మాత్రం పాజిటివ్ టాక్ వచ్చినా కూడా మన హీరోలు చేయడానికి సై అంటున్నారు. ముఖ్యంగా కెరీర్ కొంచెం కష్టకాలంలో ఉన్నప్పుడు రీమేక్ కథలు చాలా ఉపయోగపడతాయి. చాలా మంది టాలీవుడ్ హీరోలు ఆ ఫార్ములాను చాలానే ఉపయోగించారు. ఇకపోతే గత కొంత కాలంగా రీమేక్ కథలను ఎక్కువగా తీస్తోన్న హీరో విక్టరీ వెంకటేష్ అని అందరికి తెలిసిన విషయమే. అయితే ఎంత ట్రై చేసినా కూడా వెంకటేష్ బౌన్స్ బ్యాక్ అవ్వడం లేదు. పరభాషాలో సక్సెస్ అయిన కథలను తెలుగులో సక్సెస్ ఫుల్ గా దించలేకపోతున్నాడు. ఇక ప్రస్తుతం తేజ దర్శకత్వంలో ఒక డిఫెరెంట్ మూవీని చేస్తున్నాడు. ఆట నాదే వేట నాదే అనే ఆ సినిమా షూటింగ్ ప్రస్తుతం శరవేగంగా జరుగుతోంది. అయితే ఈ సినిమాతో పాటు వెంకీ మరో మలయాళం రీమేక్ ని కూడా చేయడానికి సిద్ధపడినట్లు తెలుస్తోంది. మలయాళం స్టార్ హీరో మమ్ముంటి హీరోగా చేసిన ది గ్రేట్ ఫాదర్ అనే సినిమాను తెలుగులో రీమేక్ చేయాలనీ వెంకీ ఆలోచిస్తున్నాడట. ఇప్పటికే కోలీవుడ్ లో విక్రమ్ ఆ సక్సెస్ స్టోరీని తెరకెక్కించడానికి సన్నాహకాలు చేసుకున్నాడు. ఒరిజినల్ స్టోరీని తెరకెక్కించిన హనీఫ్ తమిళ్ రీమేక్ ని డైరెక్ట్ చేయబోతున్నాడని తెలుస్తోంది. విక్రమ్ కూడా విజయాన్ని చూసి చాలా కాలమవుతోంది. మరి తెలుగులో సినిమాను ఎవరు డైరెక్ట్ చేస్తారో చూడాలి.



మళ్లీ ఆ రిస్క్ చేయలేను

ఢిల్లీపై తనకున్న ప్రత్యేక అభిమానాన్ని చాటుకుంది గోవా బ్యూటీ ఇలియానా. ఢిల్లీలో స్ట్రీట్ ఫుడ్, రోడ్లు తనకు ఎంతో ఇష్టమంటోంది. అవకాశం దొరికితే ఢిల్లీ గల్లీల్లో చాట్ తినే ఛాన్స్ మాత్రం మిస్ చేసుకోనంటోంది. "నాకు ఢిల్లీలో బంధువులు, స్నేహితులు ఎవరూ లేరు. కేవలం షూటింగ్ పని మీద వచ్చి వెళ్తుంటాను. ఇక్కడి ఫుడ్ అంటే నాకు చాలా ఇష్టం. కొన్ని సార్లు ఎయిర్ పోర్ట్‌కు వెళ్లే దారిలో మధ్యలో ఆగి చాట్ తినేదాన్ని. కానీ మళ్లీ ఆ రిస్క్ చేయలేను. అయి తే ఈసారి ఎవరూ గుర్తుపట్ట కుండా వెరైటీగా డ్రెస్ వేసుకొని, బయటకు వెళ్లి చాట్ తినాలని ఉంది."కేవలం ఢిల్లీ వంటకాలు మాత్రమే కాదు, ఢిల్లీ రోడ్స్ కూడా తనకు ఎంతో ఇష్టమంటోంది ఇలియానా. ఢిల్లీలో కారు నడపడం తనకు చాలా ఇష్టమని, కానీ కేవలం రాత్రిళ్లు మాత్రమే ఆ పని చేస్తానని, ఎందుకంటే పగటి పూట ఢిల్లీలో ట్రాఫిక్ చుక్కలు చూపిస్తుందని అంటోంది. తన అప్ కమింగ్ బాలీవుడ్ మూవీ 'రైడ్' ప్రమోషన్ కోసం ఢిల్లీ వెళ్లిన ఈ బ్యూటీ.. సోషల్ మీడియాపై కూడా రియాక్ట్ అయింది. చాలామంది నెటి జన్స్ నారో-మైండ్ తో ఉంటారం టోంది."నా సోషల్ మీడియా ఎకౌంట్స్ లో నేను ఎక్కువగా రియాక్ట్ అవ్వను. ఎందుకంటే చాలామంది నాలా బోల్డ్‌గా ఆలోచించరు. సంకుచితంగా ఆలోచిస్తుంటారు. అందుకే నేను సోషల్ మీడియాలో ఎక్కువగా రియాక్ట్ అవ్వను.

లీకులపై మహానటి సీరియస్



మహానటి సినిమా కీలక సంగతులు చిరకాలంగా లీక్ అవుతూనే వున్నాయి. నిన్నటికి నిన్న నాగచైతన్య మహానటి సినిమాలో అక్కినేనిగా నటించబోతున్నారన్న వార్త బయటకు రావడంతో యూనిట్ అలెర్ట్ అయింది. నిర్మాతల్లో ఒకరైన స్వప్న దత్ ఈ విషయమై ఆరా తీయడం ప్రారంభించారట. అసలు ఆది నుంచీ మహానటి విషయాలు ఎలా లీక్ అవుతున్నాయన్న దానిపై స్వప్న యూనిట్ జనాలను అడిగారట. సినిమాకు పనిచేస్తున్న ఓ కీలక వ్యక్తి నుంచి లీక్ లు అవుతున్నాయని స్వప్న దత్ కు ఫీడ్ బ్యాక్ వచ్చిందట. ఇప్పటిదాకా మీడియా జనాలకు ఆ వ్యక్తి నుంచే లీకులు వెళ్లాయని యూనిట్ సభ్యులు స్వప్న దత్ దగ్గర అనుమానం వ్యక్తం చేసారట. ఆమె కూడా 'తనకు అదే అనుమానం వుందని, కానీ ఆ వ్యక్తి అలా చేస్తారా' అన్న అభిప్రాయంతో వున్నానని అన్నారట. ఇకపై ఈ విషయంలో ఎలా కట్టుదిట్టం చేయాలా? అన్నదానిపై కూడా స్వప్న దత్ సమాలోచనలు సాగించినట్లు తెలుస్తోంది.



విశాఖను మరువలేను



ఆత్మీయబంధం-విడదీయలేని అనుబంధం
ఉద్యోగ సహచరులు కాదు కుటుంబ బంధువులు
రైటర్స్ అకాడమీ ఆత్మీయ సభలో సీనియర్ పాత్రికేయుడు సతీష్‌బాబు

విశాఖపట్నం,న్యూస్‌లీడర్: విశా ఖను విడిచివుండలేనని ఇక్కడి సహ చరులుతో కుటుంబ బంధుత్వం ఏర్పడిందని, నెలకు ఒక్కసారైనా విశాఖ వచ్చి తన సహచర కుటుం బంతో గడుపుతానని ఏబీఎన్ ఆంధ్రజ్యోతి రీజనల్‌కో ఆర్డినేటర్ సతీష్‌బాబు తెలిపారు. మంగళవారం స్థానిక హెూటల్లో రైటర్స్ అకాడమీ ఆధ్వర్యంలో ఆత్మీయవీడ్కోలు సభ నిర్వహించారు. సతీష్‌బాబు విశాఖప ట్నంలో గత 9సంవత్సరాలుగా ఏబీఎన్ ఆంధ్రజ్యోతి రీజనల్ కో ఆర్డినేటర్‌గా ఎలక్ట్రానిక్ మీడియాలో తనసేవలందించి బదిలీపై విజయ వాడ ఆంధ్రజ్యోతి సెంట్రల్ డెస్క్‌కు ప్రింట్ మీడియాకు వెళుతున్న సందర్భంగా ఈసభ నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడు తూ విశాఖను విడిచి వెళ్ళాల్సిన పరిస్థితులు వివరించారు. గత సంవత్సర కాలంగా ఎండీ గారికి అభ్యర్థన పెట్టుకుంటే ఇప్పటికి బదిలీ చేశార న్నారు. తన సహచర పాత్రికేయులంతా ఒక కుటుంబంలా ఎప్పుడు అవసరమొచ్చినా ఆదుకుంటూ తనకు ఉద్యోగ, వ్యక్తిగతంగా తగిన ప్రోత్సాహమందించారన్నారు. బదిలీకావాలని అధిష్టానానికి లెటర్ పెడితే వెంటనే డెస్క్ నుంచి 'సతీష్ నీకు ట్రాన్స్‌ఫర్ కి ఎండీ గారు ఒప్పుకున్నారు. మరోసారి ఆలోచించుకో' అని నాకు మరలా మరో చాన్స్ కూడా ఇచ్చారన్నారు. ఆంధ్రజ్యోతిలో ఇలా మరో చాన్స్ దొరికిన వ్యక్తిని బహుశా తనేనేమో అనే అనుమానం వ్యక్తంచేశారు. గతంలో ఎలక్ట్రానిక్ మీడియాకు రాకముందు ప్రింట్ మీడియాలో పనిచేశానని తనని విశాఖ కు ఎలక్ట్రానిక్ మీడియాకు బదిలీపై వెళ్ళమన్నప్పుడు తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశానని గత జ్ఞాపకాలు గుర్తుచేశారు. మరలా ప్రింట్ మీడియాకి వెళ్ళడం ఆనందంగా వుందన్నారు. విలేఖర్లతో కంటేకూడా ఫోటోగ్రా ఫర్లతో, వీడియో జర్నలిస్టులతో గడపటం తనకెంతో ఇష్టమన్నారు. ఈ9సంవత్సరాల కాలంలో చెయ్యకూడదనుకున్నా చాలా వార్తలు చేశా నని, లీడర్ వంటి పత్రికల్లో వచ్చిన చాలా వార్తలని స్టోరీల రూపంలో చేశానన్నారు. ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్టులు హేయమైన పోటీని తీసుకుని ప్రజల్ని చానల్స్ వీక్షిం చేందుకు దూరంచేస్తున్నారని, ఈవిదానాన్ని మార్చుకోవాలని తోటి మిత్రులకు సూచించారు. తనకి వ్యక్తిగత విభేదాలు ఎవ్వరితో లేవని, వృత్తిరీత్యా విభేదాలుం దేవన్నారు. వార్తలరీత్యా విభేదాలు రాకపోతే ఆజర్నలిస్ట్ వార్తకోసం ఆలోచిస్తున్నాడా లేదా అనే సందేహం కూడా కలుగుతోంద న్నారు. తనకు కోపం, అసహనం చాలా ఎక్కువని, విశాఖ వచ్చాక చాలా అదులోకి వచ్చాయన్నారు. విశాఖ చాలా ప్రశాంత వాతావరణమని ఇక్కడ పనిచేసే భాగ్యం కలగడం తన అదృష్టమన్నారు. రైటర్స్ అకాడమీ వ్యవస్థాపకుడు వివి రమణమూర్తి మాట్లాడుతూ సతీష్ వంటి ఉత్తమ జర్నలిస్ట్ విశాఖ వదిలి వెళ్ళిపోవడం చాలా భాదాకరమని , అతి త్వరలో మరలా విశాఖ కు రావాలని ఆకాంక్షిస్తున్నానన్నారు. ఎప్పుడు ఫోన్ చేసినా ఏదో ఒక పుస్తకం కావాలని మాత్రమే అడుగుతాడన్నారు. నిరంతరం చదువుతూనే వుంటాడన్నారు. వార్త రాసేటప్పుడు దానికోసం క్షుణ్ణంగా చదివి తరువాత వార్త రాసే గుణం సతీష్‌లో వుందన్నారు. ప్రింట్ మీడియాలో వున్న ఉద్యోగసంతృప్తి ఎలక్ట్రానిక్ మీడియాలో వుండదన్నారు. వక్తలు మాట్లాడుతూ సతీష్‌తో వారికి వున్న వ్యక్తిగత, వృత్తిపరమైన అనుబంధాల్ని పంచుకున్నారు. సతీష్ నిరంతర విద్యార్థిఅని ఎంత ఎదిగినా ఒదిగివుండే స్వభావమని తెలిపారు. సతీష్ మంచి ఎనలిస్ట్ అని ఎలక్షన్‌లు వచ్చే ఈసమీప కాలంలో ఆంధ్రజ్యోతికి సతీష్ సేవలు చాలా అవసరమన్నారు. చత్తీస్‌ఘడ్, సీలేరు, చింతపల్లి వంటి సదూర గ్రామీణ, గిరిజన ప్రాంతాలకు వెళ్ళి వార్తలు సేకరించే వాడన్నారు. ఈకార్యక్రమంలో జర్నలిస్టులు ప్రభాకర శర్మ, శివశంకర్, యుగందర్ రెడ్డి, గంట్ల శ్రీనుబాబు, ఆనంద్, విజయ్, రామచంద్రరావు, శ్రీదేవి, అనూరాధ, రామ్, సాంభశివరావు, శ్రీరాం, యర్రా శ్రీనివాసరావు, ఈశ్వర్రావు, సుమిత్, శ్రీనుబాబు, ప్రసాద్, కూర్మారాజు, నాని, ఈశ్వర్‌చౌదరి తదితరులు పాల్గొన్నారు.

అఖిల్.. ఇది నిజమేనా..



పెద్ద నిర్మాత అన్నాక కేవలం బారి బడ్జెట్ సినిమాలే కాకుండా కొంచెం చిన్న తరహా సినిమాలను కూడా చేస్తుండాలి. అప్పుడే మంచి నిర్మాతగా గుర్తింపు తెచ్చుకుంటారు. ప్రస్తుతం అదే తరహాలో తన బ్యానర్‌కి గుర్తింపు తెచ్చుకుంటున్నారు నిర్మాత భోగవల్లి ప్రసాద్ గారు. ప్రభాస్ - పవన్ కళ్యాణ్ - జూనియర్ ఎన్టీఆర్ వంటి హీరోలతో చేసిన ఆయన లేటెస్ట్ ట్రెండ్ హీరోలతో కూడా సినిమాలను నిర్మిస్తున్నారు. రీసెంట్‌గా వరుణ్ తేజ్‌తో తొలిప్రేమ సినిమాను నిర్మించి మంచి హిట్ అందుకున్నారు. శర్వానంద్ తో కూడా వర్క్ చేయడానికి సిద్దపడుతున్నారు. ఇకపోతే మరో కుర్ర హీరోతో కూడా సినిమా చేయాలనీ గత కొన్ని రోజులుగా ఈ బడా నిర్మాత ప్రయత్నాలు చేస్తున్నట్లు తెలుస్తోంది. ఆ కుర్ర హీరో మరెవరో కాదు. అక్కినేని వారసుడు అఖిల్. తొలి రెండు సినిమాలతో కొంచెం తడబడ్డ ఈ హీరో నెక్స్ట్ అయినా మంచి బాక్స్ ఆఫీస్ హిట్ అందుకోవాలని చూస్తున్నాడు. అయితే రీసెంట్ గా వీరిద్దరి మధ్య చర్చలు జరుగగా అఖిల్ దాదాపు 10 కోట్ల వరకు రెమ్యునరేషన్‌ని అడుగుతున్నట్లు తెలుస్తోంది. ఒకవేళ భోగవల్లి ప్రసాద్ గ్రీన్ సిగ్నల్ ఇవ్వకుంటే అన్నపూర్ణ స్టుడియోలోనే అఖిల్ సినిమాను తెరకెక్కించాలని ప్లాన్ చేస్తున్నట్లు సమాచారం.

కానీ ప్రసాద్ గారు అఖిల్ తో ఒక మంచి సినిమా చేయాలనీ స్ట్రాంగ్ గా డిసైడ్ అయ్యారట. అయితే అఖిల్ మాత్రం ఆ స్థాయిలో రెమ్యునరేషన్ ని అడుగుతుండడంతో కొంచెం ఆలోచనలో పడినట్లు టాక్.

కట్టప్పకు కూడా విగ్రహం



బాహుబలి సినిమాలో బాహుబలి మాత్రమే ఫేమస్ కాదు, అందులో నటించిన భళ్లాల దేవ, కట్టప్ప, శివగామి లాంటి పాత్రలు కూడా చాలా పాపులర్ అయ్యాయి. మరి అలాంట ప్పుడు ఒక్క బాహుబలికే విగ్రహం పెడితే ఎలా..? అందుకే ఇప్పుడు కట్టప్పకు కూడా విగ్రహం పెట్టాలని నిర్ణయించారు. అది కూడా లండన్ లోని టుస్సాడ్స్ మ్యూజియంలో. అవును.. లండన్ లోని ప్రతిష్టాత్మక మేడమ్ టుస్సాడ్స్ మ్యూజియంలో కట్టప్ప పాత్రలో ఉన్న సత్యరాజ్ మైనపు విగ్రహాన్ని ప్రతిష్టించ బోతున్నారు. ఈ మేరకు మ్యూజియం నిర్వహకులు సత్యరాజ్ కు సమాచారం అందించారు. త్వరలోనే వచ్చి కొల తలు తీసుకుంటామని తెలిపారు. ఇప్పటివరకు రజనీకాంత్, కమల్ హాసన్ కు కూడా దక్కని అరుదైన గౌరవం సత్యరాజ్‌కు లభించింది. ఇంకా చెప్పాలంటే టుస్సాడ్స్ మ్యూజియంలోకి ఎంటరవుతున్న మొట్టమొ దటి కోలీవుడ్ ప్రముఖుడు సత్యరాజ్. టుస్సాడ్స్ మ్యూజి యంకు సంబంధించి ఈమధ్యే బ్యాంకాక్ లో ఓ బ్రాంచ్ తెరిచారు.



అభిమానులే అసలు కారణం

ఒకప్పుడు సినిమాకు కెప్టెన్ దర్శకుడు అనేవారు. దర్శకుడు ఏది చెబితే అదే రైట్. ఒక్క పాయింట్ కూడా మార్చడానికి ఎవ్వరికి అధికారం ఉండేది కాదు. ఇప్పటికి కూడా కొంత మంది అలాంటి వారు ఉన్నారు. కానీ కొంత మంది దర్శకులు మాత్రమే. క్రేజ్ అంతా హీరోకి వచ్చే సరికి దర్శకుడి రేంజ్ కొంత తగ్గుతుందనే టాక్ ఇండస్ట్రీలో నడుస్తోంది. ఇకపోతే రీసెంట్ గా నాని నేను ఈ స్థానంలో ఉండడానికి కారణం ప్రేక్షకులే అంటున్నాడు. అంతే కాకుండా దర్శకుల గురించే కూడా చెప్పాడు. సగటు ప్రేక్షకుడు ఎప్పుడైనా సరే హీరోని అలాగే ఇతర నటీనటులు ఎవరనే విషయాన్ని మాత్రమే ఎక్కువగా చూస్తాడు. దాదాపు 95% అలానే ఉంటుంది. అంతే గాని సెట్ లను అలాగే బ్యాక్ గ్రౌండ్ టెక్నీషియన్లను కాదని చెప్పాడు. మెయిన్ గా ఆ కథకు హీరో కరెక్ట్ గా సెట్ అయ్యాడా లేదా అనేదే మెయిన్ పాయింట్. నన్ను జనాలు ఆదరించారు అనే పాయింట్ లో చెప్పాడు. ముందు అభిమానులు అనే స్థాయిలో నాని తన ప్రేమను చాటుకున్నాడు. ఎందుకంటే తన కెరీర్ లో చాలా హిట్టు సినిమాలకు దర్శకత్వం వహించింది దాదాపు కొంచెం చిన్న దర్శకులే. డైరెక్టర్ ఎవరా అని ప్రేక్షకులు నా సినిమాను చూడలేదు. నాపై అభిమానంతో ఆ విధంగా ఆలోచించకుండా ఆదరించారు. గొప్ప పేరున్న దర్శకులతో అవకాశాలు వచ్చినప్పటికీ కథలు నచ్చక రిజెక్ట్ చేశాను. కథ నాకు చాలా ముఖ్యమని..పెద్ద దర్శకుల సినిమాలు కూడా బోల్తా కొడుతున్నాయని నాని రీసెంట్ గా ఇచ్చిన ఇంటర్వ్యూలో తెలిపాడు. మొత్తంగా నాని ముందు అభిమానులే నా సక్సెస్ కి కారణం అని చెప్పాడు.

Printed, Published and Owned by V.V.Ramana Murthy and Printed at LEADER PRESS, 58-14-109/5, Block No. 113 A, VUDA Layout, Marripalem, Visakhapatnam - 530009, A.P. and Published at 47-10-7/3, Diamond Park Junction, Visakhapatnam - 530016, A.P.
EDITOR - V.V. RAMANA MURTHY, **RNI NO: 72163/99, Registered Postal Regd. No. - VSP/211/2015-17 E-MAIL andhraleader@gmail.com, Telephone Nos. 0891-6660599, 98488 49832**

సంచలన వార్తాపత్రిక
లీడర్

ఘనంగా మోదమాంబ తీర్థం



బుచ్చెయ్యపేట, న్యూస్‌లీడర్: మండలంలోని వడ్డాది పాత సినిమా హాలు వద్ద వెలసియున్న మోదమాంబ అమ్మవారి తీర్థ మహోత్సవం మంగళవారం ఘనంగా నిర్వహించారు. భక్తులు అమ్మవారిని దర్శించుకుని, పసుపు, కుంకుమ, చీర, జాకెట్టు సమర్పించి తమ మొక్కులు తీర్చుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ ప్రాంగణం వద్ద విద్యుద్దీపాలంకరణ చేశారు. పాలు సాంస్కృతిక ప్రదర్శనలు ఏర్పాటు చేశారు.

ఉపాధ్యాయ అవార్డులకు
దరఖాస్తులు పంపించాలి

నాతవరం, న్యూస్‌లీడర్

ఉపాధ్యాయ అవార్డుల కోసం మండలంలోని వివిధ పాఠశాలల్లో పని చేస్తున్న ఉపాధ్యాయుల తమ దరఖాస్తులు ఈ నెల 14వ తేదీ లోగా ఎంఇఒ కార్యాలయానికి పంపించాలని ఎంఇఒ అమృతకుమార్ కోరారు. 15ఏళ్లు పూర్తి చేసిన వారు 20 సంవత్సరాల సర్వీసు పూర్తి చేసి హెచ్ఎంలు వెంటనే దరఖాస్తులు అందించాలన్నారు. జాతీయ స్థాయి ఉత్తమ ఉపాధ్యాయులు అవార్డుకు అర్హులను గుర్తించి రాష్ట్ర విద్యాశాఖ కమిషనర్ సత్కరించడానికి నిర్ణయించారన్నారు. ఈ నెల 16లోగా ఉపాధ్యాయులు తమ వివరాలు డిఇఒ కార్యాలయానికి కూడా పంపించవచ్చునన్నారు.

ఎస్సీ కార్పొరేషన్ నిధుల గురించి తెలుసుకోవాలి

రోలుగుంట, న్యూస్‌లీడర్

మండలంలో ప్రతీ గ్రామంలోను ఎస్సీ కార్పొరేషన్ నుండి వచ్చే నిధులు గురించి ప్రజలకు తెలియజేయాలని ఎస్సీ కార్పొరేషన్ విభాగ అధిపతి ఎలిషా అన్నారు. మండల పరిషత్ కార్యాలయంలో మండలంలో గల ఎస్సీ కార్పొరేషన్ అనుసంధానకర్తలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎలిషా మాట్లాడుతూ ప్రజలకు కార్పొరేషన్ నుండి వచ్చే నిధుల గురించి తెలియజేయాలని వారు కోరారు.

గిరిజనుల అదృశ్యంపై
ఐటీడీఏ పీఓకు ఫిర్యాదు

రావికమతం, న్యూస్‌లీడర్

గిరిజనుల అదృశ్యంపై కేసు నమోదుకు నిరాకరిస్తున్న పోలీసులపై చర్యలు తీసుకోవాలని జెడ్.జోగుంపటే గ్రామానికి చెందిన పాంగి చంద్రన్న పాడేరు ఐటిడిఏ పిఒకు రవిసుభాష్‌కు ఫిర్యాదు చేశారు. జెడ్.జోగుంపేట, ఆర్అర్‌పురం గ్రామాలకు చెందిన ఐదుగురు గిరిజనులను తెలంగాణలోని వనపర్తి జిల్లా కొత్తకోట మండలంలోని వొలుసుపల్లి అడ్డాకుల వద్ద మట్టి పనులు చేయడానికి నెల్లూరుకు చెందిన కాంట్రాక్టర్ కృష్ణంరాజు ఒప్పందంపై గత నెల 27న తీసుకువెళ్లారు. అదే గ్రామానికి చెందిన గిరిజనుడు శంకర్ తుని రైల్వేస్టేషన్ వరకూ వారిని తీసుకువెళ్లి కాంట్రాక్టర్కుకు అప్పగించారు. ఇందులో పాంగి బాల్జి(57), మాలపర్తి రామయ్యదొర పనులకు వెళ్లలేదని కాంట్రాక్టర్, శంకర్‌కు ఫోన్ చేశారు. దీంతో గ్రామ పెద్ద చంద్రయ్య పని ప్రదేశానికి వెళ్లి తప్పిపోయిన వారి ఆచూకీ కోసం ప్రయత్నించారు. ఫలితం లేకపోవడంతో అక్కడి పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేయడానికి వెళ్లారు. వారు కేసు నమోదుకు నిరాకరించడంతో తిరిగి ఇంటికి చేరుకొని కొత్తకోట పోలీస్‌స్టేషన్‌కు ఫిర్యాదు చేయడానికి వెళ్లారు. అక్కడ కూడా కేసు నమోదు చేయకపోవడంతో ఐటిడిఏ పిఒకు ఫిర్యాదు చేశారు.

క్విజ్ పోటీల విజేత వమ్మవరం

రావికమతం, న్యూస్‌లీడర్

కొత్తకోట ఉన్నత పాఠశాల వార్షికోత్సవం సందర్భంగా నిర్వహించిన క్విజ్ పోటీల్లో వమ్మవరం విద్యార్థులు ప్రథమ స్థానంలో నిలిచారు. హెచ్ఎం మాధవి ఆధ్వర్యంలో పాఠశాల 59వ వార్షికోత్సవంలో భాగంగా 11 పాఠశాలలకు చెందిన విద్యార్థులకు క్విజ్ పోటీలు నిర్వహించారు. పోటీల్లో వమ్మవరం ప్రథమ స్థానం దక్కించుకోగా, కొత్తకోట మెయిన్ స్కూల్ ద్వితీయ స్థానంలో నిలిచింది.

సామూహిక మరుగుదొడ్లకు ఏర్పాట్లు



మాట్లాడుతున్న తహసీల్దార్

మాడుగుల, న్యూస్‌లీడర్

మాడుగుల గ్రామంలో సంత జరిగే ప్రాంతంలోను, జనసంచారం కలిగే ఉండే ప్రాంతాల్లో సామూహిక మరుగుదొడ్లు నిర్మించడానికి జింటోఫైన్స్ అండ్ ఎక్స్‌పోర్టు అండ్ ఇన్‌పోర్టు కంపెనీ ముందుకు వచ్చిందని మాడుగుల తహసీల్దార్ లోకవరపు రామారావు విలేకరులకు చెప్పారు. మంగళవారం ఉదయం మాడుగుల మాజీ సర్పంచ్ దంగేటి సూర్యారావు ఆధ్వర్యంలో ఆయన సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడారు. అయితే ఈ సంస్థ కేవలం మరుగుదొడ్లు నిర్మించడానికే మాత్రమే ముందుకు వచ్చిందని, కానీ ప్రస్తుతం అందరికి ఉపయోగపడే విధంగా మంచినీటి సమస్య తీర్చేందుకు మినరల్ వాటర్ ట్యాంక్ ఏర్పాటు చేయడానికి వారితో మాట్లాడి తన వంతు కృషి చేస్తానని తహసీల్దార్ తెలిపారు. ఈ సందర్భంగా దంగేటి సూర్యారావు మాట్లాడుతూ ప్రస్తుతం సంత జరిగే ప్రాంతంలోను, కొబ్బరితోటవీధిలోను మరుగుదొడ్లు నిర్మించేందుకు ఏర్పాట్లు చేస్తున్నామని తెలిపారు. అయితే మంచినీటి సమస్య దృష్టిలో పెట్టుకొని తక్కువ ధరకే మంచినీటిని అందించేందుకు మినరల్ వాటర్ ట్యాంకును ఏర్పాటు చేయాలని తహసీల్దార్ రామారావును దంగేటి సూర్యారావు కోరారు. కార్యక్రమంలో సీనియర్ అసిస్టెంట్ పి.లక్ష్మీకాంత్, విఆర్ఒలు ఆర్.అప్పారావు, ఎం.రాజేశ్వరరావు పాల్గొన్నారు.

మోదమాంబ కాలనీలో సీసీ రోడ్ల నిర్మాణాలు



మాడుగుల, న్యూస్‌లీడర్

మాడుగుల మోదమాంబ కాలనీలో సిసి రోడ్ల నిర్మాణ పనులను సర్పంచ్ దంగేటి వెంకటలక్ష్మి, పంచాయతీ సభ్యులు గొరిపట్టపు జగన్నాధరావు ఆధ్వర్యంలో పనులు ప్రారంభమయ్యాయి. మంగళవారం ఉదయం సర్పంచ్ దంగేటి వెంకటలక్ష్మి మాట్లాడుతూ ప్రస్తుతం మోదమాంబ కాలనీలో సుమారు 200 మీటర్ల సిమెంట్ రోడ్లు నిర్మిస్తున్నామని, ఎన్ఆర్ఇజిఎస్ నిదుల నుండి ఆరు లక్షల నిధులతో పనులు జరుగుతున్నాయని చెప్పారు. ప్రస్తుతం ఈ పనులు జరిగిన వెంటనే మిగతా సిమెంట్ రోడ్ల నిర్మాణ పనులు పూర్తి చేస్తామని వార్డు సభ్యులు జగన్నాధరావు తెలిపారు.

ఉగాది రోజున జగత్‌గురు బ్రహ్మశ్రీ సుభాష్‌పత్రిజి మాడుగల రాక

మాడుగుల, న్యూస్‌లీడర్

ఈ నెల 18 ఉదయం 5 గంటల నుండి సాయంత్రం 5 గంటల విశ్వకాంతి పిరమిడ్ జ్ఞాన శక్తి కేంద్రం ఆవరణలో ఉగాది సంబరాలు నిర్వహిస్తున్నామని నిర్వాహకులు శ్రీవీరజగదీశ్వరి, వెంకటరెడ్డి మంగళవారం ఉదయం తెలిపారు. ఈ కార్యక్రమానికి జగద్గురు బ్రహ్మశ్రీ సుభాష్‌పత్రిజీ హాజరవు తున్నారని, తప్పనిసరిగా ప్రతీ ఒక్కరూ హాజరు కావాలని వారు కోరారు.

రాష్ట్రంకు ప్రత్యేక హోదా ఇవ్వాలి

సిపిఐ జిల్లా కార్యదర్శి బాలేపల్లి వెంకటరమణ

నాతవరం, న్యూస్‌లీడర్



మాట్లాడుతున్న సిపిఐ జిల్లా కార్యదర్శి వెంకటరమణ

ప్రత్యేక హోదా, వెనుకబడిన ఉత్తరాంధ్ర, రాయలసీమ జిల్లాలకు ప్రత్యేక ప్యాకేజి, విశాఖపట్నంకు రైల్వేజోన్, గిరిజన విశ్వవిద్యాలయంను వెంటనే ప్రకటించాలని సిపిఐ జిల్లా కార్యదర్శి బాలేపల్లి వెంకటరమణ అన్నారు. నాతవరంలో సిపిఐ సమావేశం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గన్న వెంకటరమణ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ప్రత్యేక హోదా ఇస్తామని చెప్పి మోసం చేసిందన్నారు. గత నాలుగు సంవత్సరాలుగా సిపిఐ ఆధ్వర్యంలో అనేక దఫాలుగా పోరాటాలు చేశామన్నారు. ఈ నెల 5వ తేదీ నుండి 8వ తేదీ వరకు ఢిల్లీకి ఆంధ్రప్రజల ఘోష వినిపించామన్నారు. వీటన్నింటిని ప్రతిఫలంగా బిజెపి రాష్ట్ర మంత్రులు కామినేని శ్రీనివాస్, మాణిక్యాలరావులు రాజీనామా చేశారన్నారు. అయితే వారు ఎన్‌డిఎలో ఉంటామని చెప్పడం శోచనీయమన్నారు. నిజంగా మీరు ప్రజల పక్షాన ఉంటే వెంటనే పోరాటాలకు ముందుకు రావాలన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు అఖిలపక్షం ఏర్పాటు చేసి ప్రధానమంత్రి దగ్గరకు తీసుకువెళ్లాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. చంద్రబాబునాయుడు అధికారంలోకి వచ్చిన తర్వాత మూడు పర్యాయాలు భాగస్వామ్య సదస్సు ఏర్పాటు చేశారు ఈ మూడు సదస్సుల్లో ఎన్ని పెట్టుబడులు వచ్చాయి. దాని ద్వారా ఎంత మందికి ఉపాధి అవకాశాలు కల్పించారో శ్వేతపత్రాన్ని విడుదల చేయాలని సిపిఐ తరపున డిమాండ్ చేస్తున్నామన్నారు. త్రిపురలో లెనిన్ విగ్రహాన్ని కూల్చడం సరైంది కాదన్నారు. అటువంటి వారిపై చర్యలు తీసుకోవాలన్నారు. బిజెపి యొక్క ఇటువంటి చర్యలను ప్రజలు చూస్తున్నారన్నారు. దీనికి వ్యతిరేకంగా పోరాటాలు ఉధృతం చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు డిసిహెచ్.రాజుబాబు, సిపిఐ జిల్లా సమితి సభ్యులు షేక్ రజాక్, సిపిఐ నాతవరం మండల కార్యదర్శి అజయ్‌బాబు, సిపిఐ జిల్లా మహిళా సమాఖ్య కార్యదర్శి భవాని, సిపిఐ మండల సమితి సభ్యులు ఎం.రాజు, వి.అప్పారావు, వి.మాణిక్యం, కె.నాగేశ్వరరావు, డి.కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

ఇళ్ల స్థలాలు మంజూరు చేయాలని ధర్నా




ధర్నా చేస్తున్న దృశ్యం

నర్సీపట్నం, న్యూస్‌లీడర్

ఇళ్ల స్థలాలు మంజూరు చేసి పట్టాలు ఇవ్వాలని, ఎన్టీఆర్ గృహాలు మంజూరు చేయాలని డిమాండ్ చేస్తూ లోక్‌జనశక్తి పార్టీ జిల్లా అధ్యక్షులు రాజాన వీర.సూర్యచంద్ర ఆధ్వర్యంలో నర్సీపట్నంలో మంగళవారం భారీ ఎత్తన ధర్నా నిర్వహించారు. ముందుగా ఆర్డీవో కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించి నర్సీపట్నం భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా సూర్యచంద్ర మాట్లాడుతూ నర్సీపట్నం నియోజకవర్గంలో నాలుగు మండలాల్లో గల నిరుపేదలను గుర్తించి, అర్హులైన వారికి సొంత గ్రామాల్లో ప్రభుత్వ స్థలాల్లో లబ్ధిదారునికి 2 సెంట్ల ఇళ్ల స్థలాన్ని మంజూరు చేయాలన్నారు. అదే విధంగా పట్టాలు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ స్థలం లేని గ్రామాల్లో గ్రామ రైతుల నుం డి ఇళ్ల స్థలాల కొరకు ప్రభుత్వం మెట్టు భూమి కొనుగోలు చేసి పట్టాలు ఇచ్చిన ఎన్టీఆర్ గృహాలు ప్రధానమంత్రి ఆవాస యోజన పథకం ద్వారా గృహాలు మంజూరు చేసి నర్సీపట్నం నియోజకవర్గంలో గల అన్ని కులాల వర్గాల పేదవారికి ఇళ్ల స్థలాలతో గృహాలు ఇప్పించాలని ఆయన డిమాండ్ చేశారు. అదే విధంగా నాతవరం మండలం జిల్లేడిపూడి గ్రామ పంచాయతీ శివారు వై.వెంకయ్యపాలెం గ్రామంలో శ్మశాన వాటిక ప్రభుత్వం మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల నిరుపేదలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

ఉపాధి కూలీలకు సౌకర్యాలు కల్పించాలి

గొలుగొండ, న్యూస్‌లీడర్



ఉపాధి కూలీలతో మాట్లాడుతున్న ఎంపిడిఒ సువర్ణరాజు

ఉపాధి పనులు జరుగుతున్న ప్రదేశాల్లో తాగునీరు, నీడ, వసతి సౌకర్యాలు కూలీలకు అందుబాటులో ఉంచే విధంగా చర్యలు చేపట్టాలని ఎంపిడిఒ సువర్ణరాజు అన్నారు. సోమవారం మండలంలో ఆయన రావణాపల్లి, పాకలపాడు, ఏటిగైరంపేట గ్రామాల్లో జరుగుతున్న ఉపాధి పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన కూలీలు ఉద్దేశించి మాట్లాడుతూ పనులు జరుగుతున్న చోట కూలీలు మస్టరులు వేయించుకోవాలన్నారు. పూర్తిస్థాయిలో పనులు చేసుకొని వేసవి అలవెన్సులును కూలీలందరూ పొందాలన్నారు. ఈ కార్యక్రమంలో విఆర్‌పి సత్తిబాబు, కూలీలు పాల్గొన్నారు.

ఒంటిపూట బడుల్లో తరగతులు నిర్వహిస్తే చర్యలు

ఎంఇఒ అప్పారావు

రావికమతం, న్యూస్‌లీడర్

ప్రభుత్వ ఆదేశాల మేరకు అన్ని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లో ఈ నెల 12 నుంచే ఒంటి పూట బడులు నిర్వహించాలని ఎంఇఒ కాగిత అప్పారావు అన్నారు. ఈ సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ నిబంధనలు అతిక్రమిస్తే చర్యలు తీసుకుంటామన్నారు. పిల్లలు ఎండదెబ్బ తినకుండా ఉదయం 7.45 గంటల నుంచి 12.30 గంటల వరకూ మాత్రమే బడులు నిర్వహించాలన్నారు. పరీక్షలు, ప్రైవేటు క్లాసులు ఉన్నాయంటూ ఎవరైనా స్కూల్ తెరిస్తే చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు.

పది పరీక్షలకు ఏర్పాట్లు పూర్తి

బుచ్చెయ్యపేట, న్యూస్‌లీడర్:

ఈనెల 15 నుండి28 వరకు నిర్వహించే పదోతరగతి పబ్లిక్ పరీక్షలకు అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయని ఎంఈఓ కే.ఏ.సత్యనారాయణ తెలిపారు. మండలంలో 582 మంది విద్యార్థులు ఈ పరీక్షలకు హాజరవుతున్నారన్నారు. వడ్డాది పరీక్షా కేంద్రంలో వడ్డాది, విజయరామరాజుపేట, స్థానిక కస్తూరిభా ఆశ్రమ పాఠశాల, ఎస్వీఎస్ (ప్రవేటు) ఉన్నత పాఠశాలల విద్యార్థులు 374 మంది హాజరవుతున్నారన్నారు. దిబ్బిడి పరీక్షా కేంద్రంలో గున్నెంపూడి (39), పెదమదీన (21), దిబ్బిడి (138) మొత్తం 198 మంది హాజరవుతున్నారన్నారు. రాజాం (76), తురకలపూడి (29), సీతయ్యపేట (93) ఉన్నత పాఠశాలల విద్యార్థులు అనకాపల్లి మండలం కూండ్రం పరీక్షా కేంద్రంలో పరీక్షలు రాయనున్నారని అన్నారు. విద్యార్థులు పరీక్షా కేంద్రానికి కనీసం అరగంట ముందే చేరుకోవాలని, పరీక్షా కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలులో ఉంటుందన్నారు. పరీక్షలు ఉదయం 9.15 నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు జరుగుతాయని ఎంఈఓ తెలిపారు.

పది పరీక్షలకు 380 మంది విద్యార్థులు

చీడికాడ, న్యూస్‌లీడర్:

రాష్ట్ర వ్యాప్తంగా ఈ నెల 15 నుంచి ప్రారంభమయ్యే పదవ తరగతి పబ్లిక్ పరీక్షలకు మండలం నుంచి 380 మంది విద్యార్థులు హాజరవుతున్నట్లు మండల విద్యాశాఖాధికారి గంగరాజు తెలిపారు. మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ మండలంలోని చీడికాడ, వరహాపురం, బైలపూడి, కస్తూర్బాగాంధీ విద్యాలయం, తురువోలు, అప్పలరాజుపురం ఆదర్శ పాఠశాల, కోనాం గిరిజన సంక్షేమశాఖ రెసిడెన్షియల్, ఖండివరం ఉన్నత పాఠశాలలకు చెందిన విద్యార్థినీ, విద్యార్థులకు వీలుగా మండలంలోని మూడు పరీక్షా కేంద్రాలు ఏర్పాటు చేశామన్నారు. చీడికాడ ఉన్నత పాఠశాలలో రెండు, కోనాం రెసిడెన్షియల్ స్కూల్‌లో ఒక కేంద్రాన్ని ఏర్పాటు చేశామని విద్యార్థులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా అన్ని సదుపాయాలు ఏర్పాటు చేశామన్నారు. విద్యార్థులు ఉదయం 8 గంటలకు హాజరుకావాలని, ఎటువంటి మాస్ కాపీయింగ్ జరగకుండా చర్యలు తీసుకుంటామని ఆయన తెలిపారు.

టెన్త్ విద్యార్థులకు అట్టలు, పెన్నులు పంపిణీ

బుచ్చెయ్యపేట, న్యూస్‌లీడర్: మండలంలోని విజయరామరాజుపేట జెడ్పీ హైస్కూల్‌లో పదోతరగతి విద్యార్థులకు గ్రామ సర్పంచ్ దొడ్డి కిషోర్ పరీక్ష అట్టలు, పెన్నులు ఉచితంగా అందజేశారు. ఈ పాఠశాలలో 82 మంది విద్యార్థులు పదోతరగతి పబ్లిక్ పరీక్షలకు హాజరవుతున్నారు. వీరికి మూడు పెన్నులు, పరీక్ష అట్టలు సర్పంచ్ అందించారు. పాలసంఘం అధ్యక్షుడు మళ్ల వెంకటరావు పాల్గొన్నారు.

ఆదర్శవార్డుగా రూపొందించండి : కమిషనర్ హరినారాయణన్

47వ వార్డులో పర్యటించిన కమిషనర్

విశాఖపట్నం, న్యూస్‌లీడర్:



జివియంసికి చెందిన 47వ వార్డును ఆదర్శవార్డుగా రూపొందించాలని కమిషనర్ హరినారాయణన్ పేర్కొన్నారు. క్షేత్ర పర్యటనలో భాగంగా మంగళవారం ఆయన 47వ వార్డుకు చెందిన పుడాకాలనీ, గుల్లలపాలెం, ఎక్స్ సర్వీస్‌మెన్ కాలనీలను సందర్శించారు. ఇంటింటి నుండి చెత్త సేకరణను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. వార్డులో నాలుగు చోట్ల ఓపెన్ పోగులు ఉండడాన్ని గుర్తించి ఓపెన్ పోగులు లేకుండా చూడాలని ఏ.యం.ఓ.హెచ్ డా.మురళీ మోహన్ ను ఆదేశించారు. డ్రైయిన్ల మరమ్మత్తు, నిర్వహణ పట్ల శ్రద్ధవహించాలని, డ్రైయిన్లలో చెత్తను, సిల్ట్‌ను తొలగించాలని పేర్కొన్నారు. అదేవిధంగా వీధులలో పేరుకుపోయిన డెబ్రిస్, ఇసుకను తొలగించాలని ఏసిపి మధుసూచనరావును ఆదేశించారు. తొలుత ఎక్స్ సర్వీస్‌మెన్ కాలనీలో కొండవాలు మెట్ల మార్గం లో పేరుకు పోయిన చెత్తను తొలగించాలని, కాలువలను పరిశుభ్రం చేయాలని పేర్కొన్నారు. కాలనీలో తడి-పొడి చెత్తను ఇంటింటి నుండి చెత్త సేకరిస్తున్న కార్మికులతో మాట్లాడి వివరాలు తెలుసుకున్నారు. అనంతరం ప్రజా మరుగుదొడ్లు, సులాభ్ కాంప్లెక్స్‌లను తనిఖీ చేశారు. మరుగుదొడ్లను మరింత పరిశుభ్రంగా నిర్వహించాలని ఆదేశించారు. తదుపరి మేన్‌హోల్స్ ఓపెన్ చేసి మురుగు లేకుండా చూడాలని కోరారు. అన్ని వార్డులను పరిశుభ్రంగా ఉండేలా పారిశుద్ధ్య కార్మికులు, ప్రజారోగ్య అధికారులు విధులు నిర్వర్తించి స్వచ్ఛ విశాఖకు దోహదపడాలని పిలుపునిచ్చారు. పర్యటనలో నాలుగవ జోనల్ కమిషనర్ రమణమూర్తి, ఏ.యం.ఓ.హెచ్ డా.మురళీమోహన్, ఏసిపి మధుసూదనరావు, టి.పి.ఓ ఉమామహేశ్వరరావు, ఎలక్ట్రికల్ ఏ.ఇ రాధిక, శానిటరీ ఇన్‌స్పెక్టర్ పి.ముత్యాలరావు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులు చదువుతో పాటు
క్రీడాల్లోను రాణించాలి

విజ్ఞాన్ కళాశాల సీఈఓ పవన్‌కృష్ణ



విశాఖపట్నం, న్యూస్‌లీడర్ : విద్యార్థులు చదువుతో పాటు క్రీడాల్లోను రాణించాలని విజ్ఞాన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ ఇంజినీరింగ్ కళాశాలసీఈఓ కె.పవన్‌కృష్ణ అన్నారు. జేఎన్‌టీయూకే నిర్వహించిన సెంట్రల్ జోన్ క్రీడలల్లో విజ్ఞాన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఇన్ఫర్మే షన్ టెక్నాలజీ ఇంజినీరింగ్ కళాశాల విద్యార్థులు వరుస విజయాలతో దూసుకుపోతున్నారు. ఏజోన్‌లో జరుగుతున్న క్రికెట్ పోటీల్లో మొదటి స్థానంలోను రాష్ట్ర స్థాయి (సెంట్రల్ జోన్)లో జరిగిన పోటీల్లో తృతీయ స్థానంలో నిలిచారని, అలాగే గుంటూరులో జరిగిన చెస్‌పోటీల్లో రెండవ స్థానంలో నిలిచి రజిత పతకం కైవసం చేసుకున్నారని విజ్ఞాన్ ఇంజినీరింగ్ కళాశాల సీఈఓ కె.పవన్‌కృష్ణ తెలిపారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన అభినందన సభలో ఆయన మాట్లాడుతూ క్రీడీకారులకు కావలసిన మరిన్ని వసతులు కల్పించేందుకు కృషి చేస్తామనిమాన్నరు. ఈకార్యక్రమంలో కళాశాల డీన్.డాక్టర్ హరి గోవిందరావు, డాక్టర్ మధుసూధనరావు, పీడీ రాంబాబు, రమణ, ప్రశాంత్ పాల్గొన్నారు.

పోలీసులకు మైక్యూర్ ఆస్పత్రి బీఎల్ఎస్ శిక్షణ



విశాఖపట్నం, న్యూస్‌లీడర్ సిటీ ఆర్మ్ రిజర్వు పోలీసు బందో బస్తునకు డీఎస్పీ (ఏఆర్) ఎస్.ఎస్.ఎస్. శేఖర్ సౌజన్యంతో మైక్యూర్ ఆసుపత్రి ఎమర్జెన్సీ డిపార్ట్మెంట్ బేసిక్ లైఫ్ సపోర్ట్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇందులో భాగంగా అకస్మాత్తుగా వచ్చు గుండె నొప్పికి తక్షణమే చేసే కార్డియో పల్మనరీ రేసు స్కిటేషన్ టెక్నిక్ ,మూర్ఛ వ్యాధిగ్రస్తులకు చేసే ప్రథమ చికిత్స విధానం, తల , వెన్నుముక్క కు ప్రమాదవసాత్తు బల మైన గాయాల పాలైనవారికి , పాము కాటు మొదలగు విషపు జంతువు ల దాడికి గురియైన వారికి , చొకింగ్ మొదలగు ప్రాణాంతక రమైన పారిస్తుతులలో ఎటువంటి ప్రథమ చికిత్స విధానాన్ని మరియు మద్దతిని ఆచరించి వారి ప్రాణాల్ని కాపాడే ప్రయత్నం ఎలా చేయాలో మానికిన్స్ ద్వారా సుమారు 200 మంది రక్షకభటులకు మైక్యూర్ వైద్యులు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో డీఎస్పీ ఎస్.ఎస్.ఎస్. శేఖర్ , రిజర్వు ఇన్‌స్పెక్టర్లు పి. నాగేశ్వరరావు, ఎన్.వి.రమణ , సబ్ ఇన్‌స్పెక్టర్ నాయుడు , మైక్యూర్ ఆసుపత్రి వైద్యులు డాక్టర్ రతన్ సింగ్, ఏజీఎం వి.శ్రీనివాస్, మేనేజర్ ప్రసన్న , గౌరీనాయుడు తదితరులు పాల్గొన్నారు.

ఏరియా ఆసుపత్రిలో సెంట్రల్ ఆక్సిజన్ సిస్టమ్

నర్సీపట్నం, న్యూస్‌లీడర్



సూపరిండెంటెంట్ సుధాశారదాతో మాట్లాడుతున్న దృశ్యం

నర్సీపట్నం ఏరియా ఆసుపత్రిలో సెంట్రల్ ఆక్సిజన్ సిస్టమ్ ఏర్పాటుకు నర్సీపట్నం శ్రీ రామాంజనేయ బట్టల షాపు యాజమాని రాము ముందుకొచ్చారు. ఇప్పటికే ఆయన ఎమర్జెన్సీ వార్డులో రూ.80వేలతో ఈ ఆక్సిజన్ సిస్టమ్‌ను ఏర్పాటు చేయించారు. ఇందుకు సంబంధించి రూ.80వేలను ఆయన ఆసుపత్రి సూపరిండెంటెంట్ సుధాశారదాకు అందజేశారు. నర్సీపట్నం ఏరియా ఆసుపత్రి సూపరిండెంటెంట్ సుధాశారదా కోరిక మేరకు ఎన్‌బిసియు చైల్డ్ యూనిట్ గదిలో, గర్భిణీల ఆపరేషన్ థియేటర్‌లో సెంట్రల్ ఆక్సిజన్ సిస్టమ్‌ను ఏర్పాటు చేస్తామని రాము హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో నూకాలమ్మ చైర్మన్ మాకిరెడ్డి అప్పారావు, రుత్తల అప్పారావు, బోళెం వెంకటరమణ, రుత్తల శ్రీనివాసరావు, హెడ్ నర్సులు ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు.

అడుగంటిన కోనాం నీటి మట్టం

చీడికాడ, న్యూస్‌లీడర్:



అడుగంటిన నీటిమట్టం

మండలంలో రైతులకు సాగునీరందించే కోనాం జలా శయం ప్రస్తుతం ఎండలకు అడుగంటుతోంది. జలాశ యం పూర్తి స్థాయి నీటిమట్టం 101.25మీటర్లు కాగా ప్రస్తుత నీటిమట్టం 93.65మీటర్లకు తగ్గిపోయింది. ఈ జలాశయానికి నీరందించే కొండగెడ్డలు ఎండిపోవడంతో జలాశయానికి నీరందడంలేదు.



ప్రస్తుతం ఎగువ కాలువ ద్వారా 20క్యూసెక్కులు, దిగువ కాలువ ద్వారా 38క్యూసెక్కులు నీటిని సాగుకు విడుదల చేస్తున్నారు. ప్రస్తుతం ఉన్న నీరు 15 రోజులో వరకు మాత్రమే విడుదల చేస్తారు. ఈ విషయాన్ని మండలంలో రైతులు గమనించాలని నీటి పారుదలశాఖ వర్క్ ఇన్‌స్పెక్టర్ సత్యారావు తెలిపారు.